అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 18-01-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 | సంచిక : 17 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

స్వాగతం.. సుస్వాగతం





శ్రీ అరవింద్ కేజ్రీవాల్ గారు
ఢిల్లీ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ పినరయ్ విజయన్ గారు
కేరళ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ భగవంత్ సింగ్ మాన్ గారు
పంజాబ్ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ అఖిలేశ్ యాదవ్ గారు
ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ డి.రాజా గారు
సి.పి.ఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్న
జాతీయ నేతలకు ఇదే మా ఆహ్వానం

బీఆర్ఎస్ పార్టీకి సంఘీభావం తెలుపడానికి..
బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించడానికి
లక్షలాదిగా తరలివస్తున్న అశేష జనవాహినికి
ఇదే మా స్వాగతాంజలి

: సభ :
18 జనవరి 2023
ఖమ్మం



భారత రాష్ట్ర సమితి BRS

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ మతోన్మాదుల దుశ్చర్యలను ఖండించాలి

- నాబార్డు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు నిరసన ర్యాలీలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్
- కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, నిరసనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో/కంఠేశ్వర్

నిజామబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషిస్తూ, బలవంతంగా గుడికి తీసుకెళ్ళి బొట్టు పెట్టించి, అతన్ని అవమానిస్తూ, గ్రామ వీధుల్లో ఊరేగించి, అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ మతోన్మాద దుండగులు చేసిన దుశ్చర్యలను ఖండించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, సామూహిక వినతి పత్రాలను అందించారు. అందులో భాగంగా హైదరాబాద్‌లో నాబార్డు బ్యాంక్ నుంచి ప్రదర్శన నిర్వహించి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. 4 నెలల కిందట మల్లిఖార్జున్ అనే టీచర్ వినాయక చవితికి చందా ఇవ్వలేదనే కక్షతో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదులు ఈ ఘోరానికి ఒడిగట్టారని, మల్లిఖార్జున్‌ను అత్యంత అమానుషంగా కించపర్చారన్నారు. బడి నుంచి గుడి వరకు బలవంతంగా మెడలు పట్టి కొట్టుకుంటూ లాక్కెళ్ళి జైశ్రీరామ్ అని అనాలని ఒత్తిడి చేస్తూ, అతనికి బొట్టు పెట్టి మనోభావాలను దెబ్బతీసి, కులం పేరుతో దూషించి తీవ్రమైన పరుష పదజాలాలతో హేళన చేయడం దుర్మార్గమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి బీజేపీ పాలనలో సర్వసాధారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలగుడు భాస్కర్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, మైనార్టీలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నదని, మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఊనా పట్టణంలో ఆవు మాంసం వలుస్తున్నారనే నెపంతో నలుగురు దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టి, తమ కారుకి కట్టి ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని, ఒక దళితుడు గుర్రం ఎక్కాడని కిందపడేసి కొట్టి చంపారని, యూపీలో ఓ దళిత యువతిని హత్రాస్‌లో సామూహిక లైంగికదాడి చేసి, నాలుక కోసి, నడుములు విరిచినా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా తీసుకోలేదన్నారు. హాస్పిటల్‌లో బాధితురాలు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణిస్తే కనీసం ఆ శవాన్ని కూడా కుటుంబానికి ఇవ్వలేదని, ఇలాంటి దారుణాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మరెన్నో జరుగుతున్నాయని గుర్తుచేశారు. వీటన్నింటిలో భాగంగానే కోటగిరి స్కూల్ టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి జరిగిందన్నారు. తెలంగాణలో 70 కుల దురహంకార హత్యలు జరిగాయని, మంథని మధుకర్, ఆంబోజి నరేష్, పెరుమాండ్ల ప్రణయ్ వంటి హత్యలు రాష్ట్రాన్ని కుదిపేశాయన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీల) పేరుతో సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనల పట్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, దాడికి పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రమ, భూపాల్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, ఎం.వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, పి.సుధాకర్, పి.సునీత, ప్రసాద్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు జె.కుమార్, కోశాధికారి ఆర్.వాణి, సిటీ నాయకులు రాములు, సత్తయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. దళిత టీచర్ మల్లికార్జున్‌పై పోలీసుల సమక్షంలో దాడి జరుగుతున్నప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక లౌకికవాదులు ప్రశ్నిస్తే గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని, వారిపై దేశద్రోహులుగా ముద్ర వేసి దేశం విడిచి పోవాలని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ ప్రజాస్వామిక లౌకికవాదులు ఏకమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల గోవర్ధన్, చక్రపాణి మోహన్, నన్నేసాబ్, డి. కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెప్సికో విస్తరణ

- రూ.750 కోట్లతో అలాక్స్ బ్యాటరీ తయారీ పరిశ్రమ
- దావోస్ వాణిజ్య సదస్సులో ప్రకటించిన సంస్థలు
- స్వాగతించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దావోస్ అంతర్జాతీయ వాణిజ్య సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయని ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు చెప్పారు. ఇదే వేదికపై తెలంగాణలో తన కార్యకలాపాలను రెట్టింపు చేయనున్నట్లు అంతర్జాతీయ దిగ్గజ సంస్థ పెప్సికో ప్రకటించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో మంత్రి కే తారక రామారావుతో జరిగిన సమావేశంలో పెప్సికో సంస్థ ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయాన్ని తెలియచేశారు. హైదరాబాద్ కేంద్రంగా పెప్సికో నిర్వహిస్తున్న గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ సెంటర్‌ను విస్తరించి కార్యకలాపాలను రెట్టింపు చేస్తామన్నారు. కేవలం 250 మందితో 2019లో ప్రారంభమైన గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ సెంటర్‌లో ప్రస్తుతం 2,800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారనీ, ఈ సంఖ్యను నాలుగువేలకు పెంచనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పెట్టుబడి గణాంకాలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో పెప్సికో కార్పొరేట్ కార్యకలాపాల కార్యనిర్వాక ఉపాధ్యక్షులు రాబర్టో అజేవేడో మంత్రి కేటీఆర్‌తో చర్చించాక ఈ ప్రకటన చేశారు. ఈ నిర్ణయం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

750 కోట్లతో బ్యాటరీ తయారీ పరిశ్రమ

అలాక్స్ అడ్వాన్స్ మెటీరియల్స్ ప్రయివేట్ లిమిటెడ్ మల్టీ గిగా వాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రాన్ని రూ.750 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మౌర్య సుంకవల్లి మంత్రి కేటీఆర్‌తో చర్చలు జరిపారు. దీనివల్ల 600 మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి కే తారకరామారావు సమక్షంలో అలాక్స్ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. తొలి విడతగా రూ. 210 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. 2030 నాటికి మొత్తం రూ.750 కోట్లను ఈ కేంద్రంపై పెట్టుబడిగా పెడతామన్నారు. అలాక్స్ సంస్థ నిర్ణయం పట్ల మంత్రి కే తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు రాష్ట్రంలో తయారీ ఈకో సిస్టంను పెంచేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఈవీ సెక్టార్ డైరెక్టర్ ఆటోమోటివ్ వీసీ గోపాలకృష్ణన్ పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి కేటీఆర్ పలు హెల్త్ కేర్ కంపెనీల అధిపతులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న పారిశ్రామిక విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహం, ఇప్పటికే స్థాపితమైన పలు అంతర్జాతీయ కంపెనీల వివరాలను ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

జోన్‌ల పేరుతో.. కంపెనీలకు భూములు కట్టబెట్టే యత్నం

- మాస్టర్ ప్లాన్ రద్దు చేయాల్సిందే : ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి డిమాండ్
- 20న విప్ ఇంటి ముట్టడి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

భూ సేకరణ చట్టం-2013 ప్రకారం భూములు సేకరించేందుకు 80 శాతం మంది రైతులు అంగీకరించాల్సి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం రకరకాల జోన్ల పేరుతో రైతులను ఇక్కట్లు పెట్టి వారి భూములు లాక్కొని కంపెనీలకు కట్టబెడుతోందని ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. దాంట్లో భాగంగానే కామారెడ్డి, జగిత్యా లలో మొదటి విడుతగా అమలు చేసేందుకు యత్నిస్తుందని చెప్పారు. కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్యకార్యా చరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి జిల్లా పాతం రాజంపేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి సారంపల్లి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని, కంపెనీలు పెట్టేం దుకు కామారెడ్డిలో తాము భూములు చూపిస్తామని చెప్పారు. భూములు రక్షించుకోవడం కోసం రైతులకు అండగా ఏఐకేఎస్ పోరాడుతోందని తెలిపారు. ఉద్యమాలను ఉధృతం చేస్తే ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్, మల్లేష్, నర్సింలు, కమ్మరి సాయిలు, మధు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



20న విప్ ఇంటి ముట్టడి

మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయకుంటే ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఇంటి ముట్టడికి రైతు ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. మంగళవారమిక్కడ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై పలు తీర్మానాలు చేశారు. గుంట భూమి కూడా రైతులకు నష్టం కలిగించే ప్రసక్తే లేదని చెప్పున్న కలెక్టర్, కమిషనర్, ఎమ్మెల్యే మాట ప్రకారం ఈ నెల 19 వరకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం పెట్టి మాస్టర్ ప్లాన్ రద్దుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే 19వ తేదీ 3 గంటల వరకు విలీన గ్రామాలకు చెందిన 9 మంది కౌన్సిలర్లు రైతులకు మద్దతుగా, మాస్టర్‌ప్లాన్‌కి వ్యతిరేకంగా రాజీనామా చేయాలని కోరారు. ఒక వేళ ఎవరైనా రాజీనామా చేయకపోతే వారిపై వచ్చే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని, తమతో కలిసి వచ్చిన కౌన్సిలర్లతో కమిషనర్‌కు రాజీనామా ఇస్తామని అన్నారు.

మనువాదంపై ఐక్యపోరాటమే రోహిత్ వేములకు నివాళి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో వర్ధంతి



నవతెలంగాణ-ముషీరాబాద్

మనువాదుల, మతోన్మాదుల కుట్రలకు హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యకు గురయ్యాడని, మనువాదంపై ఐక్య పోరాటమే ఆయనకు నివాళి అని పలువురు వక్తలు అన్నారు. బుధవారం రోహిత్ వేముల ఏడో వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సాగర్, బొజ్జ బిక్షమయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను ఉన్నత చదువుల నుంచి దూరం చేయడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. యూనివర్సిటీలోని దళిత విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిప్పులను వైస్ ఛాన్సలర్ నిలిపివేశారని, దాన్ని నిరసిస్తూ వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారని చెప్పారు. యూనివర్సిటీల్లో భావప్రకటన స్వేచ్ఛకు కూడా భంగం కలిగిస్తున్నారని తెలిపారు. నాడు విద్యార్థులపై, నేడు ఉపాధ్యాయులపై కూడా హింసకు పాల్పడుతున్నారని చెప్పారు. నాటి యూనివర్సిటీ వీసీ అప్పారావు యూనివర్సిటీ నుంచి నలుగురు దళిత విద్యార్థులను వెలివేయడంతో క్యాంపస్‌లో వెలివాడను ఏర్పాటు చేసుకొని రోహిత్ వేముల న్యాయం కోసం పోరాడారని గుర్తుచేశారు. రోహిత్ వేముల పోరాట స్ఫూర్తితో మనువాదం, మతోన్మాదంపై బీజేపీ ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, డీటీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, అంబేద్కరిస్ట్ డాక్టర్ మంచాల మహేశ్వర్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని రద్దు చేయాలి
సుప్రీం కోర్టులో పిటిషన్ వేయాలి

- కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అపిడవిట్ దాఖలు చేయాలి: తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్‌లో భాగంగా గిరిజనులకు కల్పించిన 1/70 చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రానికి చెందిన సూరెడ్డి రమణారెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారనీ, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌంటర్ అపిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్ హక్కులను రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నదని పేర్కొన్నారు.. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే భాష నినాదాలతో ముందుకు పోతున్నదని తెలిపారు. అందుకు ఆటంకమైన చట్టాలన్నింటిని రద్దు చేయాలని పూనుకున్నదని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో స్థానిక గిరిజనులకు 100శాతం విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న జీవో నెంబర్ 3 ని న్యాయస్థానం ద్వారా రద్దు చేయించిందని తెలిపారు. అటవీ సంరక్షణ నియమాలు2022 పేరుతో పెసా 'చట్టాన్ని రద్దు చేసేందుకు వచ్చే పార్లమెంట్‌లో చట్టం చేయబోతున్నదని పేర్కొన్నారు. బీజేపీ మద్దతుదారులే 1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు.

రైతు ఆత్మహత్యాయత్నం

- మాస్టర్‌ప్లాన్‌తో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్


(ఫైల్)


మాట్లాడుతున్న రైతు భార్య

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రైతుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోంది. ఇప్పటికే సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల రాములు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరొక రైతు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన మర్రిపల్లి బాలకృష్ణ, సంతోష్ ఇద్దరు అన్నదమ్ములు. వీరికి సర్వే నంబర్ 89లో ఎకరం భూమి ఉంది. అయితే బాలకృష్ణకు ఇద్దరు ఆడపిల్లలు (కవలలు) మిధున, మేఘన ఉన్నారు. ప్రస్తుతం వారు తాడ్వాయి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. అయితే ఇద్దరు పిల్లలు డాక్టర్ చదువు కోసం ప్రయత్నిస్తున్నారు. దానికోసం తన భాగం భూమిని అమ్మడానికి ప్రయత్నించగా గతంలో రూ.70 లక్షలు పలికింది. ఇప్పుడు మాస్టర్‌ప్లాన్‌తో గ్రీన్‌జోన్‌లోకి తన భూమి రావడంతో రూ.20 లక్షలకు కూడా అడగడం లేదు. దాంతో తన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని మనస్తాపం చెందిన బాలకృష్ణ గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి ఇంటికి వచ్చి విషయం చెప్పాడు. దాంతో అతన్ని హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి తరలించారు.

విషయం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులకు తెలియడంతో ఆస్పత్రికి వెళ్లి బాలకృష్ణను పరామర్శించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అతన్ని ఎల్లారెడ్డిపేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా రైతు బాలకృష్ణ భార్య లక్ష్మీ మాట్లాడుతూ.. తమ భూమి మాస్టర్ ప్లాన్‌లో గ్రీన్ జోన్లో పోతుందని తెలిసి తన భర్త ఆవేదనకు గురయ్యాడన్నారు. నెల రోజులుగా రైతులతో కలిసి ఉద్యమంలో కూడా పాల్గొంటున్నాడని తెలిపారు. తమ భూమి మాస్టర్ ప్లాన్‌లో పోకుండా చూడాలని ఆమె వేడుకుంది.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 18-01-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 17 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

హైదరాబాద్‌లో వన్డే ధమాకా



భారత్, న్యూజిలాండ్ ఢీ నేడు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఐదు నెలల వ్యవధిలోనే హైదరాబాద్ మరోసారి అంతర్జాతీయ క్రికెట్ సందడికి వేదికైంది. సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో టీ20 మ్యాచ్ జరుగగా.. తాజాగా న్యూజిలాండ్‌తో వన్డే సమరానికి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా నిలువనుంది. హైదరాబాద్ వన్డే ధమాకా కోసం న్యూజిలాండ్ జట్టు మూడు రోజుల ముందే నగరానికి చేరుకోగా.. భారత జట్టు సోమవారం ఇక్కడికి చేరుకుంది. వన్డే ధమాకా ముంగిట మంగళవారం ఇరు జట్లు సెషన్ల వారీగా ప్రాక్టీస్ సెషన్లో చెమటోడ్చాయి. ఉప్పల్ స్టేడియం ఇప్పటివరకు ఆరు వన్డేలకు ఆతిథ్యం వహించగా.. ఇది ఇక్కడ

...5లో

రూ.12 లక్షల కోట్లు అదృశ్యం!

మోడీ సర్కార్ 8ఏండ్ల పాలనలో రికార్డుస్థాయిలో ఎన్‌పీఏలు

దేశ ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ రంగాన్ని అతలాకుతలం చేస్తున్న అంశం 'మొండి బకాయిలు' (ఎన్‌పీఏ). మార్చి 2014న ఎన్‌పీఏలు రూ.2.51లక్షల కోట్లు. 2021-22నాటికి రూ.14.5లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో బడా కార్పొరేట్లు తీసుకున్న దాదాపు రూ.12లక్షల కోట్లు ఒక పద్ధతి ప్రకారం ఎన్‌పీఏలుగా మారాయి. ఇవి ఒక ప్రణాళిక, వ్యూహం ప్రకారం అత్యంత రహస్యంగా రైట్ ఆఫ్ అవుతున్నాయని బ్యాంకింగ్ రంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. మోడీ సర్కార్ అండదండలతోనే ఇదంతా జరుగుతోందన్నది బహిరంగ రహస్యం. బ్యాంకింగ్ వ్యవస్థలో ఉండాల్సిన లక్షల కోట్లు.. కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిందని, సడిచప్పుడూ లేకుండా.. వ్యవహారాలు(ఎన్‌పీఏలుగా ముగించటం) నడుస్తున్నాయని ఆరోపణలున్నాయి.

- మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 6.5శాతం
- అత్యంత రహస్యంగా.. రైట్ ఆఫ్ : రాజకీయ విశ్లేషకులు
- యుపీఏ హయాంలో బ్యాంకులకు ఏటా రూ.50వేల కోట్ల లాభాలు
- ఇప్పుడు ఏటా రూ.2లక్షల కోట్ల నష్టాలు..





న్యూఢిల్లీ : మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలోని బడా కార్పొరేట్ సంస్థలకు పండగే పండగ. మోడీ సర్కార్ ఆర్థిక విధానాలతోనే నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ వంటి ఆర్థిక నేరగాళ్లకు వేల కోట్లు రుణాలు అందాయి. అదంతా ఎగ్గొట్టి.. విదేశాలకు ఎగిరిపోయారు. ఈ రుణ ఖాతాల వివరాలు ఎవ్వరికీ తెలియదు. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడు అయిన అనిల్ అంబానీ వ్యాపార సంస్థలకు బ్యాంకుల నుంచి దాదాపు రూ.1లక్ష కోట్ల రుణాలు అందాయి. ఇదంతా కూడా ఎన్‌పీఏగా మారింది. ఈ కేసుపై కేంద్రం నోరు మెదపటం లేదు. ఈడీ, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్.. ఇవేవీ దాడులు చేయవు. విచారణ చేపట్టవు. డీహెచ్ఎఫ్ఎల్ తీసుకున్న రూ.35వేల కోట్లు ఎన్‌పీఏలుగా మారాయి. 17 బ్యాంకులకు నష్టం. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డ్ 28 బ్యాంకులకు రూ.23వేల కోట్లు ఎగ్గొట్టింది. రిలయన్స్, వేదాంత, ఆర్సెలర్ మిట్టల్, టాటా, పిరామల్.. మొదలైన కంపెనీలకు 'రైట్ ఆఫ్'లతో పెద్ద ఎత్తున లబ్ది చేకూరిందని ఆరోపణలున్నాయి.

ఏ దేశంలోనూ ఇలా లేదు

ప్రపంచంలో ఏ దేశంలోనూ జరగని వ్యవహారం. బడా కార్పొరేట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు చాలా నిశ్శబ్ధంగా ఎన్‌పీఏలుగా మారుతున్నాయి. మొండి బకాయిలేవీ ఇక తిరిగిరావని ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఉన్నతాధికారులు చెబుతున్నారు. చట్టబద్ధంగా రుణాలు అందాయనీ, చట్టబద్ధమైన పద్ధతిలోనే వారి రుణాలు 'రైట్ ఆఫ్' అయ్యాయని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. ఇలా జరగటం వెనుక.. రాజకీయ అధికార బలం ఉందని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వ అండదండలు లేకుండా వేల కోట్లు, లక్షల కోట్లు 'రైట్ ఆఫ్' కావని, ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు.

వెసులుబాటు ఇచ్చినా..

ఏదైనా రుణ ఖాతా బకాయిలు చెల్లింపు 90 రోజులు జరగకపోతే అది 'ఎన్‌పీఏ'గా మారినట్టే. అయితే రుణ వాయిదాలు, బకాయిల చెల్లింపులకు బ్యాంకులు అనేక అవకాశాలు ఇస్తాయి. అయినా చెల్లింపులు లేకపోతే వాటిని వివిధ కేటగిరీలుగా వర్గీకరిస్తుంది. మొదట 'సబ్ స్టాండర్డ్'గా పేర్కొంటాయి. తర్వాత 'డౌట్‌ఫుల్ లెవల్-1', ఆ తర్వాత లెవల్-3గా మారుస్తాయి. చివరికి 'లాస్ అస్సెట్'గా చూపుతాయి. తుది దశ రైట్ ఆఫ్‌కు రావడానికి దాదాపు 4 ఏండ్లు పడుతుంది. ఈ కాలంలో బ్యాంకుల కన్సార్టియం అనేక సంప్రదింపులు, చర్యలు చేపడుతుంది. రుణ ఖాతాలో వడ్డీలు, ఇతర రుసుములు మొత్తంగా మాఫీ చేసి..అసలు కట్టాలని

...5లో

నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

ఖమ్మం గులాబీమయం

- నూతన కలెక్టరేట్ వద్ద సిద్ధమైన సభా ప్రాంగణం
- నలుగురు సీఎంలు రానుండటంతో భారీ భద్రత
- అక్కడే కంటివెలుగుకు శ్రీకారం
- 5200 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- ఉదయం 6 గంటల నుంచే ట్రాఫిక్ మళ్లింపు





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం గులాబీమయమైంది. ఎటుచూసినా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, తోరణాలు, బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. నగరంలో ప్రతి పది మీటర్లకు ఓ ఫ్లెక్సీ.. భారీ కటౌట్లు ఏర్పాటుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా ఖమ్మంలో బుధవారం భారీ బహిరంగసభ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సభను ఐదు లక్షల మందితో నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేసింది. సభకు తెలంగాణ, కేరళ, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కె.చంద్రశేఖరరావు, పినరయ్ విజయన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌మాన్ సింగ్‌తో పాటు యూపీ మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారు. సభా ప్రాంగణంలో సంబంధిత సీఎంలు, ముఖ్యనాయకుల కటౌట్లతో అలంకరించారు. స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్నారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

సిద్ధమైన సభాప్రాంగణం..

నూతన కలెక్టరేట్ ఎదుట ఇప్పటికే సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. ప్రాంగణాన్ని స్థల అనుకూలతను బట్టి సెక్టార్లుగా విభజించారు. 5వేలు మొదలు 50వేల వరకు ఒక్కోసెక్టార్ సామర్థ్యం ఉండేలా బారికేడ్లు ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రుల పర్యటన షెడ్యూల్‌ను బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. రెండు హెలికాప్టర్లలో సీఎంలు సభాస్థలికి చేరుకుంటారని నేతలు

...5లో

భారత్‌లోనూ బ్రెజిల్ పరిణామాలు

ప్రజలే అప్రమత్తంగా ఉండాలి

- ఎస్వీకే వెబినార్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతదేశంలోనూ బ్రెజిల్ తరహా పరిణామాలు సంభవించే ప్రమాదం ఉన్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్ హెచ్చరించారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సనారో అవలంబించిన విధానాలనే భారతదేశంలోనూ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో ట్రంప్ ఓటమి పాలయ్యాక, అక్కడి పార్లమెంటు భవనంపై ఆయన మద్దతు దారులు దాడులు చేశారనీ, అదే తరహాలో ఇప్పుడు బ్రెజిల్‌లోనూ బోల్సనారో మద్దతు దారులు దాడులకు తెగబడ్డారని వివరించారు. అమెరికా, బ్రెజిల్ ఆర్థిక విధానాలు ఒక్కటేననీ, ఇప్పుడు భారతదేశ ఆర్థిక విధానాలు కూడా వాటికోవలోనే ఉన్నాయని చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "బ్రెజిల్ ప్రజాతీర్పు. వ్యతిరేకిస్తున్నదెవరు? కారణాలేంటి?" అంశంపై మంగళవారం జరిగిన వెబినార్‌లో ఆయన మాట్లాడారు. ట్రంప్, బోల్సనారో ఇద్దరికీ ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థలపై నమ్మకం లేదనీ, అందుకే ఆ వ్యవస్థల్ని సాధ్యమైనంత ఎక్కువగా నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. ఇప్పుడు

...5లో



ఇక ప్రతి నెలా విద్యుత్ చార్జీల పెంపు

కొత్త నిబంధనలతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ : విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనలు తీసుకొస్తుంది. విద్యుత్ చట్టసవరణ బిల్లు-2020కు పార్లమెంట్ ఆమోదం పొందకపోయినా దొడ్డిదారిలో భారాలు మోపుతోంది. ప్రతి నెల ట్రూ అప్ భారం ప్రజలపై మోపేందుకు కొత్త నిబంధనను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ మేరకు విద్యుత్ నిబంధన చట్టం-2005లోని నిబంధనలు మారుస్తూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిసెంబర్ 29వ తేదితో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను తన వెబ్‌సైట్‌లో ఆలస్యంగా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్‌లో ట్రూఅప్ భారాన్ని నెలనెల వసూలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ అడ్జస్ట్‌మెంట్ సర్‌చార్జ్(ఎఫ్‌పీపీఏఎస్) పేరుతో దీనిని అమలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుతున్నట్లే ఇక కరెంట్ చార్జీలు నెలకొక్కసారి పెరుగుతుందన్న మాట. ప్రస్తుతం డిస్కంలు మూడు నెలలకోసారి చేసిన ఖర్చు ఆదాయంలో రాకపోతే ట్రూఅప్

...5లో

కేటీఆర్‌కు అరుదైన గౌరవం

సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో చోటు




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మంత్రి కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచంలోనే టాప్ సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టాప్ 30 ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో మన దేశం నుంచి ఇద్దరు యువనేతలకు మాత్రమే చోటు దక్కడం విశేషం. అందులో ఒకరు మంత్రి కేటీఆర్ కాగా, మరొకరు ఎంపీ రాఘవ్ చద్దా. అయితే ఈ జాబితాలో ఎంపీ కంటే మంత్రి కేటీఆరే ముందు వరుసలో నిలబడటం గమనార్హం. అటు అఫిషియల్, ఇటు పర్సనల్ అకౌంట్... రెండింటిలోనూ మంత్రి కేటీఆర్ అగ్రస్థానంలో నిలిచారు. ఈ జాబితాలో మంత్రి కేటీఆర్ 12వ స్థానాన్ని దక్కించుకున్నారు. రాఘవ్ చద్దా 23వ స్థానంలో నిలిచారు. కాగా,

...5లో

పిల్లలకు అమ్మమ్మ నానమ్మల ప్రేమ ముఖ్యం

హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమే కాకుండా.. నానమ్మ, అమ్మమ్మ తాతయ్యల అభిమానం, ఆప్యాయత, ప్రేమ ఎంతో ముఖ్యమని హైకోర్టు స్పష్టం చేసింది. వారి వాత్సల్యం పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తుందని చెప్పింది. పిల్లల సంరక్షణ అంటే డబ్బు మాత్రమే కాదని స్పష్టంచేసింది. పలు దృక్కోణాల్లో చూడాలని ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పు చెప్పింది. మొదటి భార్య(ఓ చిన్నారి తల్లి) మరణించడంతో నల్లగొండకు చెందిన ఓ వ్యక్తి రెండో వివాహం చేసుకున్నాడు. ఆ చిన్నారి ప్రస్తుతం తండ్రి వద్దే ఉంటోంది. చిన్నారిని చూసేందుకు అనుమతివ్వాలని అమ్మమ్మ వినతిని ఆ జిల్లా కోర్టు తిరస్కరించడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మనమరాలిని వారంలో రెండు గంటల పాటు చూసేందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత అనుమతినిచ్చారు. అల్లుడు, అత్తల మధ్య వివాదాలు పిల్లల మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపకూడదని అన్నారు. అమ్మమ్మ తన మనవరాలిని వారానికోసారి కలవడానికి అనుమతివ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇక్కడా అవే మార్గదర్శకాలను పాటించండి

- గూగుల్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

వివరాలు 5లో

రెండు కోట్ల ఉద్యోగాల జాడెక్కడ?

భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్.

కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు జాడ ఎక్కడని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామం బస్టాండ్ చౌరస్తాలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భగత్ సింగ్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ దశరథం



నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత కోసం,

...5లో



ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం



హెచ్చరించిన బ్రిటన్ నర్సులు, టీచర్లు

లండన్ : తమ వేతన వివాదాలను జనవరి నెలాఖరులోగా పరిష్కరించని పక్షంలో ఫిబ్రవరి నుంచి నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్) సిబ్బంది సమ్మె మరింత ఉధృతమవుతుందని రాయల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ (ఆర్‌సిఎన్) హెచ్చరించింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది నెలలుగా బ్రిటన్‌లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, సిబ్బంది సమ్మెలు చేస్తున్నారు. ఎన్‌హెచ్ఎస్‌లో పదివేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, గతంలో ఎన్నడూ లేనంతగా రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్‌సిఎన్ ప్రధాన కార్యదర్శి పాట్ కుల్లెన్ తెలిపారు. ద్రవ్యోల్బణం పెరగడం, జీవన వ్యయ సంక్షోభం, తీవ్రమైన సిబ్బంది కొరత, పెరుగుతున్న పనిభారంతో నర్సులు ఎంతగా నిరుత్సాహానికి గురవుతున్నారో తాము అర్థం చేసుకున్నామని ఎన్‌హెచ్‌సి తాత్కాలిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ సఫ్రాన్ కార్డెరీ పేర్కొన్నారు. ఈ సమ్మెలు కలిగించే తీవ్ర ప్రభావాన్ని చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కూడా వున్నాయని, ఇలాంటి పరిస్థితులు కొనసాగాలని ఎవరూ కూడా కోరుకోరని అన్నారు. గతేడాది బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో పెరిగింది. నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచిక (సిపిఐ) 10.7 శాతానికి పెరిగింది. అయితే నర్సులకు మెరుగైన వేతనాలుఅందించడంలో ప్రభుత్వం విఫలమైంది. నేడున్న వాస్తవ పరిస్థితులతో పోల్చినట్టైతే నర్సుల జీతాలు 2010లో కన్నా 20 శాతం తక్కువగా ఉన్నాయి.

మరోవైపు వేతనాల పెంపు కోరుతూ ఉపాధ్యాయులు కూడా సమ్మెకే ఓటు వేశారని నేషనల్ ఎడ్యుకేషన్ యూనియన్ (ఎన్ఈయూ) పేర్కొంది. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కానీ ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపింది. జులైలో అందించిన ఐదు శాతం వేతనం పెంపు వాస్తవానికి పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో పోల్చితే ఏడుశాతం వేతన కోతకు సమానమని ఎన్ఇయు పేర్కొంది. వాస్తవ పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుత వేతనంలో 20 శాతం క్షీణత ఉందని పేర్కొంది. దీంతో చాలా మంది ఉపాధ్యాయ వృత్తినే వదిలివేయాలని భావిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ

...5లో

సంపాదకీయం


'నేర' నేతలు

"నేరాల కోసం రాజకీయాలు." "రాజకీయాల కోసం నేరాలు.." అన్నట్టుగా మారిపోయాయి దేశ రాజకీయాలు. హత్యాయత్నం కేసులో పదేండ్లు శిక్ష పడటంతో లక్షద్వీప్ ఎంపీ మహ్మద్‌ఫైజల్‌పై తాజాగా అనర్హత వేటుపడింది. ఎన్సీపీకి చెందిన సదరు ఎంపీపై 2009లో కేసు నమోదైతే, పుష్కరకాలం తరువాత శిక్ష పడింది. ముజఫర్‌నగర్ అల్లర్ల కేసులో యూపీ

నిరుడు సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ తమ పార్లమెంటులో 'చట్టసభల పవిత్రత - ప్రజాస్వామ్య వ్యవస్థ' అనే అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఆ సందర్భంలో ఆయన భారత ఎంపీల నేరచరితల గురించి ప్రస్తావించారు. దానిపై మన నేతాశ్రీలు ఆనాడే భుజాలు తడుముకొన్నారు. ప్రభుత్వ వర్గాలైతే 'లీ' వ్యాఖ్యలపై అధికారికంగానే అభ్యంతరాలు వెలిబుచ్చాయి. ఎవరు అవునన్నా కాదన్నా నేర రాజకీయాల కబంధ హస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడు తోందన్నది వాస్తవం.

బీజేపీ ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ సైనీ శాసనసభ్యత్వం కూడా ఇటీవలే రద్దయ్యింది. విద్వేష వ్యాఖ్యలు చేసినందుకు గాను అదే రాష్ట్రానికి చెందిన ఎస్పీ ఎమ్మెల్యే ఆజంఖాన్, మరో ఇద్దరు బీహార్ ఆర్జేడీ శాసనసభ్యులు కొద్ది నెలల క్రితమే బహిష్కృతులయ్యారు. ఆరేండ్ల కిందటి కేసులో ఝార్ఖండ్ కాంగ్రెస్ నేత మమతాదేవి గత నెలలోనే తన ఎమ్మెల్యే గిరీని వదులుకోవాల్సి వచ్చింది. దేశవ్యాప్తంగా నాయకులుగా చలామణీ అవుతున్న ఇలాంటి నేరగాళ్ళు ఇంకెందరో..!

ప్రస్తుత లోక్‌సభలో46శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లే అని ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం స్పష్టం చేసింది. ఇందులో 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు అన్ని పార్టీల వారున్నా సింహభాగం మాత్రం పాలక బీజేపీదే. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్ళు, దోపిడీ తదితర తీవ్ర కేసులు ఉన్నవారు కోకొల్లలు. నేరమయ రాజకీయాలే పరమావధిగా మారిన చోట ఆ పార్టీల నుంచి నేరరహిత నేతలను ఆశించడం అత్యాశే అవుతుంది. పైపెచ్చు ఆ చరిత్ర తమకే కాదు ప్రజలకూ ఉండాలని భావిస్తున్నారు! లేదంటే అధికార పార్టీ ఎంపీనే స్వయంగా కత్తులతో దాడులు చేయండని ప్రజలకు పిలుపు నివ్వడమేమిటి?



నిరుడు సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ తమ పార్లమెంటులో 'చట్టసభల పవిత్రత - ప్రజాస్వామ్య వ్యవస్థ' అనే అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఆ సందర్భంలో ఆయన భారత ఎంపీల నేరచరితల గురించి ప్రస్తావించారు. దానిపై మన నేతాశ్రీలు ఆనాడే భుజాలు తడుముకొన్నారు. ప్రభుత్వ వర్గాలైతే 'లీ' వ్యాఖ్యలపై అధికారికంగానే అభ్యంతరాలు వెలిబుచ్చాయి. ఎవరు అవునన్నా కాదన్నా నేర రాజకీయాల కబంధ హస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడు తోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసీ చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనేవుంది. 'నేరాలు రుజువు కాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటే'నని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇంకేముంది మినుకుమినుకుమనే ఆశ కూడా అడుగంటి పోయే పరిస్థితి దాపురించింది. అధికారానికి నేరాన్ని ఒక మెట్టుగా భావించే బూర్జువా పార్టీలు నేర, అవినీతి రహితులను ఎందుకు ఎంచుకుంటాయి? తమ ప్రత్యర్థి పార్టీలకి మించిన నేరగాళ్లను బరిలోకి దింపాలనుకుంటాయి తప్ప సచ్ఛీలుర్ని అక్కున చేర్చుకుంటాయనుకుంటే పొరపాటే అవుతుంది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు బూర్జువా పార్టీలన్నీ కలిసి నేరరహితుల్ని ఎన్నికల బరిలోకే రాకుండా నియంత్రించేందుకు యత్నిస్తున్నాయి. ఈ స్థితిలో బూర్జువా పార్టీల నుంచి మనం రాజకీయాల్లో నేరప్రక్షాళన చట్టాలను ఊహించగలమా? తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తూ ప్రజల తరపున పోరాడే వారిపై, ముఖ్యంగా కమ్యూనిస్టులపై పాలకులు అత్యంత తీవ్రమైన నిర్బంధాలకు పాల్పడుతున్న వైనాన్ని మనం చూస్తూనే ఉన్నాం. కాబట్టి, నేరచరితుల విషయంలో సుప్రీంకోర్టే గట్టి చట్టాన్ని తీసుకురావాలని ఆశించడం తప్ప పార్లమెంటుపై ఆశలు పెట్టుకునే అవకాశం ఆవగింజంతయినా లేదు. ఈ విషయంలో సుప్రీంకోర్టు సైతం చేతులెత్తేస్తే భారత ప్రజాస్వామ్యానికి దిక్కెవరు? ప్రజాస్వామ్యాన్ని నేతస్వామ్యంగా మార్చి మేడిపండు చందంగా చేస్తున్న భ్రష్ట రాజకీయాలకు చరమగీతం పాడాలి. చట్టాలు చేసే వారే చట్టానికి అతీతులుగా మారితే, వారిని దారికి తెచ్చే శక్తి ఒక్క ప్రజలకు మాత్రమే ఉంది. కనుక ప్రజలే ఆ దిశగా ఆలోచించాలి.

చైనాను బూచిగా చూపిస్తున్న అమెరికా మిలిటరీ ఉన్మాదం!

2023లో 858 బిలియన్ డాలర్ల మేరకు మిలిటరీ ఖర్చు చేయాలని పెంటగన్ (అమెరికా రక్షణశాఖ) నిర్ణయించింది. ఇది అడిగినదానికంటే 45 బి.డాలర్లు అదనం. నిజానికి 1200బి.డాలర్లు ఖర్చు పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. రాజు తలచుకోవాలే గానీ దెబ్బలకు కొదవా అన్నట్టుగా మిలిటరీ పరిశ్రమల కార్పొరేట్లు కనుసైగ చేయాలేగానీ అమెరికా పాలకులు డాలర్లతో వాలిపోతారు. స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ (ఎస్ఐపిఆర్ఐ-సిప్రీ) గతేడాది వెల్లడించిన సమాచారం ప్రకారం 2021లో తొలిసారిగా ప్రపంచ రక్షణ ఖర్చు రెండు లక్షల కోట్ల డాలర్లు (2,113 బి.డాలర్లు) దాటింది. అమెరికా, చైనా, భారత్, బ్రిటన్, రష్యా వాటా మొత్తంలో 62శాతం ఉంది. కరోనాను ఎదుర్కొనేం దుకు లేదా బాధితులను ఆదుకొనేందుకు చేసిన ఖర్చు సంగతేమో గానీ వరుసగా ఏడేండ్లు, కరోనాలో ఆర్థిక రంగం దిగజారినప్పటికీ వరుసగా రెండవ సంవత్సరం మిలిటరీ ఖర్చు మాత్రం పెరిగింది.



ఎం.కోటేశ్వరరావు

అమెరికాలో 2021లో 801 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టారు. సాంకేతికంగా ఇతర దేశాల కంటే పైచేయిగా ఉండాలన్న వైఖరితో ఏటా భారీ ఎత్తున పరిశోధన - అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. రష్యా నుంచి ప్రధానంగా ఎగుమతి జరిగే చమురు ధరలు తక్కువగా ఉండి రాబడి తగ్గటంతో 2016 నుంచి 2019 వరకు దాని మిలిటరీ ఖర్చు తగ్గింది. అయితే, అమెరికా, ఇతర నాటో దేశాల కుట్రలను పసిగట్టిన తరువాత ఉక్రెయిన్ సరిహద్దులో మిలిటరీని పెంచటంతో ఖర్చు కూడా పెరిగింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే 2021లో ఖర్చు పెరిగినందున 65.9బి.డాలర్లకు చేరింది. గతేడాది 75, ఈ ఏడాది 84బి.డాలర్లకు పెరగవచ్చని అంచనా. రెండవ స్థానంలో ఉన్న చైనా ఖర్చు 293 బి.డాలర్లుంది. గత 27 సంవత్సరాలుగా వరుసగా పెరుగుతూనే ఉంది.76.6 బి.డాలర్లతో మన దేశం

అమెరికాతో సహా చైనాను దెబ్బతీసేందుకు చూస్తున్న దేశాలు దాన్ని ఒక బూచిగా చూపుతూ తమ ఖర్చును పెంచుతున్నాయి. ఏ దేశమూ మరో దేశాన్ని నమ్మే పరిస్థితి లేనందున మిలిటరీ నవీకరణకు తప్పనిసరిగా కొంత ఖర్చు పెరగటం సహజం. అమెరికా, ఐరోపాలోని ప్రయివేటు రంగంలోని ఆయుధ కంపెనీల లాభాలను పెంచేందుకు వివిధ ప్రాంతాలలో చిచ్చు రేపుతున్నందున, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అనేక దేశాలు ఖర్చును పెంచాల్సి వస్తోంది.

మిలిటరీ ఖర్చులో మూడవ స్థానంలో ఉంది. ఇటీవల జపాన్ భారీ మొత్తాలను పెంచటంతో మనలను వెనక్కు నెట్టి మూడవ స్థానాన్ని ఆక్రమించనున్నట్లు వార్తలు. 2021లో 50 బి.డాలర్లకు మించిన ఖర్చు ఉన్న దేశాలు వరుసగా అమెరికా (801), చైనా (293), భారత్ (76.6), బ్రిటన్ (68.4), రష్యా (65.9), ఫ్రాన్స్ (56.6), జర్మనీ (56), సౌదీ అరేబియా (55.6), జపాన్(54.1), దక్షిణ కొరియా (50.2) ఉన్నాయి.

అమెరికాతో సహా చైనాను దెబ్బతీసేందుకు చూస్తున్న దేశాలు దాన్ని ఒక బూచిగా చూపుతూ తమ ఖర్చును పెంచుతున్నాయి. ఏ దేశమూ మరో దేశాన్ని నమ్మే పరిస్థితి లేనందున మిలిటరీ నవీకరణకు తప్పనిసరిగా కొంత ఖర్చు పెరగటం సహజం. అమెరికా, ఐరోపాలోని ప్రయివేటు రంగంలోని ఆయుధ కంపెనీల లాభాలను పెంచేందుకు వివిధ ప్రాంతాలలో చిచ్చు రేపుతున్నందున, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అనేక దేశాలు ఖర్చును పెంచాల్సి వస్తోంది. ప్రపంచాన్ని భయ పెట్టేందుకు, తన పెత్తనాన్ని రుద్దేందుకు అవసరం లేకున్నా తొలిసారిగా అణుబాంబులను ప్రయోగించిన అమెరికా తరువాత కాలంలో ప్రపంచ మంతటా అణ్వాయుధాల తయారీ, ఇతర వాటికి పదును పెట్టే, సేకరణ పోటీకి తెరతీసింది. సోవియట్ యూనియన్‌ను బూచిగా చూపి రక్షణ పేరుతో నాటో కూటమిని ఏర్పాటు చేసి ఐరోపా ఖండాన్నే ఏకంగా తన గుప్పెట్లో పెట్టుకుంది. తన మిలిటరీ శక్తితో చైనా, ఇండో-చైనా దేశాలను ఆక్రమించుకున్నది జపాన్. అది రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిన తరువాత దాని మీదకు ఎవరో దాడికి రానున్నట్లు బూచిగా చూపి రక్షణ ఒప్పందం పేరుతో తన గుప్పిటలోకి తీసుకున్నదీ అమెరికానే. ఇప్పుడు చైనాను బూచిగా చూపి ఇతర దేశాలను తన ఉపగ్రహాలుగా మార్చుకొనేందుకు పూనుకుంది. దానిలో భాగంగానే కొత్త కథలు అల్లుతోంది.

చైనా దగ్గర ఇప్పుడున్న నాలుగు వందల అణ్వా యుధాలు 2035 నాటికి 1,500కు పెరుగుతాయని, అందువలన దాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పెంటగన్ అందరినీ ఉసిగొల్పుతోంది. అంతే కాదు, అమెరికాలోని ఆయుధ పరిశ్రమల కోసం కూడా మీడియాలో కట్టుకథలను అల్లించటం, వాటిని చూపి బడ్జెట్‌ను పెంచాలని వత్తిడి తేవటం అమెరికాలో అనేక మంది అధికారుల, ఎంపీల రోజువారీ వృత్తి. ప్రస్తుతం ప్రపంచంలో అన్ని దేశాల దగ్గర 13,080 అణ్వాయుధాలు ఉన్నట్లు ఒక అంచనా. ఇక అణువిద్యుత్ కేంద్రం ఉన్న ప్రతి దేశం వాటిని ఏ క్షణంలోనైనా రూపొందించగల సత్తా కలిగినదిగా పరిగణిస్తున్నారు. రష్యా వద్ద 6,257 అణ్వస్త్రాలు ఉంటే వాటిలో తక్షణమే దాడికి పనికి వచ్చేవి 1,458, అందుబాటులో ఉన్నవి 3,039, పనికి రానివి 1,760గా చెబుతున్నారు. ఆ తరువాత అమెరికా వద్ద ఇలాంటివే వరుసగా 5,550-1,389-2,361-1,800 ఉన్నట్లు అంచనా. వీటితో పోలిస్తే చైనా ఒక మరుగుజ్జు మాదిరి ఉంటుంది. ఇక దేశాల వారీగా చైనా వద్ద 350, ఫ్రాన్స్ 290, బ్రిటన్ 225, పాకిస్థాన్ 165, భారత్ 156, ఇజ్రాయెల్ 90, ఉత్తర కొరియా వద్ద 40 నుంచి 50 వరకు ఉన్నట్లు అంచనా. ఈ అంచనాలు, సంఖ్యలను ఎవరూ పూర్తిగా నిర్ధారించలేరు. అవసరమైతే ఎప్పటికప్పుడు రూపొందించే ఆధునిక పరిజ్ఞానం అమెరికా, రష్యా వద్ద ఉంది. మరి ఇప్పుడు చైనాను చూపి మరింతగా మిలిటరీ ఖర్చు ఎందుకు చూపుతున్నట్లు అన్నది ప్రశ్న.

ఏడాదికి ఒక సారో రెండుసార్లో ఎవరైనా కొనుగోలు చేసి కాల్చగల దీపావళి బాంబుల వంటివి కాదు అణ్వాయుధాలు. వాటి రూపకల్పనకు ఖర్చైన మాదిరే నిర్వీర్యం చేసేందుకు కూడా చేతి సొమ్ము వదిలించుకోవాల్సిందే. అమెరికా తప్ప ఇంతవరకు ఏ దేశమూ వాటిని ప్రయోగించలేదు. అలాంటి పని చేస్తే ఏ దేశమూ మిగలదు. భారత్‌కు పాకిస్థాన్ ఎంత దూరమో పాకిస్థాన్‌కూ భారత్ అంతే దూరం. అదే విధంగా ఇతర అణుశక్తి దేశాలూ కూడా. ఎవరు అస్త్రాన్ని వదిలినా వెంటనే మరొకరు సంధిస్తారు. కట్టుకథలు, పిట్టకతలను ఆకర్షణీయంగా మలచటం తప్ప వాటిలో హేతుబద్ధత కనిపించదు. ఉదాహరణకు గతేడాది నవంబరు 29న సిఎన్ఎన్ ఒక వార్తను అల్లింది. దాని ప్రకారం చైనా వద్ద 2020లో రెండువందల అణ్వాయుధాలుండగా 2022 నాటికి 400కు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ వేగానికి అనుగుణంగా 2035 నాటికి 1,500కు పెరగవచ్చని చెప్పారు. ప్రతి రెండు సంవత్సరాలకు రెట్టింపు పెరిగితే పదమూడు సంవత్సరాల్లో 12,800కు చేరతాయి. అది జరిగేదేనా? ఈ లోగా ఇతర దేశాలు చేతులు ముడుచుకు కూర్చుంటాయా? ఇలాంటి అంకెలకు ఆధారం ఏమిటి?

అణ్వాయుధాల కోసం అవసరమైన యురేనియం, ప్లుటోనియం కోసం అణురియాక్టర్లు, శుద్ధి కేంద్రాల నిర్మాణం జరగాలి. దానికోసం ఎంతో ఖర్చు అవుతుంది. అనేక దేశాలు విద్యుత్ వంటి పౌర అవసరాల కోసం అణుకేంద్రాల నిర్మాణం చేస్తున్నాయి. అక్కడే అణ్వాయుధాల రూపకల్పనకు అవసరమైన గ్రేడ్ల యురేనియం, ప్లుటోనియం కూడా తయారు చేయవచ్చు. విద్యుత్ కోసం చైనాతో సహా అనేక దేశాలు అణుకేంద్రాల నిర్మాణం చేపట్టాయి. మన దేశంలో 22 రియాక్టర్లు, ఎనిమిది విద్యుత్ కేంద్రాలున్నాయి. మరో పది రియాక్టర్లు, విద్యుత్ కేంద్రాలు నిర్మాణం, ప్రతిపాదనల్లో ఉన్నాయి. పెంటగన్ నివేదికల్లో చెప్పినవన్నీ ప్రమాణాలు కాదు. ఊహాగానాలు, ఆధారంలేని ఆరోపణలే అనేకం



ఉంటాయి. మూడు వందల ఖండాంతర క్షిపణుల (ఐసిబిఎం)ను ప్రయోగించేందుకు అవసరమైన నిర్మాణాలను చైనా జరుపుతోందన్నది దానిలో ఒకటి. దీనికి ఎలాంటి ఆధారం లేదని అమెరికా పత్రికలే రాశాయి. అమెరికా 1960 దశకం నుంచి ఐసిబిఎం, అణుక్షిపణి జలాంతర్గాములు, దీర్ఘశ్రేణి బాంబర్లను సమన్వయం చేసే విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నది. బరాక్ ఒబామా పాలనా కాలంలో వీటిని మరింత నవీకరించేందుకు 1.8లక్షల కోట్ల డాలర్లతో ఒక పథకాన్ని ప్రారంభించారు. చైనా కూడా ఇలాంటి వ్యవస్థలను రూపొందిస్తున్నదనే అనుమానం పెంటగన్‌కు ఉండి, చీకట్లో బాణాలు వేస్తున్నట్లు చెబుతున్నారు. ఏ దేశానికైనా తన జాగ్రత్తలో తానుండే హక్కు, అవకాశం ఉంది.

అణుక్షిపణుల జలాంతర్గాములతో 1959 నుంచే అమెరికా పహారా కాస్తున్నది. చైనా వద్ద ఉన్న అలాంటి జలాంతర్గాములు 2021 నుంచి పని చేస్తున్నట్లు అంచనా. అమెరికా వద్ద 11,840 కిమీ దూరంలోని లక్ష్యాన్ని చేరుకొనే జలాంతర్గాములు క్షిపణులు ఉండగా చైనా వద్ద 6,880 కిమీ

ఆయుధ నిధి కోసం తాము 106బి.డాలర్లు ఖర్చు చేస్తామని గతేడాది ఫిబ్రవరి 27న ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన మూడు రోజుల తరువాత జర్మన్ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ ప్రకటించాడు. జర్మనీ ఆయుధ కొనుగోళ్లపై ఉన్న ఆంక్షలను తప్పించుకోవటంతో పాటు, అమెరికాను సంతుష్టీకరించటం నాటోలో అమెరికా తరువాత పెత్తనం తనదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఇందులో ఉంది. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్నా ఆర్థికంగా దిగజారి ఉన్నందున బ్రిటన్ ఖర్చు పెంచే స్థితిలో లేదు. జపాన్ మాదిరే ఇటీవలి కాలంలో జర్మనీ తన ఆధిపత్యాన్ని పెంచుకొనేందుకు చూస్తున్నది. తటస్థ దేశాలుగా ఉన్న స్వీడన్, ఫిన్లండ్ కూడా నాటోలో చేరి మిలిటరీ ఖర్చును పెంచనున్నాయి. పోలాండ్ కూడా ఖర్చు పెంచేందుకు పూనుకుంది. ఇవన్నీ జరిగితే సింహభాగం అమెరికా సంస్థలే లబ్ది పొందుతాయి.

దూరం వెళ్లే క్షిపణులున్నట్లు ఊహిస్తున్నారు తప్ప ఆధారాలు లేవు. ఒక్కటి మాత్రం వాస్తవం చైనా అంటే చౌక ధరలకు అందించే పాదరక్షలు, దుస్తులు, ఫోన్లు, టీవీల వంటి వినియోగవస్తువులను మాత్రమే భారీ ఎత్తున తయారు చేయగలదని అనేక మంది ఇప్పటికీ ఒక భ్రమలో ఉన్నారు. బొమ్మ విమానాలు, దీపావళి తారాజువ్వ లనే కాదు నిజమైన వాటిని రూపొందించగల సత్తా సమకూర్చుకుంది. చైనాలో గుట్టు ఎక్కువ. రోజువారీ వస్తువులతో పాటు తనను దెబ్బతీసేందుకు చూసే వారికి దడపుట్టించే ఆధునిక అస్త్రాలను కూడా అది ఇప్పుడు కలిగి ఉంది. అమెరికాకు పట్టుకున్న భయాలలో అదొకటి. ఇటీవల తైవాన్ జలసంధిలో అలాంటి వాటిని చైనా ప్రదర్శించింది.

2023లో జర్మనీతో సహా నాటో దేశాలన్నీ రక్షణ ఖర్చును భారీ ఎత్తున పెంచనున్నాయి. వాటి జీడీపీలో రెండు శాతం అందుకు కేటాయించాలని, నాటో ఖర్చును తామెంత కాలం భరించాలంటూ, ఒక వేళ రష్యా గనుక దాడి చేస్తే రక్షణకు తాము వచ్చేది లేదంటూ డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నపుడు బహిరంగంగానే వత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభ నేపథ్యంలో భారీగా పెంచుతున్నప్పటికీ పెంటగన్ వాటిని లోకకల్యాణం కోసం అన్నట్లుగా చూస్తున్నది. జీడీపీలో రెండు శాతం అన్న దానికి అనుగుణంగా ప్రత్యేక ఆయుధ నిధి కోసం తాము 106బి.డాలర్లు ఖర్చు చేస్తామని గతేడాది ఫిబ్రవరి 27న ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన మూడు రోజుల తరువాత జర్మన్ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ ప్రకటించాడు. జర్మనీ ఆయుధ కొనుగోళ్లపై ఉన్న ఆంక్షలను తప్పించుకోవటంతో పాటు, అమెరికాను సంతుష్టీకరించటం నాటోలో అమెరికా తరువాత పెత్తనం తనదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఇందులో ఉంది. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్నా ఆర్థికంగా దిగజారి ఉన్నందున బ్రిటన్ ఖర్చు పెంచే స్థితిలో లేదు. జపాన్ మాదిరే ఇటీవలి కాలంలో జర్మనీ తన ఆధిపత్యాన్ని పెంచుకొనేందుకు చూస్తున్నది. తటస్థ దేశాలుగా ఉన్న స్వీడన్, ఫిన్లండ్ కూడా నాటోలో చేరి మిలిటరీ ఖర్చును పెంచనున్నాయి. పోలాండ్ కూడా ఖర్చు పెంచేందుకు పూనుకుంది. ఇవన్నీ జరిగితే సింహభాగం అమెరికా సంస్థలే లబ్ది పొందుతాయి.

సెల్:8331013288

మెయిల్ @ నవతెలంగాణ

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే..!

మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒకరకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తారు. విద్యావంతులు కూడా వీరి వలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త పడడమే ఉత్తమమైన మార్గం.

భారతదేశంలో సైబర్ నేరాలు ఏ విధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటి అక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క ఏడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్) ప్రకారం 2011లో 422 సైబర్ నేరాలు నమోదైతే, 2012లో 601 సైబర్ నేర కేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క ఏడాది వ్యవధిలో 42.4శాతంత పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేండ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది. 33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు.

సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో అన్ని విధాలుగా సైబర్ భద్రతకు సంబంధించి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించడం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తీసుకురావాల్సిన అవసరం ఉంది. దేశంలో వివిధ స్థాయిల్లో సైబర్ భద్రతతకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనేందుకు వీలుగా యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని జాతీయ ఇంటర్నెట్ భద్రత విధానం సూచిస్తోంది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.

"సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి, తస్మాత్ జాగ్రత్త" అని పోలీసులు సైతం ప్రజలను పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా కొందరు అమాయకులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమిషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారు. బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని, మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పండని, మీ ఏటీఎం పనిచేయడం లేదని, మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారు.

ఈ ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కల్పించాలి. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియజేస్తే 24గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు. అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలి. బహుమతులు, లాటరీలు గెల్చుకున్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దు. వర్క్ ఫ్రం హోం ఉద్యోగం కల్పిస్తామని చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలి. బయటి ప్రాంతాల్లో ఉచిత వైఫై ఉపయోగించకపోవడం మంచిది. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయకపోవడం ఉత్తమం. గోప్యత పాటించాలి. అప్పుడే సైబర్ నేరాలు తగ్గి, ఎవరి చేతిలో మోసపోకుండా ఉంటాం.

- మోటె చిరంజీవి, సెల్: 9949194327

జాడలేని జాతీయ సేవాపథకం

డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమిషన్ అన్ని దశలలో విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. భారత ప్రభుత్వం విద్యపై జాతీయ విధానం ప్రకటనలో పని అనుభవం జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించింది. మే, 1969 సంవత్సరంలో విద్యా మంత్రిత్వశాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది.

కానీ గత నాలుగు సంవత్సరాలుగా జాతీయ సేవ పథకం కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మధ్య కాలంలో సేవ తక్కువ ప్రచారం ఎక్కువగా ఉంటున్నది. మానవ సంబంధాలు ఏమాత్రం లేని వారిని ఏరికోరి ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమిస్తున్నారు. ప్రతి విశ్వవిద్యాలయం పరిధిలో కనీసం లక్ష మంది విద్యార్థులు ఉంటున్నారు, మారుమూల ఉన్న ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో సైతం కనీసం రెండువేల మంది విద్యార్థులు ఉన్నప్పుడు సంవత్సరానికి నాలుగు రోజులు, రోజుకు నాలుగు పనిగంటలు అంటే సుమారు పదహారు వేల పనిగంటల సమయంతో ఎన్నో పనులు చేయవచ్చు. ఎన్నో శాశ్విత పథకాలకు రూపకల్పన చేయవచ్చు. గతంలో జాతీయ సేవ పథకానికి ఎంతో గుర్తింపు ఉండేది. గ్రామాలను దత్తత తీసుకునే వారు, గ్రామాభ్యుదయం, ప్రజల జీవన సరళి, వైవిధ్యత, జాతీయ సమైక్యత భావన విద్యార్థులలో ఉండేది. విశ్వవిద్యాలయాలలో యూత్ అండ్ కల్చరల్ ఫెస్టివల్స్ జరిగేవి. దేశంలో వివిధ ప్రాంతాల సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలు, కట్టుబాట్లు తెలిసేవి. సమాజం అవసరాలు, సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారాలు యోచించడం జరిగేది. తమలో తాము సామాజిక, పౌర బాధ్యతల భావనను పెంపొందించుకోవడం. వ్యక్తిగత, కమ్యూనిటీ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనడంలో వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని సమీకరించడంలో నైపుణ్యాలను పొందడం, నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామిక విలువలను పెంచుకోవడం, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం ప్రధాన లక్ష్యాలుగా పనిజరిగేది. ఇప్పుడవి మచ్చుకు కూడా కనిపించకపోవడం ఆందోళనకరం. విద్యార్థి దశలోనే అలాంటి ఉన్నత భావాలు పాదుకొల్పినప్పుడే ఉత్తమ పౌర సమాజాన్ని ఆశించవచ్చు. సేవా దృక్పథం లేని సమాజం వృధా!

- డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు

మాకూ "వెలుగులు" ప్రసాదించండి

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, ఆయా దేశాలలోని రాష్ట్రాలు అభివృద్ధిపథంలో ముందు వరుసలో ఉండాలంటే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలి. ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించేది వైద్య ఆరోగ్య రంగ ఉద్యోగులు. వైద్య ఆరోగ్య రంగం అనేది ఒక "సేవారంగం." ఈ రంగాన్ని మిగతా అన్ని ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడకూడదు. ఈ శాఖ మీద పూర్తిగా ప్రభుత్వానికి అజమాయిషీ ఉంటేనే ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుంది. ప్రజలందరికీ పూర్తి స్థాయిలో వైద్య ఆరోగ్య చికిత్సలు సంతృప్తికరంగా అందాలంటే ఈ రంగంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు మొదలుకొని ఇతర అన్ని కేడర్ల పారామెడికల్ ఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, డాక్టర్స్ ఇతర స్పెషలిస్టులు, అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న అధికారులు, వైద్య ఆరోగ్య శాఖలోని మొత్తం ఉద్యోగులకు సంబంధించి అన్ని విధాల బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి.



కె. యాద నాయక్

ఇంతటి కీలకమైన వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా నిరాదరణకు గురి అవ్వడం అత్యంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణలో భాగంగా వైద్య, ఆరోగ్యరంగంలో 2000 సంవత్సరం నుండి ప్రయివేటీకరణ విధానాలు అమలు చేసి, ఈ రంగాన్ని ప్రయోగశాలగా మార్చి, రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, థర్డ్ పార్టీ, హైయిర్డ్, డైలీ వైజెస్ తదితర పేర్లతో సిబ్బందిని నియమించి, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు ఏవీ అమలు చేయకుండ, గత 23ఏండ్లుగా వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. ఈ వెట్టి చాకిరీ విధానం రద్దు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందర్నీ యధావిధిగా పర్మినెంట్ చేయాలని యూనియన్ల ఆధ్వర్యంలో ఉద్యోగులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

2000 సంవత్సరంలో పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో నివసిస్తున్న పేదలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో అర్బన్ హెల్త్‌సెంటర్లను ఏర్పాటు చేసి, ఇందులో కాంట్రాక్టు పద్ధతిలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ ఆర్గనైజర్, పబ్లిక్ హెల్త్ మేనేజర్, మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్, స్వీపర్, వాచ్ మెన్ తదితరులను నియమించారు. 22ఏండ్ల సర్వీసు పూర్తి అయినా వీరిలో ఏ ఒక్కరూ పర్మినెంట్ కాకపోవడం అత్యంత దుర్మార్గం. వీరి సర్వీసులు సంతృప్తికరంగా అందుతున్నాయని భావించిన ప్రభుత్వం గ్రామీణ మారుమూల ఏజెన్సీ గూడాలు, పల్లెలు, గ్రామాలల్లో కూడా వైద్య ఆరోగ్యసేవలు మెరుగుపరచాలని 2005లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో రెండవ ఏఎన్ఎంలను నియమించింది.

2002లో రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ సాక్షండ్ రెగ్యులర్ పోస్టులలో రెగ్యులర్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించ తకుండా కాంట్రాక్టు పద్ధతిలో డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ మెరిట్ ప్రాతిపదికన 100శాతం గ్రాస్ శాలరీ ఇచ్చి ఉద్యోగులను భర్తీ చేసింది. ఇందులో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు ఇతర కాంట్రాక్టు ఉద్యోగులను యధావిధిగా రెగ్యులర్ చేసిన ప్రభుత్వం మీద ఏ మాత్రం భారం పడదు, అయినా ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేస్తున్నది.

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్, రెండవ ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, డ్రైవర్స్, సపోర్టింగ్ స్టాఫ్, స్వీపర్స్, సెక్యూరిటీ, సానిటేషన్, పేషెంట్ కేర్ సిబ్బంది, వాచ్ మెన్స్, 102, 104, 108, ఆరోగ్యశ్రీ, ఆయుష్, నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఇతర అన్ని విభాగాలలోని అన్ని క్యాడర్‌ల సిబ్బంది, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ తదితర డైరెక్టరేట్‌లలోని అన్ని క్యాడర్ల సిబ్బంది అందరూ కూడా గత 23ఏండ్లుగా వైద్య ఆరోగ్యశాఖలో సేవలు అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త కొత్త రోగాలను అరికట్టడం కోసం పనిచేస్తున్నారు.

ప్రధానంగా 2019 నుండి కోవిడ్‌తో సహవాసం చేస్తూ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనా రోగులకు సేవలు అందించారు. ఒక రకంగా చెప్పాలంటే అయిన వారు ఎవరు కూడ దగ్గరికి రాని పరిస్థితుల్లో తమ ప్రాణాలకు ప్రమాదం అని తెలిసి కూడా, కరోనా రోగులను అక్కున చేర్చుకుని అన్ని రకాల వైద్య ఆరోగ్య చికిత్సలు అందించి వారి ప్రాణాలను కాపాడారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందించి, ప్రజల్లో ప్రభుత్వాలకు పేరు తీసుకువస్తున్నారు. ప్రభుత్వం ఏక కాలంలో 36 రకాల పనులు అప్పగించినా సమర్థవంతంగా పూర్తి చేసి, సిబ్బంది తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన కేసీఆర్ మానస పుత్రిక, కేసీఆర్ కిట్ పథకాన్ని 100శాతం ప్రజలకు అందిస్తున్నారు. అదేవిధంగా 2018లో కంటి వెలుగు మొదటి విడతను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించి విజయవంతం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18ఏండ్లు, ఆ పైన ఉన్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు ప్రసాదించడం అభినందనీయం. కానీ అదే సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తమను రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో కూడా "వెలుగులు" ప్రసాదించాలని కోరుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించాలి.

తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18ఏండ్లు, ఆ పైన ఉన్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు ప్రసాదించడం అభినందనీయం. కానీ అదే సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగు లందరూ తమను రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో కూడా "వెలుగులు" ప్రసాదించాలని కోరుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించాలి.

సెల్ :9441011195

"యుపీఎస్ఆర్టీసీ మహిళా డ్రైవర్ల కోసం ఖాళీ పోస్టులను ప్రకటించినప్పుడు నేను దరఖాస్తు చేసాను. మేలో శిక్షణ పాసయ్యాను. సెప్టెంబర్‌లో పోస్టింగ్ పొందాను. ప్రస్తుతం మా జీతం తక్కువగా ఉంది. అయితే ఆరు నెలల తర్వాత పోస్టును క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు."

త్వరగా అలసిపోతున్నారా..?



ఇంటి పనీ.. ఆఫీసు పనీ.. వేళలకు మించి చేసుకుంటూ వెళితే శరీరం తట్టుకోవడం చాలా కష్టం. ఊరికే జబ్బు పడటం.. త్వరగా అలసిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీన్నే 'బర్న్ అవుట్'గా చెబుతున్నారు నిపుణులు. మీలోనూ ఆ లక్షణాలు కనిపిస్తున్నాయా?

- ఆఫీసుకొచ్చాక ఎన్నిసార్లు కుర్చీలోంచి లేచారు? 'పని చేయడం లేదనో, ఎప్పుడూ తిరుగుతూనే ఉంటుందనో' అనుకుంటారని భయం. అలాగని ఏకధాటిగా కూర్చొని కంప్యూటర్ వంక చూడటమూ మెదడును అలసిపోయేలా చేస్తుందని మీకు తెలుసా? గంటకో సారైనా కుర్చీలోంచి లేవండి. పక్కకు వెళ్లి మానసికంగా, శారీరకంగా ఎలా అనిపిస్తోందో అంచనా వేసుకోండి. నెగెటివ్ ఆలోచనలు మొదలవుతున్నాయి అనిపిస్తే.. మీ పని విధానంలో మార్పులు చేసుకోవాలని అర్థం.
- ఏ సందర్భంలోనైనా ఒకరు తోడున్నారన్న ఆలోచన ఎంత బాగుంటుంది. పని ప్రదేశంలో తప్పనిసరి కాబట్టి, అందరితోనూ బాగానే మాట్లాడతాం. నిజమైన స్నేహితులున్నారా? ఆఫీసులో బాగా నచ్చినవారితో స్నేహం చేయండి. కలిసి తినడం.. సరదాగా కబుర్లు చెప్పుకోవడం, మీ ఒత్తిడిని పంచుకోవడం.. అవతలి వారి ఇబ్బందులను వినడం లాంటివి చేయండి. 'బర్న్ అవుట్' పరిస్థితి దరిదాపుల్లోకీ రాదట. అయితే.. ఆఫీసు రహస్యాలు, బృందానికి సంబంధించిన ఆలోచనలను మాత్రం పంచుకోవద్దు.
- ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న కొద్దీ మందులను ఆశ్రయించేవారే ఎక్కువ. రోజూ కనీసం 20 నిమిషాలు నడిస్తే.. ఆ పరిస్థితి రాదంటున్నారు నిపుణులు. చిన్న చిన్న వర్కవుట్లకు మరో 15 నిమిషాలు కేటాయిస్తే చాలు. వ్యాయామం ఎగ్గొట్టడానికి ఇంట్లో పనిని సాకుగా మాత్రం చెప్పొద్దు. రోజూ కాసేపు పాటలు వినడం, కథలు చదవడం వంటివీ జోడించుకుంటే శరీరం, మనసు రెండూ దృఢంగా మారతాయి.
- త్వరగా లేవడంపై ఉన్న శ్రద్ధ త్వరగా పడుకోవడంపై ఉండదు మన ఆడవాళ్లకి. తిండి విషయంలోనూ అంతే.. అందరికీ దగ్గరుండి అన్నీ సమకూర్చుతాం కానీ.. మన సంగతి పక్కన పెట్టేస్తాం. ఇదీ ఒత్తిడి, అలసటకి కారణమేనంటున్నారు నిపుణులు. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం, వేళలకు తినడం అనే సూత్రాన్ని తప్పక పాటించండి. తగ్గాలి.. నాజూగ్గా కనిపించాలి అని బలవంతంగా చేసే డైట్‌లూ ఈ సమస్యను పెంచుతాయి. మనస్ఫూర్తిగా కొనసాగించాలనిపిస్తే సరే.. లేదా.. డైట్ మార్గం మార్చండి. వీటివల్ల 'బర్న్ అవుట్' దరిచేరదు.

ఇట్ల చేద్దాం



చెంచా చొప్పున పాలపొడి, శనగపిండి, నారింజ రసాన్ని కలిపిన మిశ్రమాన్ని ముఖం, మెడకు రాసి పావుగంట ఆరనివ్వాలి. చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేస్తే చాలు. ఎండవల్ల కమిలిన చర్మం పూర్వపు స్థితికి వస్తుంది. రెండు చెంచాల పెరుగు, చెంచా పాలపొడి, అరచెంచా నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడగాలి. పిగ్మెంటేషన్ మచ్చలు దూరమై చర్మం తాజాగా మారుతుంది.

లింగ వివక్షను విచ్ఛిన్నం చేస్తూ...

అవకాశాలు కల్పిస్తే మహిళలు ఎక్కడైనా, ఏ రంగంలోనైనా రాణించగలరు. దీనికి మరో ఉదాహరణగా నిలిచారు ప్రియాంక శర్మ... ఇప్పుడు ఆమె తన రాష్ట్రంలో ప్రభుత్వ బస్సును నడిపిన మొట్టమొదటి మహిళా డ్రైవర్‌గా చరిత్ర సృష్టించింది. దేశంలో మహిళా అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులే. ఇక ఉత్తర భారతదేశంలోని మహిళల పరిస్థితి మరింత ఘోరం. అలాంటి చోట ఆమె మహిళా డ్రైవర్‌గా పని చేస్తూ తనలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆమె పరిచయం...



ఉత్తరప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (యుపీఎస్ఆర్టీసీ) ఇటీవలే 26 మంది మహిళా డ్రైవర్లను ప్రభుత్వం నడుపుతున్న బస్సులకు నియమించింది. ప్రియాంక శర్మతో పాటు ఇతర మహిళలు లింగ వివక్షను విచ్ఛిన్నం చేసే అవకాశాన్ని పొందారు. దీంతో రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ నడుపుతున్న బస్సును నడిపిన తొలి మహిళగా ప్రియాంక నిలిచారు.

భర్త చనిపోవడంతో...



ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రియాంక 2002లో షోరూమ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస రాజీవ్ సింగ్‌ను వివాహం చేసుకుంది. అయితే అతను మద్యానికి బానిసై కుటుంబాన్ని అస్సలు పట్టించుకునేవాడు కాదు. ఇద్దరు పిల్లలు పుట్టినా అతనిలో మార్పు లేదు. తాగి తాగి కిడ్నీ వ్యాధికి గురయ్యాడు. చివరకు 2016లో చనిపోయాడు. తినడానికి కూడా తిండిలేని ప్రియాంక తన ఇద్దరు కొడుకులతో బిక్షాటన చేయాల్సి వచ్చింది. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆమె ఉపాధి కోసం దేశంలోని ఎన్నో ప్రాంతాలకు వలస వెళ్ళింది.

ఆదాయం సరిపోయేదికాదు

జీవనోపాధి కోసం ఢిల్లీ, ముంబై, కోల్‌కతా వంటి ప్రదేశాలలో నివసించింది. మొదట ఢిల్లీ వెళ్ళిన ఆమె ఓ ఫ్యాక్టరీలో హెల్పర్‌గా పని చేసింది. కొన్ని రోజులు టీ స్టాల్ కూడా నడిపింది. అయితే వచ్చిన ఆదాయం తన కుటుంబానికి ఏ మాత్రం సరిపోయేది కాదు. దాంతో డ్రైవింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. తెలిసిన వారి వద్ద శిక్షణ తీసుకుని ఓ ట్రక్కు నడపడం మొదలుపెట్టింది. "డ్రైవింగ్ నేర్చుకున్న తర్వాత నేను పిల్లలను తీసుకుని ముంబయి వెళ్ళాను. డ్రైవింగ్ కోర్సును పూర్తి చేసి అవసరమైన లైసెన్స్‌ను కూడా పొందాను. ట్రక్కు డ్రైవర్‌గా బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, అస్సాం వరకు కూడా ప్రయాణం చేశాను" అంటున్నారు ఆమె. చివరకు యుపీ ప్రభుత్వం పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో మహిళా డ్రైవర్ల కోసం నోటిఫికేషన్ వేయడంతో ఆమె కూడా దరఖాస్తు చేసుకుంది.

వేధింపులు ఎక్కువ

సాధారణంగా ఈ రంగంలో పని చేసే మహిళలపై వేధింపులు, సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వాటికి భయపడి చాలా మంది మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను నడిపేందుకు ఇష్టపడరు. అయితే కుటుంబం గడవడానికి ప్రియాంక ధైర్యంగా ఈ వృత్తిలతోకి ప్రవేశించింది. మహిళలను డ్రైవర్లుగా నియమించాలని యుపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దరఖాస్తు చేసుకుంది.

జీతం తక్కువ...

"యుపీఎస్ఆర్టీసీ మహిళా డ్రైవర్ల కోసం ఖాళీ పోస్టులను ప్రకటించినప్పుడు నేను దరఖాస్తు చేసాను. మేలో శిక్షణ పాసయ్యాను. సెప్టెంబర్‌లో పోస్టింగ్ పొందాను. ప్రస్తుతం మా జీతం తక్కువగా ఉంది. అయితే ఆరు నెలల తర్వాత పోస్టును క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. శాఖ అధికారుల నుండి మాకు భవిష్యత్‌లో మంచి మద్దతు లభిస్తోంది" అని ప్రియాంక అన్నారు.

పర్మినెంట్ చేయాలని



ప్రస్తుతం ప్రియాంక ఆ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 26 మంది మహిళా డ్రైవర్లలో ఒకరు. ఆమె కౌశాంబి బస్ డిపో నుండి డెహ్రాడూన్, రిషికేశ్, మీరట్, లక్నో, మొరాదాబాద్, బరేలీలకు సుదూర బస్సును నడుపుతోంది. 50 మంది ప్రయాణికులను కౌశాంబి నుండి మీరట్‌కు నడపడం ఆమె మొదటి కర్తవ్యం. ప్రస్తుతం ఆమె కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తుంది. భవిష్యత్‌లో ప్రభుత్వ రంగంలో శాశ్వత ఉద్యోగం పొందాలని ఆమె ఆశిస్తోంది. అది తనకు, తన కుటుంబాన్ని చూసుకోవడానికి ఎంతో అండగా ఉంటుందని ఆమె భావిస్తుంది. ప్రియాంక వంటి మహిళలు జీవిత పాఠాలను అందిస్తారు. ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చే చోదక శక్తిగా నిలుస్తారు.

కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలు



సాధారణంగా నెలసరి సమయంలో ఎక్కువమంది సతమతమయ్యేది అధిక రక్తస్రావం, కడుపునొప్పి సమస్యలతోనే. ఇలాంటప్పుడు సరైన పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగతంగా కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎప్పటిలా తాజాగా, హుషారుగా ఉండచ్చు.

- నెలసరి సమయంలో జరిగే అధిక రక్తస్రావం వల్ల శరీరం ఎక్కువ మొత్తంలో రక్తాన్ని కోల్పోతుంది. అందుకే చాలామంది అమ్మాయిలు నీరసించిపోతారు. ఈ సమస్యను అరికట్టడానికి తాజా పండ్లరసాలు, తక్షణ శక్తినిచ్చే ఆహార పదార్థాల మీద దృష్టి పెట్టాలి. ఫలితంగా శరీరం నీరసించిపోకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే నెలసరి సమయంలో నీళ్ల ఎక్కువగా తాగాలి. పెరుగు, ఒమేగా-3 అధికంగా ఉండే నట్స్, తాజా కూరగాయలు, తాజా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గి నెలసరితో వచ్చే చికాకులు ఉండవు.
- నెలసరి శుభ్రత విషయంలో రాజీ పడితే దీర్ఘకాలంలో అలర్జీలు మొదలుకుని క్యాన్సర్ వరకూ ఎన్నో రకాల అనారోగ్య ముప్పుల్ని ఎదుర్కోవలసి వస్తుంది. కొంతమంది తిరిగి వాడుకునే ప్యాడ్‌లు, టాంపూన్లను వాడుతుంటారు. అయితే వాటిని వాడిన ప్రతిసారి బాగా శుభ్రం చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే అందులో ఉండే హానికారక సూక్ష్మక్రిములు తొలగిపోతాయి. లేదంటే గర్భాశయానికి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది.
- అపరిశుభ్రంగా ఉన్న న్యాప్కిన్లు, వస్త్రాలను వాడటం వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పు ఎక్కువ. పీరియడ్స్‌లో రక్తస్రావం తక్కువగా ఉన్నా సరే.. ప్రతి 4 నుంచి 6 గంటల వ్యవధికోసారి న్యాప్‌కిన్ తప్పనిసరిగా మార్చుకోవాలి.
- పరిశుభ్రంగా ఉండటానికి న్యాప్‌కిన్స్ తరచూ మార్చుకోవడం ఎంత అవసరమో వాటిని సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం కూడా అంతే ముఖ్యం. బయోడిగ్రేడబుల్ రకాల్ని ఎంచుకోవాలి. వీటిలో ప్రస్తుతం ప్యాడ్లు, టాంపూన్లు, పీరియడ్ ప్యాంటీలు వంటివి చాలానే దొరుకుతున్నాయి. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. ఇవి భూమిపై వ్యర్థాలను మిగల్చకుండా పర్యావరణ హితంగా ఉంటాయి.
- నెలసరి సమయంలో జరిగే రక్తస్రావాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకపోతే దానివల్ల మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక న్యాప్‌కిన్ ఎక్కువ సమయం పెట్టుకోవడం వల్ల తొడల మధ్య లేదా ఆ ప్రాంతంలో ర్యాషెస్ వచ్చే అవకాశం ఉంటుంది. వీటినే 'ప్యాడ్ ర్యాషెస్' అంటారు. వీటివల్ల అలర్జీ, దురద వంటి సమస్యలు ఎదురవుతాయి. వీటికి చెక్ పెట్టాలంటే తరచూ ప్యాడ్ మార్చుకుంటూ ఆ ప్రాంతమంతా పొడిగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే వైద్యులను సంప్రదించాలి.
- అలాగే ఈ సమయంలో జననాంగాన్ని శుభ్రం చేసుకోవడానికి చాలామంది సబ్బుని ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇటువంటి సందర్భాల్లో ఆ అవయవాలు వాటంతటవే శుభ్రపడేలా మన శరీర వ్యవస్థ ఆరోగ్యకర బ్యాక్టీరియాలను విడుదల చేస్తుంది. సబ్బు ఉపయోగించడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతుంది. ఫలితంగా హానికారక బ్యాక్టీరియా ఉత్పత్తయ్యే అవకాశం కూడా ఉంటుంది. అందుకే గోరువెచ్చని నీటితో పై నుంచి కింది దిశగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రంగాల కార్మిక సంఘాలు విస్తృత సమ్మెలు చేపట్టడం, ఇప్పటికే కష్టాల్లో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీస్తోందని ఒక నివేదిక పేర్కొంది. పోస్టల్, రైల్వే సిబ్బంది సమ్మెతో రవాణా, నిల్వలు నవంబరులో క్షీణించాయని తెలిపింది. సమ్మెలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొంది.

లష్కరే తోయిబా తీవ్రవాది మక్కిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన ఐక్యరాజ్య సమితి

న్యూఢిల్లీ : నిధులను సమీకరించే, తీవ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు రూపొందించే లష్కరే తోయిబా తీవ్రవాది అబ్దుల్ రహమాన్ మక్కిని భద్రతా మండలిలోని ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా ఆంక్షల కమిటీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. గతేడాది జూన్, నవంబరు మధ్యలో లష్కరే, జైషే మహ్మద్ నేతలు ఐదుగురిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని భారత్, అమెరికా నుండి ప్రతిపాదనలు రాగా చైనా అడ్డగించింది. ఆ ఐదుగురిలో ఒకరే ఈ మక్కి. కాగా చైనా వైఖరిలో ఇప్పుడు మార్పు ఎందుకు వచ్చిందనే అంశంపై అధికారులు వ్యాఖ్యానించలేదు.

భారత్‌లోనూ బ్రెజిల్ పరిణామాలు

(మొదటిపేజీ తరువాయి)

భారతదేశంలోనూ ఇదే తరహా పరిణామాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. బ్రెజిల్‌లో పర్యావరణ ప్రమాదాన్ని పట్టించుకోకుండా అమెజాన్ అడవుల్లో సోయాబీన్ కమతాలను భూస్వాములు, కార్పొరేట్లకు కట్టబెట్టారనీ, దానికి తోడు ఆ అడవుల్లోని ఖనిజ సంపదకోసం మైనింగ్ ముఠాలు సిద్ధమయ్యాయనీ, దానికి అవసరమైన అనుమతులను బోల్సనారో ఇచ్చారని గుర్తుచేశారు. చర్చి పేరుతో ప్రజల్లో విభజన తెచ్చే ప్రయత్నం బోల్సనారో చేశారని చెప్పారు. ఇప్పుడు లూలాకు వ్యతిరేకంగా జరిగిన దాడులకు ఆర్థిక సహకారం అందించింది వారేననే ప్రాథమిక నిర్ధారణ ఉన్నదనీ చెప్పారు. భారతదేశం-బ్రెజిల్ ఘటనలు, అమలవుతున్న విధానాలకు భావసారూప్యత ఉన్నదని చెప్పారు. భారతదేశంలోనూ అడవులను అదానీ, అంబానీలకు కట్టబెట్టారనీ, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారనీ, రిటైర్డ్ సైనికాధికారులను ప్రభుత్వంలో నియమించుకుంటున్నారనీ, అగ్నిపథ్ పేరుతో సైన్యాన్ని తమ కనుసన్నల్లో ఉంచుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని విశ్లేషించారు. బ్రెజిల్‌లో గతంలో లూలా నేతృత్వంలోని ప్రభుత్వం అనేక సమస్యలు పరిష్కరించి, ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించిందని చెప్పారు. బోల్సనారో దేశాధ్యక్షుడు అయ్యాక ఆ విధానాలను కాదని, పూర్తిగా అమెరికా కనుసన్నల్లో పనిచేశారన్నారు. కోవిడ్ టైంలో అమెరికా తర్వాత ఎక్కువ మంది మరణించింది బ్రెజిల్‌లోనేనని తెలిపారు. వైద్యరంగంలో బోల్సనారో ఎలా విఫలమయ్యారో ఇదే నిదర్శనమన్నారు. ప్రపంచ ఆర్థిక మాంద్యం బ్రెజిల్‌ను వెనక్కి నెట్టిందనీ, బోల్సనారోను కాదని అక్కడ ప్రజలు తిరిగి లూలాకు పట్టం కట్టారని వివరించారు. బోల్సనారోకు ట్రంప్‌కు భావసారూప్యం ఉందనీ, ఇద్దరూ ఉదారవాద ఆర్థిక విధానాలతో తిరోగమన, నియంతృత్వ భావాలు కలిగిన వారేనని చెప్పారు. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా వీరి సరసన చేరారని అన్నారు. బ్రెజిల్‌లో దాడులకు ఆర్థిక వనరులు సమకూర్చిన వారినీ వదిలిపెట్టబోమని లూలా హెచ్చరించారని చెప్పారు. బ్రెజిల్ ఎన్నికల్లో సైన్యం జోక్యం చేసుకోవాలని బోల్సనారో మద్దతుదారులు అక్టోబర్ నుంచి అక్కడి కంటోన్మెంట్ ఏరియాల్లో ధర్నాలు చేస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని వివరించారు. కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

హైదరాబాద్‌లో వన్డే ధమాకా

(మొదటిపేజీ తరువాయి)

జరుగనున్న ఏడో వన్డే పోరు కానుంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భారత్, న్యూజిలాండ్ వన్డే మ్యాచ్‌కు ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హెచ్‌సీఏ అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. సుమారు 2500 మంది పోలీసులతో వన్డే మ్యాచ్‌కు భద్రత ఏర్పాటు చేశారు. వన్డే మ్యాచ్‌కు అందుబాటులో ఉన్న సుమారు 40 వేల టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుకావటంతో నేడు వన్డే పోరుకు స్టేడియం పూర్తిగా నిండనుంది.

రూ.12లక్షల కోట్లు అదృశ్యం!

(మొదటిపేజీ తరువాయి)

కోరుతాయి. దీనిని వాయిదాల్లో కట్టొచ్చు. రుణ పునర్వ్యవస్థీకరణ అనే అవకాశమూ ఇస్తుంది. అంటే మరికొంత రుణం ఇచ్చి...ఆ ఖాతాదారుడి వెసులుబాటు కల్పిస్తుంది. ఇలాంటి ఎన్నో మినహాయింపులు, అవకాశం ఇచ్చినా మనదేశంలో బడా కార్పొరేట్లు ఎగ్గొట్టిన బ్యాంకు రుణాలు రూ.12లక్షల కోట్లు దాటాయి. వీటిని చడీచప్పుడు లేకుండా 'రైట్ ఆఫ్' చేశారన్నది ప్రధాన ఆరోపణ. కేంద్రంలోని పాలకుల అండదండలు లేకుండా జరగదన్నది బహిరంగ రహస్యం.

మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 6.5శాతం

ఎన్‌పీఏలపై ఐఎంఎఫ్-2021 నివేదిక ఆసక్తికర విషయాల్ని వెల్లడించింది. మొత్తం రుణాల్లో ఎన్‌పీఏల వాటా అమెరికా, బ్రిటన్‌లో 1శాతం. కెనడాలో 0.4శాతం. దక్షిణ కొరియాలో 0.2శాతం. చైనాలో 1.7శాతం. భారత్ విషయానికొస్తే 6.5శాతంగా ఉంది. ఇది చాలా అసహజం, ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ దేశంలోనూ ఇంతపెద్ద మొత్తంలో ఎన్‌పీఏలు ఏర్పడటం లేదని చెబుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 9.4శాతానికి (డిసెంబర్ 29, 2022నాటికి) చేరుకుంది. యుపీఏ హయాంలో ఏటా రూ.50వేల కోట్లు లాభాలు చూసిన ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇప్పుడు ఏటా రూ.2లక్షల కోట్ల నష్టాల్ని చవిచూడాల్సి వస్తోంది. వేల కోట్లు, లక్షల కోట్లు ఎన్‌పీఏలుగా మారటంపై బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇంతపెద్ద మొత్తం ఎక్కడి పోతుందన్నది ప్రజలకు తెలియటం లేదని, 'రైట్ ఆఫ్' ప్రక్రియ అత్యంత రహస్యంగా ముగుస్తోందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి.

ఇన్ఫెక్షన్ వల్లే బాలింతల మృతి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో దారుణాలపై ఉన్నతస్థాయి కమిటీ వేయాలి : టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ -హైదరాబాద్

శస్త్ర చికిత్సకు ఉపయోగించే కిట్లకు స్టెఫలో కొకస్ బ్యాక్టీరియా వ్యాపించడం వల్లే ఇటీవల మలక్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు బాలింతల మృతి చెందినట్టు విచారణ కమిటీ ప్రాథమిక నివేదికలో నిగ్గు తేలడం బీఆర్ఎస్ ప్రభుత్వ అధ్వాన్న పనితీరుకు నిదర్శనమని టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విమర్శించారు. అదే రోజు మరో 18 మందికి డెలివరీ అయ్యాక ఇన్ఫెక్షన్ సోకడంతో వారిని మెరుగైన చికిత్స కోసం వైద్యులు నిమ్స్‌కు తరలించారనీ, ఇందులో ఇద్దరు మహిళల కిడ్నీలకు ఇన్ఫెక్షన్ సోకి దయాలిసిస్ జరుగుతున్నదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆసుపత్రిలో నలుగురు బాలింతలు, పేట్ల బురుజు ఆసుపత్రిలో మరో మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సందర్భంగా ఇలాంటి ఇన్ఫెక్షన్ కారణంగా దుర్మరణం చెందినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం దారుణమన్నారు. బాధిత కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం అందజేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వాన్ని వీడి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేందుకు వెంటనే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లలో అత్యాధునిక పరికరాలను, మెరుగైన వసతులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు.

నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఇటు సీఎంలు, అటు జాతీయస్థాయి నేతలు రానున్న దృష్ట్యా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 5,200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నారు. మంగళవారం నుంచే ప్రధాన కూడళ్ళు, ముఖ్య రహదారుల వెంట పోలీసులు మోహరించారు. సభా వేదికను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అనుమతి ఉన్న నాయకులు మినహా ఎవరినీ సభా వేదిక మీదకు ఎక్కకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావుతో పాటు స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు, మంత్రి మల్లారెడ్డి, లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధు, కౌశిక్‌రెడ్డి తదితరులు తుది ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. మరోవైపు సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, మధుసూదన్ తదితరులు మంత్రులతో కలిసి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

5,200 మందితో బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు..

మంగళవారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ విష్ణు ఎస్ వారియర్ ప్రకటించారు. అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్‌ఖాసీం, చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్, డీఐజీలు రమేష్‌నాయుడు, చౌహాన్, ఖమ్మం సీపీ, మహబూబాబాద్, కొత్తగూడెం ఎస్పీలు, పది మంది అడిషనల్ ఎస్పీలు, ఏసీపీలు 39, సీపీఐలు, ఆర్ఐలు 139, ఎస్ఐలు 409 మంది ఇలా మొత్తం 5,200 మంది పోలీసులతో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. నగరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వచ్చే వాహనాలను కోదాడ మీదుగా విజయవాడ హైవేకు మళ్లిస్తున్నారు. వరంగల్ నుంచి వచ్చే వాహనాలను వరంగల్ ఎక్స్‌రోడ్ మీదుగా కోదాడ మార్గంలో తరలిస్తున్నారు. అలాగే వాహనాల పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చారు. సుమారు 400 ఎకరాలను పార్కింగ్ కోసం కేటాయించారు. ఏరియాల వారీగా నంబర్లు ఇచ్చారు. మీడియా పాస్‌ల బాధ్యతను మీడియా కన్వీనింగ్ కమిటీకి అప్పగించడంతో పాస్‌ల కోసం తంటాలు పడాల్సి వచ్చింది. అయినా పాస్‌లు సక్రమంగా అందకపోవడంతో పలువురు స్థానిక మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా నిరసన వ్యక్తం చేశారు.

మధ్యప్రదేశ్‌లో ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు

- ఫిబ్రవరి 26న భారీ నిరసన ప్రదర్శన !

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ తీరుపై వివిధ వర్గాలు ఆందోళనకు దిగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో, పదోన్నతుల్లో, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలుజేస్తామని 2016లో సీఎం శివరాజ్ సింగ్ ప్రజలకు వాగ్దానం చేశారు. గత ఆరేండ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్నా... వాగ్దానాన్ని నిలబెట్టుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఈ అంశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తమకు ఇచ్చిన వాగ్దానాన్ని బీజేపీ నెరవేర్చలేదని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'ఏజేజేఏకేస్' ఫిబ్రవరి 26న రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది.

'ఏజేజేఏకేస్' ప్రధాన కార్యదర్శి సూర్యవంశి మాట్లాడుతూ, "లక్షలాది మంది ప్రజలు హాజరైన సభలో బహిరంగంగా సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ రిజర్వేషన్ల అమలుపై వాగ్దానం చేశారు. అన్ని రకాల నియామకాల్లో అమలుజేస్తామన్నారు. పాలనా విభాగం సైతం విధివిధానాలు సిద్ధం చేసింది. అయినా ఆరేండ్లుగా అమలు జేయకుండా అధికార బీజేపీ కాలయాపన చేస్తూ వస్తోంది. ఆరోగ్యం, ఆర్థికం, కోఆపరేటివ్, జిల్లా కోర్టులు, మెడికల్ కాలేజీలు..ఇలా అన్నిచోట్లా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ ఖాళీల్ని భర్తీ చేస్తోంది. రిజర్వేషన్లు లేకుండా ఖాళీలను నింపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను బీజేపీ సర్కార్ కాలరాస్తోంది" అని అన్నారు. తమ డిమాండ్లపై జనవరి 29లోగా ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే, ఫిబ్రవరి 26న భోపాల్‌లో ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనకు దిగుతారని మీడియాకు వెల్లడించారు.

కేటీఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఐటీ శాఖకు చెందిన అఫిషియల్ ట్విట్టర్ అకౌంట్ 22వ స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ శాఖ మంత్రిగా ఆ రంగం పురోభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్...సోషల్ మీడియాలోనూ చాలా చురుగ్గా ఉంటారు.

రెండు కోట్ల ఉద్యోగాల జాడెక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

సమాన విద్యా ఉపాధి అవకాశాల కోసం భగత్‌సింగ్ తన జీవితాన్ని బలిదానం చేశారని గుర్తుచేశారు. నేటి పాలకులు వాటిని తుంగలో తొక్కి కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగాల కల్పించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ, యూటీఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ చంద్ర నాయక్,సేవ్య నాయక్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రతి నెలా విద్యుత్ చార్జీల పెంపు

(మొదటిపేజీ తరువాయి)

భారాలు వేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈఆర్‌సీకి ప్రతిపాదిస్తున్నాయి. డిస్కంల ప్రతిపాదనపై ఈఆర్‌సీ బహిరంగ విచారణ నిర్వహించి ట్రూఅప్ భారం వేయాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకుంటుంది. ఈ ట్రూప్ చార్జీలు ప్రజలపై మోపేందుకు విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)ని సంప్రదించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది. దీంతో ఇక నుంచి ప్రతి నెల వినియోగదారులకు తెలియకుండానే భారాలు పడనున్నాయి.

ఇక్కడా అవే మార్గదర్శకాలను పాటించండి



న్యూఢిల్లీ : యూరప్‌లో అనుసరించే మార్గదర్శకాలను భారత్‌లో ఎందుకు పాటించటం లేదని సుప్రీంకోర్టు గూగుల్‌ను మంగళవారం ప్రశ్నించింది. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఉచితంగా యాప్‌లను ఇన్‌స్టాల్ చేసేందుకు యూరప్‌లో పాటించే మార్గదర్శకాలను భారత్‌లోనూ పాటిస్తారా అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ జె.బి. పార్థివాలాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై ప్రతిస్పందనను తదుపరి విచారణలో తెలపాలని గూగుల్‌ను ఆదేశించింది. ఎన్‌సీఎల్ఏటీ నిర్ణయంపై ధర్మాసనం కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ.. విచారణను బుధవారానికి వాయిదా వేసింది. అన్యాయమైన, పోటీకి విరుద్ధమైన పద్ధతులను అవలంభిస్తున్న గూగుల్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రూ. 1,338 కోట్ల జరిమానా విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో గూగుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2016లో ఆండ్రాయిడ్ ఫోన్‌లలో యాప్‌లను ఉచితంగా ఇన్‌స్టాల్ చేసే గూగుల్ చర్య అన్యాయమని ఈయూ కమిషన్ గుర్తించిందనీ, అనంతరం ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలో సూచించిందని సీసీఐ సుప్రీంకోర్టుకి తెలిపింది. అయితే భారత్‌లో మాత్రం మునుపటి మార్గదర్శకాలను కొనసాగిస్తున్నదనీ, కమిషన్ సూచించిన ఆదేశాలకు కట్టుబడేందుకు సుముఖత చూపలేదని సీసీఐ పేర్కొంది.

బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు నగరానికి చేరుకున్న సీఎంలు

- పినరయ్ విజయన్, కేజ్రీవాల్, భగవంత్ సింగ్ మాన్ రాక
- అఖిలేశ్, డి రాజా కూడా



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైదరాబాద్‌కు విచ్చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్‌తోపాటు యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ సింగ్ యాదవ్ ఉన్నారు. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రిలోపు వీరంతా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆయా రాష్ట్ర మంత్రులు వీరికి స్వాగతం పలికారు. పినరయ్ విజయన్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, బేగంపేట ఎయిర్‌పోర్టులో అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌సింగ మాన్‌కు హోంమంత్రి మహమూద్ అలీ, అఖిలేశ్ సింగ్ యాదవ్‌కు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఉన్నారు. బుధవారం ఖమ్మం నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను పినరయ్ విజయన్, అరవింద్ కేజ్రీవాల్ తో కలిసి సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. కాగా సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా కూడా ఖమ్మం సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ చేరుకున్నారు. వీరందరికి నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో బస ఏర్పాటు చేశారు. భద్రతా కారణాల రీత్యా ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కూడా బీఆర్ఎస్ సభలో పాల్గొంటారు. అలాగే జాతీయ రైతు సంఘాల నాయకులు, రాష్ట్ర మంత్రులు సైతం రానున్నారు.

జీ 20 దేశాల సమావేశాలకు గట్టి భద్రత

- కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష



నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

జనవరి 28 నుంచి జూన్ 17 వరకు జరగనున్న జీ 20 దేశాల వర్కింగ్ గ్రూపు సమావేశాలను విజయవంతంగా నిర్వహించడానికి సమన్వయంతో పని చేయాలని జీ 20 సెక్యూరిటీ కో ఆర్డినేషన్ కమిటీలో నిర్ణయించారు. రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అధ్యక్షతన డీజీపీ కార్యాలయంలో జీ 20 సెక్యూరిటీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సీనియర్ ఐపీఎస్ అధికారులతో పాటు ఏయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా , రీజినల్ పాస్ పోర్టు అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్ఆర్ డీఎఫ్,సీఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ తదితర భద్రతా సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రపంచంలో మూడింట రెండొ వంతు జనాభాను కవర్ చేయడంతో పాటు ప్రపంచంలోని 85 శాతం జీడీపీ , 75 శాతం గ్లోబల్ వాణిజ్యాన్ని శాసించే 29 దేశాలు సభ్యులుగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మక జీ 20 దేశాల అధినేతలు పాల్గొనే ఈ సమావేశం హైదరాబాద్‌లో సైతం జరగడం తమకు అత్యంత ప్రాధాన్యతను కలిగించిందని అన్నారు. ప్రధాని మోడీ అధ్య క్షతన సెప్టెంబర్‌లో జరగనున్న ఈ సమావేశానికి భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చేయడం తమకు ఛాలెంజ్ వంటిదని అన్నారు. ఈ అత్యున్నత సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాలలో 215 వర్కింగ్ గ్రూపు సమావేశాలు నిర్వహిస్తున్నామని డీజీపీ తెలిపారు. దీనిలో భాగంగా ఆరు సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్నాయని ఆయన వివరించారు. జనవరి 28న తొలి సమావేశం జరగనున్నదనీ , మార్చి ఆరు , ఏడు , ఏప్రిల్ 26,27,28 తేదీలు, జూన్ 7, 8,9, 15,16,17 తేదీలలో వివిధ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యాన వర్కింగ్ గ్రూపు సమావేశాలు జరుగనున్నాయని ఆయన తెలిపారు. ఈ సమవేశాలకు మంత్రులు, , కార్యదర్శులు, జాయింట్ సెక్రెటరీలు, క్షేత్ర స్థాయి నుంచి మొదలుకుని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరవుతారని డీజీపీ వివరించారు. ఈ సమావేశాలు ఎలాంటి భద్రతా లోపాలు లేకుండా సజావుగా నిర్వహించడానికి వివిధ భద్రతా విభాగాల మధ్య సమన్వయం అవసరమని అన్నారు. ముఖ్యంగా ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రముఖులు నగరంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను కూడా సందర్శించే అవకాశాలు ఉన్నాయని, వాటి వద్ద కూడా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉన్నదని డీజీపీ పేర్కొన్నారు. ఈ విషయంలో అంతర్గత వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులు మొదలుకుని ఇతరుల వరకు వారికిచ్చిన గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆ తర్వాతే లోనికి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా ఏయిర్‌పోర్టులు, హోటళ్లు, సమావేశాలు జరిగే ప్రాంతాలవద్ద ప్రతినిధులకు ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని నగర పోలీసు కమిషనర్, సైబరాబాద్ సీపీలను డీజీపీ ఆదేశించారు. సెక్యూరిటీ సమన్వయం కోసం ఏయిర్ పోర్టుతో పాటు, నగరంలో ప్రత్యేకంగా మూడు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీజీలు,అభిలాషబిస్త్, సంజయ్‌కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ్‌కుమార్, నాగిరెడ్డి, సైబరాబాద్ సీపీ స్టీఫెన్‌రవీంద్ర, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్ల మాన్, డీఐజీ తప్సిల్ ఇక్బాల్, ట్రాఫిక్ అదనపు సీపీ సుధీర్‌బాబు, కేంద్ర హోంశాఖ ఎ స్ఐబీ డీడీ సంబల్ దేవవ్, రాజీవ్ గాంధీ ఏయిర్ పోర్టు సీఎస్ఓ భరత్ కందర్, డీప్యూటీ పాస్‌పోర్టు అధికారి ఇదు భూషన్, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి దామోదర్ సింగ్, సీఐఎస్ఎఫ్ అధికారి సింగన రాయ్, ఎన్ఎస్‌జీ అధికారి కల్నల్ ఆలోక్ బీస్త, తదితర అధికారులు పాల్గొన్నారు.

మార్కండేయ ప్రాజెక్టుకు తట్టెడు మట్టి ఎత్తలేదు : మాజీ మంత్రి నాగం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాగర్‌కర్నూల్ జిల్లాలోని మార్కండేయ ప్రాజెక్టును నిర్మిస్తామంటూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని టీపీసీసీ సీనియర్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసం తట్టెడు మట్టిని ఎత్తలేదని చెప్పారు. ఆ ప్రాజెక్టు భూ నిర్వాసితులు పరిహారమివ్వాలంటూ కోరితే వారిపై దాడులకు పాల్పడ్డారని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నాయకులు సంపత్‌కుమార్, మల్లు రవి, జగన్ నాయక్,చామల కిరణ్ కుమార్‌రెడి, మెట్టు సాయి కుమార్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే మార్కండేయ ప్రాజెక్ట్ హామీ ఇచ్చారని చెప్పారు. ఆ ప్రాజెక్టు సందర్శనకు వెళితే తమను అడ్డుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడిచేసి గొంతుపై కాలుపెట్టి చంపే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ కార్యకర్తలపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారు. తిరిగి మాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.

హైదరాబాద్‌లో మహా ధర్నా

డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులకు మరోసారి వినతిపత్రాల సమర్పణ

- మల్లికార్జున్‌పై పెట్టిన బూటకపు కేసును ఉపసంహరించాలి
- దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి
- 23న భావస్వేచ్ఛ ప్రకటన పరిరక్షణ ఆందోళనల్లో భాగస్వాములవుతాం : యుఎస్పీసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో కార్యాచరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మతోన్మాద మూకల దాడికి గురైన నిజామాబాద్ కోటగిరి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్ కు న్యాయం చేయాలనే డిమాండ్‌తో హైదరాబాద్ మహా ధర్నా నిర్వహించనున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) తెలిపింది. మల్లికార్జున్‌పై దాడిని ఖండిస్తూ యుయస్పీసి స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం సోమయ్య, యు పోచయ్య, సయ్యద్ షౌకత్ అలీ, ఎస్ యాదగిరి, దూడ రాజనర్సుబాబు, ఎస్ హరికిషన్, బి కొండయ్య అధ్యక్ష వర్గంగా సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్ -న్యూడెమొక్రసీ), సీపీఐ (ఎంఎల్ - ప్రజాపంథా) నాయకులతో పాటు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇదివరకే మల్లికార్జున్‌పై పెట్టిన బూటకపు కేసులను ఉపసంహరించాలనీ, దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని డీజీపీతో పాటు సంబంధిత పోలీస్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, మరో సారి కలిసి ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. అదే విధంగా భావస్వేచ్ఛ ప్రకటనా పరిరక్షణ కోసం ఏర్పడిన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 23న చేపట్టనున్న ఆందోళనల్లో భాగ స్వాములు కానున్నట్టు యుఎస్పీసీ నాయ కులు వెల్లడించారు.

ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠాలు బోధించే వాతావరణం కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీస్తున్న అరాచక శక్తులను నిలువరించేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో మల్లికార్జున్‌ను వ్యక్తిగతంగానూ, కులం పేరుతో అవమానించారని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. మొత్తం ఘటనను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు వత్తాసు పలకడం పట్ల విచారం వెలిబుచ్చింది. ఘటన జరిగి 15 రోజులు గడుస్తున్నా నిందితులను ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యవాదులు, సామాజికవాదులు

సీపీఐ(ఎం) మీ వెంట...డీజీ నర్సింహారావు

వృత్తి పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు చేసే ఉద్యమాలకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు తెలిపారు. మూకల దాడిని ఎదురొడ్డి బోధన చేస్తున్న మల్లికార్జున్‌కు అభినందనలు తెలిపారు. ఉపాధ్యా యుల పోరాటంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో పాటు ప్రజలను భాగస్వాములను చేయాలని సూచిం చారు. న్యాయపోరాటం ఏ విధంగా చేయాలనే దానిపై ఆలోచించాలని కోరారు.

ఇలాంటివి అడ్డుకోకపోతే పౌరులకు రాజ్యాంగ స్వేచ్ఛ లేకుండా పోయే ప్రమాద ముందని హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచకశక్తు లను నిర్దాక్షిణ్యంగా అణచివేయా లని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ సంఘా లు, సామాజిక పౌర సంఘాలు, కార్మిక సంఘాలు కలిసి నింది తులను శిక్షించేవరకు ఐక్యంగా ఉద్యమించాలని సమావేశంలో నిర్ణయించారు.

పోలీసుల సమక్షంలో దాడి చేశారు....మల్లికార్జున్

గణేష్ చందా అడిగిన వారికి తాను ఇవ్వలేనని చెప్పడంతో ద్వేషం పెంచుకుని దాడి చేశారని బాధితుడు మల్లికార్జున్ తెలిపారు. తాను పాఠ్యాంశంలో ఉన్న భాగ్యోదయంలో భాగ్యరెడ్డి వర్మకు సంబంధించిన పాఠాన్ని పిల్లలకు బోధించాననీ, అందులో ఉన్న అంశాల మేరకు తాను మూఢ నమ్మకాలపై భాగ్యరెడ్డి వర్మ చేసిన పనులను వివరించానని తెలిపారు. దానితో తనపై మరింత కోపాన్ని పెంచుకుని ఈ నెల మొదట్లో తనపై పాఠశాల ఆవరణలోనే దాడికి తెగబడ్డారని చెప్పారు. అక్కడ్నుంచి బలవంతంగా దేవాలయానికి తీసుకెళ్లి, భజన చేయించి, బొట్టు పెట్టించి క్షమాపణ చెప్పించుకున్నారని తెలిపారు. కులం పేరుతో దూషిస్తూ, మతం మారుతారంటూ దుర్భాషలాడారని తెలిపారు.

మనువాదాన్ని తరిమికొట్టాలి...అలుగుబెల్లి నర్సిరెడ్డి



బడిలోకి వచ్చిన మన వాదాన్ని తరిమికొట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. మల్లికార్జున్‌పై దాడి ఒక ఉపాధ్యాయుని పైనే దాడి కాదనీ, అది పాఠంపై, విద్యాసంస్థపై దాడి అని తెలిపారు. ఈ దాడిపై మౌనంగా ఉంటే మరిన్ని దాడులు జరిగే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ ఘటనను కోర్టు సుమోటోగా తీసుకో తగిన కేసుగా అభిప్రాయపడ్డారు. విద్యాలయాలను మత కేంద్రాలుగా మారుస్తున్న వారిపై సైద్ధాంతికంగా పోరాటం చేయాలని సూచించారు. పాఠశాలల్లో మత ప్రచారం చేయడం తగదని స్పష్టం చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున్‌కు సహకారంగా, ఉపాధ్యాయ ఉద్యమంలో తానుంటానని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్-న్యూడెమొక్రసీ) రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్- న్యూడెమొక్రసీ) కార్యదర్శివర్గ సభ్యులు జె.వి.చలపతిరావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ (సీఐటీయూ), కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, వీక్షణం వేణుగోపాల్, ప్రొఫెసర్ కాశీం, వినయబాబు, కోల జనార్దన్ (స్వేచ్ఛ జేఏసీ), రమేష్ (విజ్ఞాన దర్శిని), కోయ వెంకటేశ్వరరావు (జన విజ్ఞాన వేదిక), టి సాగర్ (రైతు సంఘం), ఝాన్సీ (పీఓడబ్ల్యు), హన్మేష్ (ఐఎఫ్ టియు), జి అనురాధ (ఐఎఫ్ టియు), అభినవ్(కెవన్ పిఎస్),ఎం శ్రీనివాస్, కె.సజయ, దేవి, జి ఝాన్సీ, పరుశరాం, బి సాంబశివరావు, అల్లూరి విజయ్, అంబటి నాగయ్య, బి శివరాజ్, బొంగు ప్రసాద్ గౌడ్, జి అశోక్, టి లక్ష్మారెడ్డి, ఎం వినోద్ కుమార్, కస్తూరి ప్రభాకర్, సిఎం రావు, యు.వెంకట స్వామి, పి వెంకటయ్య, యుయస్పీసి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, ఎం.రవీందర్, టి లింగారెడ్డి, ఎస్.మహేష్, ఎస్.దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ తరహాలో హాస్టల్ సిబ్బందికి జీవో 60 వర్తింపచేయాలి



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ హాస్టల్ సిబ్బందికి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవో 60 వర్తింప చెయ్యకపోవడం, 24 గంటలు హాస్టల్లో ఉండి పని చెయ్యలని ఒత్తిడి చేస్తుండటంతో వారు తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకే అవరణం, ఒకే రకమైన పని చేస్తున్న సిబ్బందికి వేర్వేరు జీతాలు, వేర్వేరు జీవోలు అమలు చేయడం చాలా దుర్మార్గం. కాబట్టి జీవో 60 తక్షణమే అమలు చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం ఆ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్, నాయకులు సంతోష, సుజాత,రజిత,సునీత, శరోజన,లావణ్య,వందన తదితరుల నేతృత్వంలో సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె. వెంకటేష్ "మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర మోడల్ స్కూల్, హాస్టల్స్‌లో బోధనేతర సిబ్బంది అతి తక్కువ వేతనాలతో గత తొమ్మిదేండ్లుగా పని చేస్తున్నారు. ఇదే హాస్టల్ అవరణలో స్కూల్ నాన్ టీచింగ్‌కి తెలంగాణ ప్రభుత్వ జీవో 60 అమలు చేస్తున్నారు. కానీ హాస్టల్ వారికి అమలు చేయకపోవటం అన్యాయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ 2022 నవంబర్ 27న జీవో నెంబర్ 117 ప్రకారం వేతనాలు ఇస్తున్నట్టు తెలిపింది. దీనిపై అన్ని హాస్టల్ ప్రిన్సిపల్, జిల్లా విద్యా శాఖ అధికారులకు ప్రొసీడింగ్స్ ఆర్డర్స్ కూడా జారీ చేశారు. వీటిని కొన్ని జిల్లాలో అమలు చేస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో అమలు చేయడం లేదు. వీరికి ఎరియర్స్ కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదు. సర్వ శిక్ష అభియాన్ పథకంలో ఉద్యోగులకు వర్తించే ప్రతి జీవో, సర్క్యులర్ వీరికి అమలు చేయాలి. కేజీబీవీల్లో అమలు చేస్తున్న జాబ్ చార్ట్, సెలవులు అమలు చేయాలని ..." డిమాండ్ చేశారు. "మోడల్ స్కూల్ తరహాలో జీవో 60 హాస్టల్ వారికి కేర్ టేకర్‌లకు రూ.22,750, ఏఎన్ఎంలకు రూ. 19,500, వాచ్మెన్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, స్కేవెంజర్‌లకి రూ.15,600 ఇవ్వాలి. జాబ్ చార్ట్ ఇవ్వాలి. 24 గంటల పని విధానం రద్దు చేయాలి. జీవో నెంబర్ 117 ఎరియార్స్ వెంటనే ఇవ్వాలి. హాస్టల్ బడ్జెట్‌తో సంబంధం లేకుండా జీతాలు ఆన్లైన్ బ్యాంక్ అకౌంట్ జమ చేయాలి. కామారెడ్డి జిల్లాలో 2020 ఏప్రిల్ నుంచి 2012 జనవరి వరకు 10 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి. కేజీబీవీ ఎస్ఓలనులను తొలగించి కేర్ టేకర్స్ని వార్డెన్లుగా నియమించాలి. ఏఎన్ఎంలకు ప్రభుత్వ స్టాఫ్ నర్సుల రిక్రూట్‌మెంట్ జీవో 16 లో వెయిటేజీ ఇవ్వాలి. హాస్టల్ సిబ్బందికి ఫర్నిచర్, ఫోన్ సౌకర్యం కల్పించాలి. పిల్లలకి సరిపడినంతగా మందులు ఏఎన్ఎంలకు సరఫరా చేయాలని..."ఆయన కోరారు. లేకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాల సమయంలో చలో హైదరాబాద్ నిర్వహించి తమ సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

నేడు మక్కా మసీదులో ముకర్రమ్ జా భౌతికకాయం ఖననం

- చౌమల్లా ప్యాలెస్‌లో ప్రజల సందర్శనార్థం
- సీఎం కేసీఆర్ నివాళులు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎనిమిదో నిజాం నవాబు భర్కత్ అలీఖాన్ ముకర్రమ్ జా బహదూర్ భౌతికకాయాన్ని సీఎం కేసీఆర్ సందర్శించారు. ఆయన టర్కీలోని ఇస్తాంబుల్ శనివారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. మంగళవారం భౌతికకాయాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. చౌమహల్లా ప్యాలెస్‌లో నిజాం నవాబు భౌతికకాయాన్ని ఉంచారు. మంగళవారం సీఎం కేసీఆర్ నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీజీపీ అంజనీకుమార్ సైతం ముకర్రం ఝాకు నివాళులర్పించారు. ఇదిలా ఉండగా చివరి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ మనుమడు. ఆయన చివరి కోరిక మేరకు హైదరాబాద్‌లోని మక్కా మసీద్‌లో ఖననం చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్యాలెస్‌లో భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చూసేందుకు అనుమతిచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు ముకర్రమ్ జా అంతిమయాత్ర ప్రారంభమవుతుంది. మక్కా మసీదుకు చేరుకున్న తర్వాత నిజాం సమాధుల పక్కనే ముకర్రమ్ జా భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు. ఉస్మాన్ అలీ ఖాన్ కుమారుడు ఆజాం ఝా, టర్కీ చివరి సుల్తాన్ అబ్దుల్ మజీద్-2 కుమార్తె దురు షెహవర్ దంపతులకు 1933 అక్టోబర్ 6న ముకర్రం ఝా జన్మించారు. 1971 వరకు అధికారికంగా హైదరాబాద్ యువరాజుగా కొనసాగారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలను ప్రతిఘటించాలి : సీపీఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్యూబాపై అమెరికా యొక్క ఆంక్షలు, చట్టవిరుద్ధమైన, అమానవీయ దిగ్బంధనాన్ని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్. బోస్, ఈటీ. నరసింహలు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరగనున్న క్యూబా సంఘీభావ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న విప్లవ యోధుడు చేగువేరా కూతురు డా.ఆలైద గువేరా, మనువరాలు ప్రో. ఎస్టిఫీనా గువేరాల స్వాగత కటౌట్లను హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద వి.ఎస్. బోస్, ఈ.టి.నరసింహలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.ఎస్. బోస్ మాట్లాడుతూ అమెరికా క్యూబాకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం, అంతర్గత విధ్వంసం సృష్టించడం దారుణమని విమర్శించారు. నరసింహ మాట్లాడుతూ సామ్యవాద, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు, రాజకీయ పార్టీలు ఏకమై ఈ నెల 22న హైదరాబాద్, రవీంద్రభారతిలో క్యూబా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగింపు

- 2024 జూన్ వరకు పొడిగింపు..బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం



న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ అధ్యక్షునిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బిహార్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆయన నేతృత్వంలో పార్టీ బలపడినట్లు పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షుడు నడ్డా నేతృత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోగలమనే ధీమాను వ్యక్తం చేసింది. బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ అధ్యక్షునిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించినట్లు తెలిపారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు పార్టీ జాతీయ అధ్యక్షునిగా నడ్డా కొనసాగుతారని చెప్పారు.

బీమా డబ్బుల కోసం సజీవ దహనం

డ్రైవర్‌ను హత్య చేసిన ధర్మా నాయక్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలం వెంకటాపురంలో వ్యక్తి సజీవ దహనం కేసులో అనూహ్య మలుపు చోటు చేసుకుంది. సెక్రటేరియట్ ఉద్యోగి ధర్మా నాయక్ తన డ్రైవర్‌ను హత్య చేసినట్లు తేలింది. బీమా డబ్బుల కోసమే ధర్మ ఈ నాటకం ఆడినట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ నెల 9వ తేదీన జిల్లాలోని టేక్మాల్ మండలం వెంకటాపురం వద్ద కారులో ఓ వ్యక్తి సజీవదహనం అయ్యాడు. మొదటగా ఈ ప్రమాదంలో మతి చెందింది బీమ్లా తండాకు చెందిన ధర్మగా పోలీసుల దర్యాప్తులో తేలింది. హైదరాబాద్ సెక్రటేరియేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా ఆయన పని చేస్తున్నారు. ధర్మ భార్య నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాద స్థలంలో పెట్రోల్ డబ్బా దొరకడంతో పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకున్నారు. తన డ్రైవర్‌ను చంపేసి.. తాను చనిపోయినట్లు నిరూపించుకుని బీమా డబ్బులు పొందాలని తనను తాను చంపుకున్నట్లు పరిసరాలను సృష్టించుకున్నాడు. కాగా.. ధర్మ సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా తను ఇంకా బతికే ఉన్నాడని భావించి ఆ దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. ధర్మ గోవాలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని హైదరాబాద్ తీసుకొచ్చారు. ధర్మను విచారించగా అసలు విషయం బయటపెట్టాడు. అప్పులు చేసి బెట్టింగ్‌లు ఆడే అలవాటు ఉన్న ధర్మ.. బీమా సొమ్ము కోసం ఈ అఘాత్యానికి పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది. బీమా డబ్బులు వస్తే అప్పులు తీర్చొచ్చని భావించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ధర్మను బుధవారం కోర్టులో హాజరు పర్చనున్నారు.



కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి బెంగళూరులో జరుగుతున్న సీఐటీయూ కాన్ఫరెన్స్‌కు బయలుదేరిన తెలంగాణ ప్రతినిధులు

బిజినెస్

అధిక అద్దెలతో ద్రవ్యోల్బణ ముప్పు



ముంబయి : భారత్‌లోని పెద్ద నగరాల్లో పెరుగుతున్న ఇండ్ల ధరలు, అధిక అద్దెల వల్ల ద్రవ్యోల్బణ ముప్పు పొంచి ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వినియోగదారుల ద్రవ్యోల్బణ సూచీ (సీపీఐ) పెరుగుదల గరిష్ట స్థాయికి చేరిన నేపథ్యంలో హెచ్చు అద్దెలు ఆర్బీఐకి కొత్త సవాల్‌గా మారనున్నాయని హెచ్చరిస్తున్నారు. గృహ అద్దెలు, దాని అనుబంధ ఖర్చులు మొత్తం ద్రవ్యోల్బణంలో 10.07 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఈ ద్రవ్యోల్బణం మూడు సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరువలో ఉంది. గత రెండేండ్లుగా పెరిగిన ఆహార ధరలతో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో గృహ అద్దెలు మరింత ఒత్తిడిని పెంచుతున్నాయని.. దీన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని ఆర్బీఐ వ్యవహారాలు తెలిసిన ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. పట్టణ హౌసింగ్ ద్రవ్యోల్బణం డిసెంబర్ 2022లో సంవత్సరానికి 4.47 శాతానికి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇది 3.61 శాతంగా, 2020లో 3.21 శాతంగా నమోదయ్యాయి. "ప్రధాన ద్రవ్యోల్బణం స్థిరంగా కొనసాగుతోంది. కానీ.. గృహ ద్రవ్యోల్బణం పెరుగుదల మొత్తం ద్రవ్యోల్బణ దక్పథానికి హెచ్చు ప్రమాదాన్ని కలిగిస్తుంది" అని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థికవేత్త అదితి గుప్తా పేర్కొన్నారు.

నిర్వహణ వ్యయాలకు కోత

- 93% భారత సీఈఓల వెల్లడి



న్యూఢిల్లీ : ప్రపంచ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత్తి నేపథ్యంలో తమ కంపెనీల వ్యయాల తగ్గింపునపై దృష్టి పెట్టినట్లు 93 శాతం మంది భారత కంపెనీల సీఈఓలు అభిప్రాయ పడ్డారు. తాము నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవాలని యోచిస్తున్నామని కన్సల్టెన్సీ సంస్థ పీడబ్ల్యూసీ నిర్వహించిన వార్షిక గ్లోబల్ సీఈఓ సర్వేలో తెలిపారు. ప్రతీ పది మంది సీఈఓ లలో నలుగురు తమ కంపెనీలు ప్రస్తుత మార్గంలో కొనసాగితే 10 సంవత్సరాలలో ఆర్థికంగా లాభదాయకంగా ఉంటాయని ఆశించడం లేదని అభిప్రాయపడ్డారు. వచ్చే 12 నెలల్లో ప్రపంచ ఆర్థిక వద్ధి క్షీణిస్తుందని దాదాపు 78 శాతం మంది భారత సిఇఒలు, 73 శాతం ప్రపంచ సీఈఓ లు, 69 శాతం ఆసియా పసిఫిక్ కంపెనీల సీఈఓ లు అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాల భవిష్యత్తు వృద్ధిపై సందిగ్ధత నెలకొన్నప్పటికీ భారత వృద్ధి బాగానే ఉండొచ్చుని 57 శాతం మంది ఆశాభావం వ్యక్తం చేశారు.

సిడ్స్ ఫార్మ్‌కు రూ.8 కోట్ల నిధులు

SID'S FARM

హైదరాబాద్ : డైరెక్ట్ టు కన్స్యూమర్ డెయిరీ బ్రాండ్ సిడ్స్ ఫార్మ్ ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8 కోట్లు) నిధులు సమీకరించినట్లు తెలిపింది. బ్రిడ్జ్ రౌండ్‌లో తమ వినియోగదారులు, వారి రిఫరెల్స్ నుంచి ఈ మొత్తాన్ని పొందినట్లు మంగళవారం వెల్లడించింది. బ్రాండ్ యొక్క విశ్వసనీయత, అత్యున్నత నాణ్యత, సాటిలేని వినియోగదారుల అనుభవాలకు ప్రతీకగా ఇది నిలుస్తుందని సిడ్స్ ఫార్మ్ ఫౌండర్, ఎండి డాక్టర్ కిశోర్ ఇందుకూరి పేర్కొన్నారు. ఈ నిధులను నూతన ఉత్పత్తి అభివద్ధి, మౌలిక వసతుల ఆధునీకరణ, డిజిటల్ పరివర్తన అవసరాల కోసం వినియోగించనున్నామన్నారు.

రోజుకు 1600 ఉద్యోగాలు ఊస్ట్

న్యూఢిల్లీ : కొత్త ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ రోజు దాదాపుగా 1600 చొప్పున టెక్నలాజీ ఉద్యోగాలు ఊడాయని ఆన్‌లైన్ వేదిక లేఆఫ్స్.ఎఫ్‌వైఐ ఓ రిపోర్టులో వెల్లడించింది. భారత్ సహా అన్ని దేశాల్లో తొలి 15 రోజుల్లో 91 టెక్ కంపెనీలు దాదాపు 24.000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయని తెలిపింది. 2022లో 1000 కంపెనీలు తొలగించిన 1.5 లక్షల సిబ్బందితో పోల్చితే.. కొత్త ఏడాదిలో పరిస్థితి తీవ్రంగా ఉందని విశ్లేషించింది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చిత్తి, మాంద్యం వల్ల అన్ని దేశాల్లోను కోతలు నమోదయ్యాయని పేర్కొంది. మెటా, అమెజాన్, ట్విట్టర్, బెట్టర్.కమ్, అలీబాబా ఉద్యోగుల ఉద్వాసనలు పలికిన వాటిలో ఉన్నాయని తెలిపింది.

మార్సెల్లస్ నుంచి తొలి క్వాంట్ ఆధారిత ఫండ్

ముంబయి : పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ కంపెనీ మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వినూత్నమైన క్వాంట్ ఆధారిత ఫండ్ మార్సెల్లస్ మెరిటార్‌క్యును విడుదల చేసినట్లు ప్రకటించింది. దీన్ని రిటైల్ ఇన్వెస్టర్లకు రిస్క్ సర్దుబాటు చేసిన రాబడులను అందించేలా రూపకల్పన చేసినట్లు పేర్కొంది. కనీస పెట్టుబడి రూ.10 లక్షలుగా నిర్ణయించింది. దీనిలో పెద్ద, మధ్య, చిన్న తరహా 35-45 స్టాక్స్ ఉంటాయని.. ఈ ఫండ్‌ను నిఫ్టీ 500 టీఆర్ఐకు బెంచ్‌మార్క్ చేసినట్లు పేర్కొంది. తక్కువ ప్రతికూల రిస్క్‌తో అత్యుత్తమ రాబడిని అందించడానికి ఈ ఫండ్ దోహదం చేస్తుందని తెలిపింది.

కొత్త 5జీ గెలాక్సీ ఎ14 విడుదల



న్యూఢిల్లీ : సామ్‌సంగ్ తన 5జీ స్మార్ట్‌ఫోన్ విభాగాన్ని విస్తరించింది. కొత్తగా గెలాక్సీ ఎ14 5జీ, గెలాక్సీ ఎ23 5జీ ఫోన్లను ఆవిష్కరించింది. మిడ్ సెగ్మెంట్ రేంజ్‌లో ఆవిష్కరించిన ఎ14 ప్రారంభ ధరను రూ.16,499గా ప్రకటించింది. 6జీబీ, 128 జీబీ వేరియంట్ ధరను రూ.18,999గా పేర్కొంది. ఎ23 5జీ ప్రారంభ ధరను రూ.22,999గా నిర్ణయించింది. రెండు మోడళ్లు కూడా జనవరి 20 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభిస్తాయని తెలిపింది. రెండు ఫోన్లను 50ఎంపీ క్వాడ్ రేర్ కెమెరాతో ఆవిష్కరించింది.

రిపబ్లిక్ సేల్ ప్రారంభం

సామ్‌సంగ్ షాప్ యాప్, తమ స్టోర్లలో రిపబ్లిక్ సేల్‌ను ప్రారంభించినట్లు సామ్‌సంగ్ తెలిపింది. ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లపై 61 శాతం, టీవీలపై 56 శాతం, టాబ్లెట్లు, యాక్సెసరీస్‌పై 63 శాతం వరకు తగ్గింపును ఇస్తున్నట్లు తెలిపింది. ల్యాప్‌టాప్స్‌పై 10,000 వరకు క్యాష్ బ్యాక్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. కొత్త సామ్‌సంగ్ యాప్ వినియోగదారులకు రూ.6,500 వరకు వెల్కం బెనిఫిట్స్ తగ్గింపును ఇస్తున్నట్లు తెలిపింది.

నేటి నుంచి ఐసీఈఆర్‌పీ సదస్సు

ముంబయి : ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ అండ్ ఎగ్జిబిషన్ ఆన్ రీఇన్‌ఫోర్డ్స్ ప్లాస్టిక్ (ఐసీఈఆర్‌పీ)-2023 సదస్సు జనవరి 18న ప్రారంభం కానుంది. ముంబయిలో జరగనున్న ఈ కాన్ఫరెన్స్ జనవరి 20న ముగియనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో ఇండియన్ కాంపోజిట్ పరిశ్రమ వాటాదారులంతా ఒకే వేదిక పైకి వస్తారన్నారు. 2027 నాటికి భారత కాంపోజిట్ పరిశ్రమ 2.01 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.16వేల కోట్లు)లకు చేరనుందని అంచనా. రాబోయే ఐదేళ్లలో అంతర్జాతీయ సరాసరి వద్ధిని అధిగమించనుందని ఆ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అబూదాబీ నైట్ రైడర్స్‌తో ఖిలాడిక్స్ ఒప్పందం



హైదరాబాద్ : అబుదాబీ నైట్ రైడర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ ఖిలాడిక్స్ డాట్ కామ్ వెల్లడించింది. దీనిలో భాగంగా యూఏఈలో జరుగనున్న డీపీడబ్ల్యూ ఐఎల్‌టీ20 పోటీలకు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆ రైడర్ల బృందం సభ్యులకు తమ బ్రాండింగ్‌తో జెర్సీలను రూపొందించనున్నట్లు తెలిపింది. ఈ భాగస్వామ్యంతో అంతర్జాతీయంగా క్రికెట్ లీగ్‌తో ఖిలాడిక్స్ డాట్ కామ్ భాగస్వామ్యం ప్రారంభమయినట్లయ్యిందని పేర్కొంది.

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి



- అధికారులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పక్కగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి తన కార్యాలయంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియపై మంత్రి సమీక్షించారు. పూర్తి పారదర్శకతతోనూ, జవాబుదారీతనంతోనూ, లోపాలకు తావులేకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. మార్గదర్శకాలు, షెడ్యూల్‌కు సంబంధించి త్వరితగతిన తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకొవాలని చెప్పారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం అనుమతినిచ్చినందున ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా సజావుగా పూర్తయ్యేలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయ బదిలీలకు చర్యలు తీసుకుంటున్నందున ఇందుకోసం వినియోగించే సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పదోన్నతులు, బదిలీల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదనీ, ఈ ప్రక్రియకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాష్ట్ర స్థాయి అధికారులను ఆయా జిల్లాల్లో పర్యవేక్షలుగా నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పర్యటనలో ఐఎఫ్‌ఎస్ అధికారులు

- హరితహారం, అటవీ పునరుద్దరణ, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అధ్యయనం
- పచ్చదనం పెంపులో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని ప్రశంస

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడెమీ, డెహ్రాడూన్ లో శిక్షణలో ఉన్న 33 మంది (2021 బ్యాచ్) ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారులు తెలంగాణలో పర్యటించారు. జాతీయ ఫారెస్ట్ అకాడెమీలో రెండేళ్ల శిక్షణలో ఉన్న ఈ అధికారుల బందం క్షేత్ర పర్యటనలు, విజయవంతమైన అటవీ పద్దతులను అధ్యయనం చేయటంలో భాగంగా హైదరాబాద్, సిద్దిపేట, మేడ్చల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండు రోజుల పాటు పర్యటించారు. పర్యావరణ మార్పులను ఎదుర్కోవటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, అటవీ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని ట్రెయినీ ఐఎఫ్ఎస్‌ల బందం ప్రశంసించింది. కొత్త రాష్ట్రమైనా అడవుల నిర్వహణ, పచ్చదనం పెంపును ఒక ప్రాధాన్యతా పథకంగా అమలు చేస్తూ గొప్ప ఫలితాలు రాబట్టారని రాష్ట్ర అటవీ అధికారులను వారు మెచ్చుకొన్నారు. తెలంగాణలో చూసిన, నేర్చుకున్న అటవీ పద్దతులు తమ సర్వీసులో చాలా ఉపయోగపడతాయని ట్రెయినీ అధికారులు తెలిపారు.

నాయీబ్రహ్మణులకే తొలి టికెట్

- టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ-హైదరాబాద్

నాయీబ్రహ్మణులకే మొట్ట మొదటి అసెంబ్లీ టికెట్‌ను కేటాయిస్తామని టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వివిధ నాయీబ్రహ్మణ సంఘాల ప్రతినిధులు కాసాని కలిశారు. ఈసందర్భంగా మంగళ వాయిద్యాలతో కాసానిని ఘనంగా సన్మానించారు. తమకు తొలి టికెట్‌ను తమకు ఇస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు, కతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన సభకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎఎస్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా నాయీబ్రహ్మణులను అసెంబ్లీకి వెళ్లే అవకాశం ఇవ్వలేదన్నారు. మొట్టమొదటగా టీడీపీ అసెంబ్లీ సీటును కేటాయించడమే కాక 119 అసెంబ్లీ సీట్లలో మొట్టమొదటి సీటును వాని అభ్యర్థినే ప్రకటిస్తామన్నారు. గ్రామాలలో 12 కులాల వారు ఉంటారనీ, వీరిలో మొదటగా నాయీబ్రహ్మణులకు అసెంబ్లీ సీటును ఇవ్వనున్నట్టు వివరించారు. మిగిలిన 11 కులాల వారికి కూడా రాబోయే రోజులలో ప్రకటిస్తామన్నారు. ప్రతి కులానికి శాసనసభలో ప్రాతినిథ్యం ఉండాలనేదే మా ఉద్దేశ్య మన్నారు. ఈ మేరకు జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారి దష్టికి తీసుకెళ్లగా ఆయన వెంట నే అంగీకరించారని చెప్పారు. తెలుగు దేశం అంటేనే బడుగు, బల హీన, వర్గాల పార్టీ అని, స్థానిక సం స్థలలో మహానుభావుడు ఎన్టీఆర్ బీసీ లకు రిజర్వేషన్లు మొట్టమొదటి సారి గా కల్పించారని చెప్పారు. ఈ అవకా శం వల్ల చంద్రబాబు హయాం లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఐదేండ్లు పని చేసే అవకాశం నాకు కలిగిందని అన్నారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, షేక్, కార్యదర్శి కనగాల శేఖర్, నాయీబ్రహ్మణ సంఘాల రాష్ట్ర నాయకులు నరేందర్, పాల్వాయి శ్రీనివాస్, జగదీష్, లింగం, వినోద్, రమేష్, సిద్దులు, మహేందర్, దశరథ్, రాకేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

తోటి విద్యార్థిపై బండి సంజయ్ కుమారుడి దాడి

- సోషల్ మీడియాలో వైరల్

హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ వివాదంలో చిక్కుకున్నారు. ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థిపై దాడి చేసి చేయి చేసుకున్న వీడియో మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్న భగీరథ్ తోటి విద్యార్థిపై చేయి చేసుకోవడమే కాకుండా దూషించడం ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. భగీరథ్ స్నేహితుడు కూడా విచక్షణ రహితంగా బాధితుడిపై దాడి చేశాడు. దీనికి సంబంధించి భగీరథపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మహీంద్రా వర్సిటీకి చెందిన విద్యార్థిపై బండి భగీరథ దాడి చేసినట్టు విశ్వవిద్యాలయ క్రమశిక్షణా సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేసినట్టు వార్తలు వెలువడ్డాయి. కొన్ని రోజుల క్రితం ఈ ఘటన చోటు చేసుకుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దుండిగల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఐపీసీ 341, 322, 504, 506, 34 సెక్షన్ల కింద భగీరథ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బాలానగర్ డీసీపీ సందీప్ రావ్ వెల్లడించారు. మహీంద్రా యూనివర్సిటీ ఇచ్చిన ఆధారాల ప్రకారం కేసు విచారణ జరుపుతామని తెలిపారు. ఈ ఘటన తెలంగాణలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అయితే, పాత వీడియోను ఇప్పుడు బయటపెట్టారంటూ బాధిత విద్యార్థి శ్రీరామ్ తాజాగా ఒక ప్రకటన చేయడం గమనార్హం. తాను భగీరథ, నేను ఇప్పుడు చాలా మంచి ఫ్రెండ్స్ అని.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవు అంటూ చెప్పడం గమనార్హం.

కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

మహీంద్రా యూనివర్సిటీలో కొత్తగా చేరిన విద్యార్థిని ర్యాగింగ్ చేసి బూతులు తిడుతూ, భౌతికంగా దాడి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూమార్ కుమారుడు సాయి భగిరథ,అతని మిత్రులను కఠినంగా శిక్షించాలనీ, తక్షణమే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య కార్య దర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు.

పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్: కార్పొరేటర్ శ్రీవిద్య



నవతెలంగాణ-బోడుప్పల్

నిరుపేదలకు అనారోగ్య సమస్యలు వస్తే చికిత్స తీసుకోవడానికి అవసరమైన సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతగానో ఉపయోగపడుతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని న్యూ హేమా నగర్‌లో నివాసం ఉంటున్న రవి అనే వ్యక్తి అనారోగ్య సమస్యల కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందారు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును అతని నివాసానికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు గడసు జగదీశ్వర్ రెడ్డి, సిరిముల్లా శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, గోపి గోవింద్ రాజ్, ధర్మవతి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయం అదనపు అంతస్తు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా జీహెచ్ఎంసీ అధికారులు డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌తో పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, త్వరలోనే పనులు పూర్తి చేసి వార్డు కార్యాలయంలో అదనపు అంతస్తుని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, రామానుజన్, బింగి శ్రీనివాస్, అశోక్ చారి, సంతోష్, ఫొటో బాలు, బాలు, కొల్లూరు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- హోం మంత్రి మహమూద్ అలీ




నవతెలంగాణ-సంతోష్‌నగర్

రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. తెలంగాణ సేవాదళం స్టేట్ వైస్ ప్రెసిడెంట్, యూత్ ప్రెసిడెంట్ శివ యాదవ్, సీహెచ్ రవి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎం. స్వప్న, యూత్ ప్రెసిడెంట్ నవీన్ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హోం మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్, ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు ఏదో ఒక రూపంలో అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలవాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానంలో గెలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, కిరణ్ కుమార్, గణేష్, విజయ్ భాస్కర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోటీసులు జారీ.. విచారణ షురూ

- 'ప్రభుత్వ భూమికి రెక్కలొచ్చినయ్'

కథనంపై కదలిన రెవెన్యూ యంత్రాంగం




ప్రభుత్వ భూమికి రెక్కలొచ్చినయ్!

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న సంఘటనపై మంగళవారం నవతెలంగాణ దినపత్రికలో 'ప్రభుత్వ భూమికి రెక్కలొచ్చినయ్' శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందించింది. కబ్జా జరిగిన స్థలం వివరాలను పూర్తి స్థాయిలో అందించాలని మేడిపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని వివరణ కోరారు. ప్రస్తుతం కబ్జాకు గురైన స్థలాన్ని గతంలో బోడుప్పల్ నగర కార్యాలయం అవసరాల కోసం అప్పటి కలెక్టర్ కార్యాలయం నుంచి లేఖ ద్వారా కేటాయింపులు జరిగి ఫెన్సింగ్ వేసి రక్షణ ఏర్పాటు చేసిన తర్వాత కబ్జాకు ఎలా అవుతున్నాయని వివరణ అడిగినట్లు సమాచారం. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటి యాజమానికి తహసీల్దారు కార్యాలయం నుంచి నోటీసులు జారీ చేసి విచారణ జరుపుతున్నామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత తెలిపారు. ఇంటి నిర్మాణదారుని నుంచి సమాధానం వచ్చిన వెంటనే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అవిశ్వాసానికి వేళాయె?

- అసహనం వ్యక్తం చేస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు
- మొదలైన క్యాంప్ రాజకీయాలు
- మంత్రి మాటకు లెక్కేది?
- అవిశ్వాస అస్త్రంలో పాత్రదారులేవరూ సూత్రధారులేవరూ!

నవతెలంగాణ-బోడుప్పల్

స్థానిక సంస్థల పాలక వర్గం ఏర్పాటై మూడేండ్లు పూర్తి కావోస్తున్న సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీ నేతలకు కొత్త తలనొప్పి మొదలైంది. నూతన పురపాలక చట్టం ప్రకారం మూడేండ్ల కాలానికి అవిశ్వాసం పెట్టే అవకాశం ఉండటంతో ప్రస్తుత పాలకవర్గం మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మెన్లు, వైఎస్ చైర్మెన్లపై సొంత పార్టీ ప్రజాప్రతినిధులే అవిశ్వాస అస్త్రాలను ప్రయోగించేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ అవిశ్వాస అస్త్రంలో పాత్రదారులు ఎవరో సూత్రధారులేవరో తెలియాల్సి ఉంది.

ఊపందుకున్న క్యాంప్ రాజకీయాలు

కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మూడు కార్పొరేషన్లు,7 పురపాలక సంఘాలు ఉన్నాయి. ఇందులో అన్ని పాలకవర్గాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీయే ప్రాతినిధ్యం వహిస్తుంది. 2020 జనవరిలో ఏర్పాటైన పాలక వర్గాలన్నింటిని సొంతంగా లేదా ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో కార్పొరేషన్లు, పురపాలికలను సొంతం చేసుకోవడం జరిగింది.

ఎక్కడ చూసినా వర్గపోరే

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బోడుప్పల్, పీర్జాదీగూడ, జవహర్‌నగర్ కార్పొరేషన్లు కాగా, ఘట్‌కేసర్, పోచారం, దమ్మాయిగూడ, నాగారం, తూంకుంట, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ పురపాలక సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో అన్నింటా బీఆర్ఎస్ పార్టీయే అధికారంలో ఉండగా స్వపక్షంలో విపక్షంలా ఎక్కడా చూసిన వర్గపోరే నడుస్తుంది.


జవహర్‌నగర్‌లో సమావేశమైన బీఆర్ఎస్ అసమ్మతి వర్గం కార్పొరేటర్లు (ఫైల్)

కార్పొరేషన్లు, పురపాలికల్లో అనేక సార్లు కౌన్సిల్ సమావేశాల్లో ఈ అంశం స్పష్టంగా బయటపడింది. అయితే ఇప్పుడు అవిశ్వాస గణాంకాల గడువు దగ్గర పడటంతో మేడ్చల్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ దీపికారెడ్డిపై సొంత పార్టీ నేతలు తిరుగుబావుటా ఎగురవేశారు. చైర్‌పర్సన్ అనుభవం లేని కారణంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కౌన్సిలర్లను లెక్క చేయడం లేదనే కారణంతో ఆమెపై ఏకంగా ధర్నాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా చైర్‌పర్సన్ దీపికారెడ్డిపై అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు వారి వారి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

జవహర్‌నగర్

మినీ దక్షిణ భారత దేశంగా పిలువబడే జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అధికార బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అలాగే ఉంది. ఓ సెంట్రింగ్ కార్మికుడి కుమార్తెను మేయర్‌ను చేసిన ఘనత తమ పార్టీకే దక్కుందని అసెంబ్లీ వేదికగా సాక్షాత్తు మంత్రి మల్లారెడ్డి ప్రకటించాడు.. కానీ నేడు జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిస్థితుల వేరేలా ఉన్నాయి. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ మేయర్ పీఠంపై కన్నేసి 20 మంది కార్పొరేటర్లను క్యాంప్‌నకు తరలించినట్లు సమాచారం. అందులో అవిశ్వాస తీర్మానం పెడితే తనకు మద్దతు ఇచ్చేలా తలాఇంతా అని బేరం కూడా కుదిరిందనే వార్తలు వస్తున్నాయి.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికార పార్టీ కార్పొరేటర్లు మేయర్‌పై అవిశ్వాసం పెట్టడం కంటే తమకు ఏదో ఒకటి ఇస్తే సరిపోతుంది లేదంటే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ముందుకు తీసుకు వచ్చే అవకాశం ఉంది.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నా కానీ కొంత మంది మేయర్ వెంకట్ రెడ్డి తీరుపై వ్యతిరేక గళం విప్పారు. అయితే ఇక్కడ మేయర్‌పై తిరుగుబాటు ఉంటుందా? ఉంటే ముందుకు వచ్చే మరో నేత ఎవరు అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇవే కాకుండా ఇంకా మిగిలిన పురపాలికల్లో కూడా ఇది పరిస్థితి ఏర్పడింది. ఎక్కడ చూసినా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు వర్గాలుగా విడిపోయి బహిరంగంగానే విమర్శలు చేసుకుంటున్నారు. మరి ఇంతా జరుగుతున్న పార్టీ అదిష్టానం ఏం చేస్తుంది. ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న చామకూర మల్లారెడ్డి ఏం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వర్గపోరును కట్టడి చేసి పార్టీ ఐక్యతకు సన్నద్ధం చేయాల్సిన బాధ్యత మంత్రి మల్లారెడ్డిది. నియోజకవర్గంలో ఇంతా జరుగుతున్న ఎందుకు సైలెంట్‌గా ఉన్నారనే అనుమానాలు పలుమార్లు వ్యక్తం అవుతున్న ఈ పరిమాణాలపై ఎలా స్పందిస్తారో చూడాలి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలన్నింటికి ఆయనే కారణమనే ఊహగానాలు వ్యక్తమవుతున్నాయి.


మేడ్చల్ పురపాలక సంఘం ఎదుట కౌన్సిలర్ల ఆందోళన (ఫైల్)

రజక సంఘం నాయకుల దీక్షకు సంఘీభావం



నవతెలంగాణ-హయత్‌నగర్

ఈదమ్మ దోబీఘాట్‌లో ఉన్న చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని దహనం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. హయత్‌నగర్ మదర్ డెయిరీ పక్కన ఉన్న ఈదమ్మ రజక సంఘం స్థలంలో జరిగిన సంఘటనకు వ్యతిరేకంగా ఆరు రోజులుగా దీక్ష చేస్తున్న రజక సంఘం నాయకులను మంగళవారం పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు ఎన్నో ఏండ్లుగా ఈదమ్మ దోబీఘాట్‌ను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. సర్వే నం 207/1లో సుమారు 2 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, అలాంటి భూమిని అధికారుల అండదండలతో కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి పిరికిపంద చర్యలను భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి ఐలమ్మ చిత్రపటాన్ని కాల్చిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రామావత్ సక్రు, కృష్ణ, నగేష్, విమల, చంటి, రమేష్, సౌజన్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

ఈదమ్మ రజక సంఘం నాయకుల చేస్తున్న నిరాహారదీక్షలో పాల్గొన్న వారికి టీడీపీ యువజన విభాగం నాయకుడు సింగి రెడ్డి మురళీధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. దోబీఘాట్ వద్ద గల వీర వనిత ఐలమ్మ చిత్రపటాన్ని దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తరతరాలుగా రజకులు ఉన్నటువంటి దోభీఘాట్ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి అట్టి స్థలాన్ని రజక సంఘానికే శాశ్వతంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

పేద విద్యార్థుల చదువుకు అండగా ఉంటా

- ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేశ్



నవతెలంగాణ-సరూర్‌నగర్

పేద విద్యార్థుల చదువుకు అండగా ఉంటానని తలకొండపల్లి జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. నందు ఆర్మీ ఫిజికల్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందినటువంటి నరేష్ అనే పేద విద్యార్థికి మంగళవారం సరూర్‌నగర్‌లోని ఎస్‌వీ కన్స్ట్రక్షన్ కార్యాలయంలో రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ డైరెక్టర్ నందులాల్ నాయక్ మాట్లాడుతూ అకాడమీలో శిక్షణ పొందినటువంటి నరేష్ అనే విద్యార్థి తండ్రి చనిపోవడంతో ఉప్పల్ వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా పైచదువుల కోసం నెలనెలా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేద్దాం



- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ-సరూర్‌నగర్

ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఆపార్టీ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. మంగళవారం మీర్‌పేట్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ మొదటి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బహిరంగ సభ మొదటిది కావడంతో దేశం మొత్తం చూపు ఖమ్మం వైపు ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు ఈ బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీని ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. దేశంలోని విపక్ష పార్టీలను కేసీఆర్ ఏకం చేస్తుండటంతో బీజేపీకి వణుకు మొదలైందన్నారు. కార్యక్రమంలో కొండ్ర శ్రీనివాస్, సాజిద్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, వెంకటేశ్ గౌడ్, మహిళా అధ్యక్షులు ఊర్మిళా రెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

డా.పెండెం కృష్ణ కుమార్‌కు అభినందనలు



నవతెలంగాణ-హయత్‌నగర్

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, ప్రముఖ కళాకారులు, సోషల్‌వర్కర్ డా.పెండెం కృష్ణకుమార్ ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ రకాల హిస్టారికల్, మైథాలజికల్, నేషనల్, ఇంటర్నేషనల్, సోషల్ వంటి 315 పాత్రల అన్ని ఫొటోలను పరిశీలించి వీరి నటనాకౌసల్యాన్ని రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. తన సొంత నిధులతోనే సేవలందిస్తున్న డా.పెండెం కృష్ణ కుమార్ విద్య, వైద్యం, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం క్లాత్‌బ్యాగ్‌ల వాడకం, నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, చెట్లను కాపాడటం వంటి కార్యక్రమాలతో 30 ఏండ్లుగా సమాజానికి అనేక సేవలందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు గోడ గడియారాలు, ఇండోర్, ఔట్ డోర్ ఆట వస్తువులు, వాటర్ క్యాన్స్, మెడికల్ కిట్స్, నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, టేబుల్స్, కుర్చీలు, బీరువాలు, పాఠశాల సంబంధించిన వారికి అవసరమైన సామగ్రిని ఎన్నో వస్తువులను ఉచితంగా అందిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సొంతంగా సుమారు 30 వేల వరకు క్లాత్ బ్యాగ్స్‌ను తను సొంతంగా తయారు చేయించి పంచిపెట్టారు.

బాక్సింగ్ చాంపియన్‌ను సన్మానించిన మంత్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, సేవారత్న, సేవా భూషణ్, ప్రజారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం బాక్సింగ్ చాంపియన్ మహమ్మద్ హుసముద్దీన్‌కి రాష్ట్ర హోంశాఖ మంత్రి ముహమ్మద్ మహమూద్ అలీ, క్రీడా శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్‌తో జిల్లా యూనియన్ తరపున నగదు బహుమతి, మెమొంటో అందజేసి.. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ యూనియన్ కేవలం ఉద్యోగుల గురించి కాకుండా రాష్ట్రం కోసం కష్టపడుతున్న క్రీడాకారులనూ గుర్తించి సన్మానించడం బాధ్యతగా భావించడంతో పాటు తనకు ఈ అవకాశం ఇచ్చిన భగవంతునికి ఆయన కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాలీద్ అహ్మద్, ప్రచార కార్యదర్శి వైదీక్ శాస్త్ర, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బి. శంకర్, ముకీమ్ ఖురేషి, ఏవీ శ్రీధర్, మొహమ్మద్ వహీద్, నాలుగో తరగతి అసోసియేట్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ పాల్గొన్నారు.

వీఎం హోం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సరూర్‌నగర్

సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ ఎల్. రమణ, సుధాకర్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎడవెల్లి ప్రభుదాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

చెరువుల సుందరీకరణకు అధిక ప్రాధాన్యం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారని విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను స్థానిక డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ అధికారులు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సూర్లగంటి అర్జున్, వై. రాం రెడ్డి, యాథం పవన్ కుమార్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, మాధవ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, అటువంటి పార్టీని మనందరం కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్ రెడ్డి, తుక్కుగూడా అధ్యక్షుడు జంపన్న యాదవ్, జల్‌పల్లి ఉపాధ్యక్షుడు అబ్దుల్ భారీ, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగుడం శ్రీనివాస్ రెడ్డి, అఫ్జల్ బేగ్, యాదయ్య, శ్రీధర్ ముదిరాజ్, వెంకట్ గౌడ్, సాధక్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి





నవతెలంగాణ-ఉప్పల్

ఈనెల 19 నుంచి సుమారు 100 రోజులపాటు నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి సూచించారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిల్కానగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్, బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్, రామంతపూర్‌లో వార్డు కార్యాలయం, ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారని, శని, ఆదివారాల్లో సెలవు ఉంటుందని తెలిపారు. ప్రజలు కంటి వెలుగులో వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు.

సర్వం సిద్ధం: కార్పొరేటర్ అరుణ

సంతోష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని మహిళ భావన్, ఎల్‌సీహెచ్ కాలనీ ఆవరణలో పరిశుభ్రత పరిరక్షణ క్లీన్ అండ్ గ్రీన్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మంగళవారం ఏఈ వెంకన్న, డాక్టర్ తరుణి, రాజ్ కుమార్, మురళి, శానిటైజర్ సూపర్‌వైజర్ చందు, స్థానిక అధికారులతో కార్పొరేటర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 19 నుంచి కంటి పరీక్షలు నిర్వహించనున్నామని ఇందుకోసం ఇప్పటికే ఆయా డివిజన్లలో అన్నిరకాల వసతులు కల్పించామని ఆమె చెప్పారు.

గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే గ్రూపు 2, 3 ,4 పరీక్షల నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్ జిల్లా షెడ్యూలు కులాల అభివద్ధి శాఖ వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన షెడ్యూలు కులమునకు చెందిన నిరుద్యోగ విద్యార్థులు, డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన వారు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఉచితంగా అవసరమైన అధ్యయన సామాగ్రి భోజన ఖర్చులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 31 లోపు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- జవహర్‌నగర్ కమిషనర్ రామలింగం



నవతెలంగాణ-జవహర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ రామలింగం పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని 28 డివిజన్లలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మసకబారిన కండ్లకు వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, అంధత్వ నివారణే లక్ష్యం గా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కండ్ల జోళ్లు అందించాలని అధికారులకు సూచించారు. కంటి సమస్యలు ఉండి, ఆర్థిక స్థోమత లేనివారికి వరంలాంటిదని తెలిపారు. జవహర్‌నగర్‌లోని అన్ని డివిజన్లలో కంటి వెలుగు శిబిరాలను పకడ్బందిగా ఏర్పాటు చేశామన్నారు.

కంటి వెలుగుకు సర్వం సిద్ధం

- నేటి నుంచి హైదరాబాద్ జిల్లాలో..
- 152 కేంద్రాల్లో పరీక్షలు
- 115 టీమ్‌లు రెడీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంధత్వం నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో దఫా కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లాలో నేటి నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు.

మౌలిక వసతులు

కంటి వెలుగు స్క్రీనింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన భూమిక పోషిస్తున్నది. ముఖ్యంగా స్క్రీనింగ్‌కు వచ్చే నగర వాసులకు తాగునీరు, టాయిలెట్, టెంటు, కుర్చీలు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని ఏరాట్లు చేయడానికి సిద్ధం చేశారు. జీహెచ్ఎంసీలో క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు సిబ్బంది.. కంటి వెలుగు కార్యక్రమాన్ని నగర వాసులందరు సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

91పీహెచ్‌సీల పరిధిలో

హైదరాబాద్ జిల్లా పరిధిలో 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 152 స్క్రీనింగ్ కేంద్రాల ద్వారా 45.38 లక్షల మందికి 100 రోజుల పాటు స్క్రీనింగ్ చేయనున్నారు. రీడింగ్ సమస్య ఉన్నవారికి వేనువెంటనే కండ్లద్దాలు పంపిణీ చేస్తారు. ప్రిస్క్రిప్షన్ ప్రకారంగా కావాల్సిన వారికి కంటి అద్దాలను వారి ఇంటికే పంపించే ఏర్పాటు కూడా చేస్తున్నారు. కంటి చికిత్స, మందులు కంటి అద్దాలు ఉచితంగా అందరికీ పంపిస్తారు. హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 91 పట్టణ ప్రాథమక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు క్యాంపులు ఏర్పా టు చేయాలని నిర్ణయించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపు

కంటి వెలుగు కార్యక్రమం ఎంతో గొప్పదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్‌లు, వైద్యారోగ్య శాఖ అధికారులతో కంటి వెలుగు-2 కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 100 రోజులపాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం కోసం నగరంలో 115 టీంలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.250 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఎవరూ కంటిచూపు సమస్యతో బాధపడ వద్దనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎవరూ చేయని విధం గా గొప్ప ఆలోచన చేసి పెద్ద మనసుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్టు పేర్కొన్నారు. కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు మీ మీ బస్తీలు, కాలనీలలో నివసించే ప్రజలు కంటి వెలుగు శిభిరాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకొనే విధంగా చూడాలని చెప్పారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కండ్లద్దాలను కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా కంటి ఆపరేషన్ లను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని వివరించారు. ప్రయివేట్‌లో కంటి పరీక్ష చేయించుకోవాలంటే రూ.500 వరకు ఖర్చవుతుందని, ఆపరేషన్ చేయించుకో వాలంటే రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అవుతుందని అన్నారు.. మన రాష్ట్రంలోనే సంగారెడ్డిలో ఆకతి సంస్థ తయారు చేసిన ఎంతో నాణ్యత కలిగిన కండ్లద్దాలను ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరాల వద్ద తాగునీరు, చైర్‌లు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తు న్నట్టు పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ప్రజలు వీటిని వినియోగించుకొనే విధంగా భాగస్వాములు కావా లని, వారికి ఎంతో మేలు చేసినవారవుతా రన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, కార్పొరేటర్‌లు కోలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొ రేటర్‌లు అత్తిలి అరుణ, ఉప్పల తరుణి పాల్గొన్నారు.

కంటి పరీక్షలకు ఆధార్ తప్పనిసరి

- కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

కంటి పరీక్షలకు ఆధార్ తప్పనిసరి అనే విషయాన్ని ప్రజలకు ముందే తెలియజే యాలని.. లేదంటే ప్రజలు ఇబ్బంది పడతారని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు. కావున నాయకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను కార్పొరేటర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలల పాటు జరిగిందని, ఈసారి 100 రోజుల్లోనే పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నామని వివరించారు. ఇందుకోసం గతంలో 827 బృందాలు పని చేస్తే.. ఇప్పుడు వాటి సంఖ్యను 1,500 లకు పెంచినట్టు వెల్లడించారు. ఈ బృందాలకు వసతి, ఇతర సౌకర్యాలు స్థానికంగా సమకూర్చామన్నారు. కార్యక్ర మంలో డిసి శంకర్ , ఏఈ స్వరూప, డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది, డివిజన్ నాయకులు, పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

దళిత జర్నలిస్టులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మాల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయనను క్యాంపు కార్యాలయంలో మంగళవారం దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ సభ్యుల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను దళితులకు చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు బాబు రావు, జనరల్ సెక్రటరీ మీసాల ఎల్లేష్, బీఆర్ఎస్ నాయకులు, బోర్డు మాజీ సభ్యులు ప్రభాకర్, సురేష్, కార్యవర్గ సభ్యులు దొమ్మాటి శివ కుమార్, శ్రీశైలం, సాగర్, ఆనంద్, మహేందర్, మహారాయుడు, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బీఎల్ఆర్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌కు చెందిన హేమలత తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి వారి ఇంటికి వెళి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎం రాజు, జైపాల్, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

అలాగే చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీ మాజీ ప్రెసిడెంట్ కృష్ణ రోడ్డు ప్రమాదం గాయపడిన విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేష్, మౌలానా, యూసుఫ్, చింతయ్య, సుభయ్య, సాయి కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





సురేష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ నాయకుడు సురేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీఎస్ బేకరీలో ఆయనకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శాలువా కప్పి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బుడిగే రాజు గౌడ్, బుచ్చన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ వంశరాజ్, దయాకర్ రెడ్డి ,రామకృష్ణ,జైపాల్ రెడ్డి, చందు,శేఖర్ నాయక్, కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హెచ్ బీ కాలని డివిజన్ వార్డు కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను కాప్రా డీసీ శంకర్, వైద్య బృందంతో కలసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభు దాస్ పరిశీలించారు. అలాగే కంటి వెలుగు పరీక్షల ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి విడత కంటి వెలుగుకు మంచి స్పందన లభించిందని.. రెండో విడత కంటి వెలుగు కోసం అందరు కలిసి విజయవంతం చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్ల అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీ శంకర్, వైద్య బందంతో పాటు స్థానిక నాయకులు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు ప్రారంభించాలి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ రైల్ విహార్ కాలనీ మెయిన్ రోడ్డులో భారీ వాహనాలు వెళ్లడంతో వాటర్, డ్రయినేజీ పైప్ లైన్ పగిలి నీరు వథాగా పోతున్నాయి. దాంతో స్థానికులు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే వారు ఏఈ రోహిత్ తో కలిసి వెళ్లి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మరమ్మతు పనులు ప్రారంభించి సమస్య పరిష్కారించాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు 5 నిమిషాల ఫ్రీక్వెన్సీతో మెట్రో రైళ్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో బుధవారం జరిగే క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో ఎల్అండ్ టీఎమ్ఆం హెచ్ఎల్ ఎండీ కేవీబీ రెడ్డితో కలిసి హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి అదనపు మెట్రో రైలు సేవల అవసరాలను సమీక్షించారు. ఈ మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. కారిడార్ 3లో (బ్లూ లైన్) రైళ్లు 11:00 గంటల నుంచి 16:00 గంటల వరకు 7 నిమిషాలకు బదులుగా 5 నిమిషాల ఫ్రీక్వెన్సీతో నడుపుతారు. 16:00 గంటల నుంచి 22:00 గంటల వరకు 4 నిమిషాల ఫ్రీక్వెన్సీతో నడుపుతారు. స్టేడియం స్టేషన్‌లో 10 కౌంటర్లు నిర్వహిస్తారు. ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లో కూడా సాధారణ రెండు కౌంటర్లకు అదనంగా 5 కౌంటర్లు నిర్వహించనున్నారు. అలాగే నాగోల్, ఉప్పల్, స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్లలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. నాగోల్‌లో రెండు రైళ్లను సిద్ధంగా ఉంచుతారు. 21:00 గంటల తర్వాత రద్దీ ఉంటే అదనపు రైళ్లు నడుపుతారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ యువ నాయకుడు మోసాలి సందీప్ రెడ్డి పార్థివ దేహానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం సందీప్ రెడ్డి అంతిమ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ కోమటరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేకర్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ సందీప్ రెడ్డి భౌతికకాయనికి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మాట్లాడారు. సందీప్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కాంగ్రెస్‌కు సందీప్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు.



IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.No. 1060 of 2016

BETWEEN:
Sri. B. Suresh Babu, S/o. Late. Sri. B. Yadagiri, Aged about : 52 years, Occ: Business, R/o. H.No.1-7-778/2/A, Ramnagar, Hyderabad-20. ..Plaintiff
AND
1. Smt. Chirravuri Subrananya Radha Purnima, (since died on 17.05.2019).. Defendant No-1
2. Sri Ch Veeresh, Late K.V.K.B. Sastry, Aged about: 35 years, R/o.G-3, Sharadha Apartments, Plot No.50 & 51, Near Pace School Lane, Ayodha Nagar, Opp: HDFC Life, A.S. Rao Nagar, ECIL Post, Secunderabad-62. ..Defendant No-2

Please take notice that the Plaintiff filed the above suit for recovery of money against the Defendants. The above Said case is posted to 25.01.2023 at 10.30 am. If you failed to appear on 25.01.2023 either in person or through your Counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence on merits.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN, Advocate
H.No.12-10-407/27, Opp: Hanuman Temple, East Namalagundu, Secunderabad-500 061.
9848238766

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A.NO.147 OF 2019
IN
O.S.No. 78 OF 2015

BETWEEN:
Smt Thotakoora Vanaja ...Petitioner/ Plaintiff
AND
Peraboina Ramulu @ Ramaiah and others
...Respondents/Defendants & Proposed Defendant no.8 to 11

To
8. S. Bhagyamma, W/o. Late Anjaiah, Age 53 years, Occ: House Wife,
9. S. Srikanth, S/o. Late Anjaiah, Age 31 years, Occ: Pvt Employee,
10. S. Srinath, S/o. Late Anjaiah, Age 27 years, Occ: Student,
11. S. Srilatha, D/o. Late Anjalah, Age 29 years, Occ: House Hold,
DS to D11 are R/o. H.No.12-11-833/5/1, Warasiguda, Ambernagar, Secunderabad.

NOTICE

That the above case is filed by the petitioner/ plaintiff for Partition and Recovery Possession of her 1/4th share in the Suit Schedule property and also to declare the Registered Sale Deeds vide Doc No.1400/2007, 1401/2007 and 1402/2007 are dated 14-03-2007 of SRO - Yadagirigutta Mothkur as null and void and not binding on her and above IA is filed to bring the respondents/ proposed defendant no.8 to 11 as the legal heirs of deceased defendnatno.7 and the matter is posted for your appearance on 25-01-2023. If you fail to appear on 25-01-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR
CELL: 9391099207

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT BHONGIR
I.A. No. 2 of 2022
IN
O.S.NO. 120 of 2013

Between:
Chilukala Shivalingam ....Petitioner/Plaintiff
AND
J.Raja Shyam Reddy and others ....Respondents/Defendants

To:
Samala Laxma Reddy, S/o.Late Buddha Reddy, aged 42 years, Occ: Business, R/o.Road No.1, Buddha Nagar, Near Uppal Depot, Medipally Mandal, Medchal Malkajgiri Dist
....Respondent/Proposed Defendants No.4

NOTICE

The above named Plaintiffs filed the above case for Perpetual Injunction and cancellation of Regd. Sale Deeds against defendants of the Plaint Schedule Properties and you above proposed Respondent/ Defendant No.4 the above case posted on 27-01-2023 for your appearance, hence you are hereby directed to appear before the above said Hon'ble court on the said date at 10:30 A.M. either in Person decided on merits. or through their Advocate failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT//
sd/-
N.MALLESHWAR
ADVOCATE: BHONGIR
CELL: 9248059997
CUNSEL FOR THE PLAINTIFF

మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ. ఎస్. నెం. 41/2018

Between:
గుగ్గిలపు సత్యవతి ... వాది
మరియు
గాది సత్యనారాయణ (లేటు) & వగైరా ... ప్రతివాదులు

To ; 6వ ప్రతివాది :
గాది మనోహర్, తండ్రి : సత్యనారాయణ, షాప్ నెం. 3 & 4, సాయి లీలా రెసిడెన్సీ ఎస్.ఎస్ కాలనీ, హైదర్‌నగర్, కుకట్‌పల్లి, హైదరాబాద్-85, తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు దావాలో 6వ ప్రతివాదికి దావా సమన్లు పలుమార్లు జారీ అయిననూ అమలు జరుగనందున పత్రికాముఖముగా దావా సమన్లు అమలుకు ది:24-02-2023న ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదాను శ్రీకోర్టువారు ఆదేశించినారు కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు

కైకలూరు
తేది : 11-1-2023

అడివి వెంకటరమణ
వాది తరపున న్యాయవాది

IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT : L.B.NAGAR
O.S.No. 2176 OF 2018

BETWEEN:
G.Raju ...Plaintiff
AND
Mohd.Khaja Mohiuddin Ajmal ...Defendant

To
Mohd.Khaja Mohiuddin Ajmal,
S/o Mohd.Khaja Mohiuddin Iqbal,
Aged about 45 years, Occ: Business,
R/o. H.No.8-1-3541/B/2, Rahul Colony,
Towlichowki, Golconda, Hyderabad.
...Defendant

Please take Notice that, the above said Plaintiff have filed the Suit for perpetual injunction in respect of suit schedule property against you and the said suit is posted on 30-01-2023 for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
(D. VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9,
Kranthi Nagar, Kothapet,
Hyderabad,Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLEI AT ADDL. DISRICT JUDGE YADADRI BHONGIR DISTRICT
I.A. NO. 32 OF 2022
IN
0.S. NO. 08 OF 2022

BETWEEN
Surakanti Rama @ Ramadevi and others .....Plaintiffs
AND
Pailla Laxmamma and others .....Defendants

To,

NOTICE

1.Pailla Laxmamma W/o Pichi Reddy, R/o Iskilla village, Ramannapet Mandal, Yadadri Bhongir DiSt.
2. Pailla Anuradha W/o Venkat Reddy, R/o flat no. 206, F.V. Ambethkar colony, Doctors colony Road, New-i Near Indoor Stadium, Kothapeta, Saroornagar, K.V. Rangareddy dist.
3. Pailla Sadhika D/o under the guardianship of her father pailla venkatreddy, R/o 305 doctor colony road new.1 near indoor stadium kothapeta, Saroornagar, K.V Rangareddy dist.
4. Appidi Linga Reddy S/o Narsi Reddy, age 50 years, Occ: Agriculture, R/o 4-2-460/9, Road no.4 Banjarahils,Hyderabad.
5. Y. Anthi Reddy S/o Ganga Reddy, R/o plot no. 62, Chanyanapuri colony, Mallapur, Uppal, Hyderabad.
6. B. UPENDER GOUD S/o Ramulu, R/o Chinna Madoor village, Devaruppal Mandal, Warnagal dist. Reged. Office 239/A, Achary Jagadeesh Road- Kolkata 70020 West Bengal state.
7. MUNDIAL EXPORT IMPORT FINAME PV.. LTD. Rep. by Asst. Manager Accounts Mr.D.V.S. Sarma S/o D.V.A. Narsimham, aged 56 years, OCC: Service, R/o flat no. 301, Dayashankar Smr Square, New Bhoiguda, Secundrabad-500003

Defendant nos. 1,3,4,5,6,7, and 8

Please take notice that, the plaintiffs are in above case has filed the above suit for Partition and Separate possession of suit schedule properties situated at Iskilla village of Ramannapet Mandal, Yadadri Bhongir dist., and declaring the Regd. Sale deeds are not binding on the plaintiffs regarding in respect of the suit schedule property against you and upon hearing the plaintiffs the Hon'ble court was pleased to order the service of summons against you by way of this publication and the matter has been posted to **03-02-2023 at 10-30** AM for your appearance. Hence you are advised to appear before the Hon'ble Court on the said date and time. Otherwise the matter will be decided against you.

//BY ORDER OF THE HON'BLE COURT//

AKKINEPALLY VASUDEVA RAO
G. NAGENDRAMMA
ADVOCATE'S
RAMANNAPET
CELL NO. 9849559840

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A.NO.148 OF 2019
IN
O.S.No. 78 OF 2015

BETWEEN:
Smt Thotakoora Vanaja ...Petitioner/ Plaintiff
AND
Peraboina Ramulu @ Ramaiah and others
...Respondents/Defendants & Proposed Defendant no.8 to 11

To
8. S. Bhagyamma, W/o. Late Anjaiah, Age 53 years, Occ: House Wife,
9. S. Srikanth, S/o. Late Anjaiah, Age 31 years, Occ: Pvt Employee,
10. S. Srinath, S/o. Late Anjaiah, Age 27 years, Occ: Student,
11. S. Srilatha, D/o. Late Anjalah, Age 29 years, Occ: House Hold,
DS to D11 are R/o. H.No.12-11-833/5/1, Warasiguda, Ambernagar, Secunderabad.

NOTICE

That the above case is filed by the petitioner/ plaintiff for Partition and Recovery Possession of her 1/4th share in the Suit Schedule property and also to declare the Registered Sale Deeds vide Doc No.1400/2007, 1401/2007 and 1402/2007 are dated 14-03-2007 of SRO - Yadagirigutta Mothkur as null and void and not binding on her and above IA is filed to bring the respondents/ proposed defendant no.8 to 11 as the legal heirs of deceased defendnatno.7 and the matter is posted for your appearance on 25-01-2023. If you fail to appear on 25-01-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR
CELL: 9391099207

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A.NO.146 OF 2019
IN
O.S.No. 78 OF 2015

BETWEEN:
Smt Thotakoora Vanaja ...Petitioner/ Plaintiff
AND
Peraboina Ramulu @ Ramaiah and others
...Respondents/Defendants & Proposed Defendant no.8 to 11

To
8. S. Bhagyamma, W/o. Late Anjaiah, Age 53 years, Occ: House Wife,
9. S. Srikanth, S/o. Late Anjaiah, Age 31 years, Occ: Pvt Employee,
10. S. Srinath, S/o. Late Anjaiah, Age 27 years, Occ: Student,
11. S. Srilatha, D/o. Late Anjalah, Age 29 years, Occ: House Hold,
DS to D11 are R/o. H.No.12-11-833/5/1, Warasiguda, Ambernagar, Secunderabad.

NOTICE

That the above case is filed by the petitioner/ plaintiff for Partition and Recovery Possession of her 1/4th share in the Suit Schedule property and also to declare the Registered Sale Deeds vide Doc No.1400/2007, 1401/2007 and 1402/2007 are dated 14-03-2007 of SRO - Yadagirigutta Mothkur as null and void and not binding on her and above IA is filed to bring the respondents/ proposed defendant no.8 to 11 as the legal heirs of deceased defendnatno.7 and the matter is posted for your appearance on 25-01-2023. If you fail to appear on 25-01-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR
CELL: 9391099207

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
ARB. No. 27 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Siricilla Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund ...Disputant

VERSUS

GANGAPURAM NAGARJU & Others
1. Gangapuram Nagaraju S/o. Balaraju Age: 39years, Occ: M/s. Mithra Fashions, Vemulawada, R/o. H.nno. 9-6-43, Baddi Pochamma Street, Vemulawada, Karimnagar.
2. Chekurthi Lingaiah S/o. Pochetti Age: 50years, Occ: Jr. Asst., Sri Raja Rajeshwara Swamy Devasthanam, Vemulawada, R/o. H.no. 7-2-114, Pochamma Veedhi, Vemulawada, Karimnagar.
3. Bussa Buchi Babu S/o. Dasharatham Age: 39years, Occ: M/s. Sri Adilaxmi Modern Ginning Industries, R/o. H.no. 4-2-9, Market Road, Vemulawada, Karimnagar.
4. Palla Suneel Kumar S/o. Rajesham Age: 38years, Occ: Kredit Consulting Solutions, R/o. H.no. 2-2-1144/12/2A, Near Beerappa Temple, New Nalla Kunta, Musheerabad, Hyderabad.
5. Rapelly Sridhar S/o. Raghupathi Age: 36years, Occ: Kiranam & General Stores, Vemulawada, R/o. H.no. 5-2-40, Subhash Nagar, Vemulawada, Karimnagar.
6. Akula Nagaraju S/o. Shankaraiah Age: 25years, Occ: Real Estate & Private Chits & Finances, Vemulawada, R/o. H.no. 7-1-48, Baddipochamma Street, Vemulawada, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 31-01-2023 for your appearance On that day you have to appear inperson at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

విద్యుత్ సంస్థల్లో 2022-పీఆర్సీ అమలు చేయాలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో 2022 పీఆర్సీ అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్-1829) డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సర్కిల్ ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు స్కాడా సర్కిల్ ఆఫీస్ జీఎస్టీ కాలనీ వద్ద 50 మందితో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈ టెక్నికల్‌ను కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కాడా సర్కిల్ ప్రెసిడెంట్ జె.బస్వరాజ్, సెక్రెటరీ టి.వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మహేందర్, మహేష్, మిగితా ఆఫీస్ బేరర్స్, సర్కిల్ పరిధిలోని కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ లీడర్, అంబర్ పేట అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజు జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు
- సంతోష్‌నగర్ చౌరస్తాలో నిరసన

నవతెలంగాణ-ధూల్‌పేట్

టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు, హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సంతోష్ నగర్ చౌరస్తాలో మంగళవారం సీఐటీయూ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి చందా ఇవ్వడానికి నిరాకరించాడనే కారణంతో ప్రభుత్వ ఉపాధ్యాయున్ని లాక్కెళ్లి కులం పేరు తో దూషిస్తూ అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బలవంతంగా గుడి ముందుకు తీసుకెళ్లి నిరాకరించి, బొట్టు పెట్టించి గ్రామ వీధుల్లో ఊరేగించి అనాగరికత చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇవీ ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదుల చర్యలే



అన్నారు. ఇలాంటి కులోన్మాద, మతోన్మాద తీవ్రవాద చర్యలను సీఐటీయూగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు ఎం.మీనా, జిల్లా నాయకులు ఎస్.కిషన్, జంగయ్య, సురేష్, బాబా, రాంకుమార్, కోటయ్య, బాలు నాయక్, కృష్ణ నాయక్, గౌస్, ముక్తర్, వీరన్న, సురేష్, మహేష్ దుర్గే, శేఖర్ యాదవ్, ఆర్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్యం, కళలకు పెట్టింది పేరు

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- తెలంగాణ దారి దీపాలు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ సాహిత్యం, కళలకు పెట్టింది పేరు అనీ, అందులో భాగంగా వేలాదిమంది అజ్ఞాతంగా ఉంటూ పేరు ప్రఖ్యాతల కోసం తాపత్ర పడకుండా తెలంగాణ సమాజానికి సేవలు అందించారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ సరస్వత పరిస్తితి ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ దారి దీపాలు పుస్తకాన్ని ఆయన ముఖ్య పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పరిచయాలు ఈ సంపుటిలో ఉండటం సముచితం అన్నారు. ప్రచారానికి దూరంగా ఉన్న ఆయా రంగాల్లోని ప్రముఖులను గుర్తిస్తూ ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుస్తక సంపాదకులు డాక్టర్ గంట జలంధర్ రెడ్డి, సభ దీక్షలు డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, తేజ, సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఉదయవర్లు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రాపోలు సుదర్శన్, ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రజిత, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలి



నవతెలంగాణ-ధూల్ పేట్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కిషన్, కృష్ణ నాయక్ కోరారు. ఈ మేరకు సీఐటీయూ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ సౌత్ జోన్ పరిధిలో పారిశుధ్య కార్మికులు సూపర్వైజర్లు వారిని అనేక విషయంలో వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గిరిజనులు, దళితులు మహిళలు ఎక్కువ శాతం మంది ఉన్నారనీ, అని చూడకుండా ఆర్థికంగా దోపిడీ చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే ఆర్థికంగా పరిస్థితి దయనీయంగా ఉన్న కార్మికులను సూపర్వైజర్స్ దోపిడీ చేయడం అమానుష చర్య అన్నారు. జీహెచ్ఎంసీ అధికారుల తీరు కూడా కార్మికులపై సానుకూలంగా లేదన్నారు. సూపర్వైజర్లు అధికారుల పేరు చెప్పి మాయా మాటలు చెప్పి వారి దగ్గర నుంచి రూ.500-1000 వసూలు చేస్తున్నారని తెలిపారు. తమ మాట వినకపోతే ఇష్టం వచ్చినట్టుగా పని కల్పిస్తూ దుర్భాషలాడుతున్నారనీ, శారీరకంగా ఇబ్బంది పెట్టే సందర్భాలు కూడా ఉన్నాయని కార్మికులు వాపోతున్నారన్నారు. మహిళలకు అత్యవసర సమయంలో కూడా సెలవు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. పండుగ సెలవులు, ఆదివారం కూడా సెలవులు అమలు చేయడం లేదనీ, దీంతో కార్మికులు పండగ పూట కుటుంబం పిల్లలతో గడపలేకపోతున్నారని తెలిపారు. కార్మికులకు సూపర్వైజర్ల ఒత్తిడి నుంచి, వేతనాల కోత విధించకుండా వేతనాలు పూర్తిస్థాయిలో వారికి చేరే విధంగా చూడాలన్నారు. స్వచ్ఛ ఆటో గురించి అధికారుల దగ్గర వెళితే ఆ సమయంలో అధికారులు రూ.లక్షలు డబ్బులు దండు కుంటున్నారని తెలిపారు. వీటి పై ప్రశ్నిస్తే వారికి కొలువు, స్వచ్ఛ ఆటో రెండూ రానివ్వకుండా చేస్తున్నారన్నారు. పక్క రాష్ట్రంలో కనీస వేతనం రూ. 21వేలు చెల్లిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం కనీస వేతనం పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. కార్మికులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం ఆఫీసులో ఎప్పుడు కనబడని పరిస్థితి ఉందనీ, వారి పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రామ్ కుమార్ నాయక్, శీను నాయక్, మహేష్ దుర్గి, ఎస్.కిషన్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఓయూ

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి అన్నారు. తార్నాక డివిజన్ పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్, డివిజన్లోని ఇతర ప్రాంతాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించిన అనంతరం అన్ని శిబిరాలు ప్రారంభం కానున్నట్టు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించి కండ్ల అద్దాలు, మందులతోపాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 30 తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

ముకారంజా అంత్యక్రియలను అధికారికంగా నిర్వహిస్తే తెలంగాణ ప్రజలను అవమానించినట్టే



- సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఈ.టి నరసింహ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మూడు రోజుల క్రితం టర్కీలో చనిపోయిన ఎనిమిదో నిజాం ముకారంజా అంత్యక్రియలను అధికారికంగా జరపాలని రాష్ట్ర నిర్ణయించడం తెలంగాణ ప్రజలను, సాయుధ పోరాటాన్ని అవమానపరచడమే అని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఈ.టి నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కనీస పౌర హక్కులు లేకుండా ఆనాడు నిజాం పాలకులు హైదరాబాద్ రాష్ట్రంలో పరిపాలన చేశారని తెలిపారు. ప్రజలు నిరంకుశానికి, వెట్టి చాకిరీ, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా రాచరికాన్ని రద్దు చేయాలని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పోరాటాలపై తీవ్రమైన అణచివేత కొనసాగించారన్నారు. నిజాం పాలకులు ఆ పోరాటంలో వేలాది మంది ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ప్రజలపై అణచివేత కొనసాగించి రూ.కోట్లు ప్రజల ధనాన్ని దోచుకున్న పాలకుల వారసులకు లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించడం మానుకోవాలన్నారు. లేదంటే తెలంగాణ ప్రజలను అగౌరపరిచినట్టే అన్నారు. నిజాం రాచరికం రద్దవుతుందని ప్రజలు భావించిన తరుణంలో ఆనాటి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంకు రూ.కోట్ల ఆస్తులతోపాటు రాజ్ ప్రముఖ్ (గవర్నర్) పదవిని కట్టబెట్టారని గుర్తు చేశారు. రాజభరణాలను చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారనీ, ఈ సౌకర్యాలు, పదవులను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వమించినట్టు తెలిపారు. ఆ తదనంతరం రాజభరణాలు రద్దు చేస్తున్నామని ఇందిరా గాంధీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.

కోర్టు తీర్పునకు కట్టుబడి విగ్రహాన్ని ప్రతిష్టించండి



- కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీహెచ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

కోర్టు తీర్పునకు కట్టుబడి ప్రభుత్వం కూల్చిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన చరిత్ర దేశంలో భవిష్యత్‌లో ఎక్కడా ఉండదన్నారు. కోర్టు తీర్పును గౌరవించి కూల్చిన విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం నిర్మాత, ప్రపంచంలోనే పేరొందిన మేధావి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతోపాటు దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ స్టాచు కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య 2023 క్యాలెండర్‌ను హోంమంత్రి మహమూద్ అలీ ఆవిష్కరించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కుల వృత్తులను ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మహమూద్ అలీ పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లోని మంత్రుల గృహ సముదాయంలోని తన నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కుల వృత్తిదారులైన రజకులు, నాయీబ్రాహ్మణులకు ఉచితంగా విద్యుత్‌ను అందించడం హర్షనీయమన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఎంతో మంది కుల వృత్తిదారులు చేసేందుకు పనిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేతి, కుల వృత్తులను ప్రోత్సహించి ఆర్థిక ప్యాకేజీలు, పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపైన బీసీల అభివృద్ధి గురించి చర్చించి కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు పగిళ్ల జోజి, రాష్ట్ర నాయకులు గొరుకంటి కృష్ణ, చిక్కుళ్ళ పద్మ, దండు నిరంజన్, పి.భాగ్య, బి.సహదేవ, ఎం.జంగయ్య, జి.రాములు, పి.రేణుక, యూ.మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలను ప్రతిఘటించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్/సిటీబ్యూరో

క్యూబాపై అమెరికా ఆంక్షలు చట్టవిరుద్ధమైనవి అనీ, అమానవీయ దిగ్బంధనానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ సూచించారు. హైదరాబాద్‌లో జరగనున్న క్యూబా సంఘీభావ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న విప్లవ యోధుడు చేగువేరా కూతురు డా.అలైద గువేరా, మనువరాలు ప్రో. ఏస్తిఫీనా గువేరాల స్వాగత కటౌట్లను మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతూ అమెరికా క్యూబాకు వ్యతిరేకంగా ప్రచారాలు చేయడం, అంతర్గత విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భవిష్యత్తుతరాలకు సోషలిస్ట్ వారసత్వాన్ని అందించేందుకు కృషి చేస్తున్న క్యూబాను అభినందించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ మాట్లాడుతూ సామ్యవాద, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు, రాజకీయ పార్టీలు ఏకమై ఈ నెల 22వ తేదీన రవీంద్రభారతిలో క్యూబా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారం, సార్వభౌమాధికారం కోసం పోరాడుతున్న క్యూబా ప్రజలకు సంఘీభావం తెలిపే అద్భుతమైన అవకాశం ఈ సభలో లభిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యూబా సంఘీభావ ఉద్యమాలు జరుగుతున్నాయనీ, భవిష్యత్తులో ఈ ఉద్యమాలను బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఛాయాదేవి, బి.స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, నేతలు బొడ్డుపల్లి కిషన్, కంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-అంబర్ పేట

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని అలీ కేఫ్ చౌరస్తా దుర్గానగర్ లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు, దుర్గానగర్ వికాస్ సెక్షన్ కాలనీలో పూర్వపు కాల్వకి ఆనుకుని ప్రహరీ గోడ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా.. స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి కావాల్సిన చర్యలు, ప్రతిపాదనలను త్వరితగతిన చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వికార్ సెక్షన్ కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి, కర్ణాకర్, రుద్రి, జగన్, లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌లో శరద్‌యాదవ్ సంస్మరణ సభ



నవతెలంగాణ-బంజారాహిల్స్

శరద్‌యాదవ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు శరద్ యాదవ్ సంస్మరణ సభను మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ప్రొఫెసర్ ఐలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకర్ లాల్ యాదవ్ నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శరద్ యాదవ్ మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడనీ, అలాంటి మంచి సంఘ సేవకుడుని కోల్పోవడం బాధాకరమైన విషయం అని వక్తలు అన్నారు. శరద్ యాదవ్‌ను ఆదర్శంగ తీసుకుని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శరత్ యాదవ్ కృషి చేశారన్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

మనువాదం, మానవ వాదానికి జరిగిన ఘర్షణలో అమరుడైన రోహిత్ వేముల



- రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆకునూరి మురళి

నవతెలంగాణ-ముషీరాబాద్

మనువాదం, మానవ వాదానికి మధ్య జరిగిన ఘర్షణలో రోహిత్ వేముల అమరుడయ్యాడని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుల అసమానతుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సావిత్రిబాయి పూలే మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రోహిత్ వేముల 7వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ దళిత సేన అధ్యక్షులు జేబీ రాజు, ప్రిపేర్ ఐపీఎస్ అధికారి ఆకునూరి మురళి మాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ వాదులు, హేతువాదులు, నాస్తిక వాదులపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. గోవిందుపన్సరే గౌరీ లంకేసులను కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు దేశవ్యాప్తంగా 8 ఏండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. తెలంగాణలో మనువాద భావజాలానికి అడ్డుగా ఉన్న వారందరిపై పనిగట్టుకుని దాడి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసుకోవాలనే దుర్మార్గమైన ఆలోచనతో అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్య, నాస్తిక వాదులను టార్గెట్ చేస్తున్నారన్నారు. వారి ఊహాత్మక దాడుల్లో ఉపాధ్యాయుడు మల్లికార్జున్ అంబేద్కర్ సంఘం నాయకుడు బాలరాజు బాధితులుగా మారినట్టు తెలిపారు. ప్రజాస్వామ్యం భావజాలానికి ఆధిపత్యం పోరాటంలో ఎటువైపు నిలబడాలి అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు గున్నారపు సరోజన, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ తలారి నరేష్, కుల అసమానతుల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి వాహెద్, గడ్డం సదానందం పాల్గొన్నారు.

వినూత్నమైన ఆఫర్లతో బ్రాండ్ బెట్ డెయిలీ

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఆన్‌లైన్ స్పోర్ట్స్, లీజర్ గేమింగ్ ప్లాట్‌ఫామ్ బెట్ డెయిలీ మరో మారు మార్కెట్‌లోకి రెండు విభిన్నమైన ఆఫరింగ్స్- బెట్‌డెయిలీ డాట్‌కామ్,బెట్ డెయిలీ డాట్ ఇన్‌తో వచ్చింది. బెట్‌డెయిలీ డాట్‌కామ్, బెట్ డెయిలీ డాట్ ఇన్‌లు రెండు వైవిధ్యమైన వినియోగదారుల ప్రొఫైల్ అవసరాలను తీర్చడంతో పాటుగావినూత్నమైన ఫీచర్లు, ఉత్పత్తులతో గేమింగ్ ప్రియులను ఆకట్టుకోనున్నాయి. ఈ రెండు వేదికలూ సురక్షితమైన, ప్రైవేట్ వాతావరణం అందిస్తాయి. ఈ లైవ్ గేమ్స్ అత్యద్భుతమైన శ్రేణిలో గేమ్స్ అయిన బాక్కారట్, తీన్‌పత్తి, రౌలెట్, అందర్-బాహర్, పోకర్, బ్లాక్ జాక్ మొదలైనవి ఉన్నాయి. బెట్‌డైలీ వినియోగదారులు అత్యంత ప్రాచుర్యం పొందిన క్రీడలు అయిన క్రికెట్, ఫుట్‌బాల్, టెన్నిస్ మొదలైన వాటి ఫలితాలను సైతం ఊహించవచ్చు.



ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఓయూ

ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనీ, ఖమ్మం పర్యటనలో సీఎం కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఓయూ విద్యార్థి నేతలు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఓయూ విద్యార్థి నేతలు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.సుమంత్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 8 ఏండ్లు పూర్తవుతున్నా ఖమ్మం జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాకో యూనివర్సిటీ ప్రాతిపదికగా ప్రతి జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన పాలకులు ఖమ్మం జిల్లా ప్రజలకు మాత్రం మొండి చెయ్యి చుపారనీ, అదే వారసత్వాన్ని నేటి సీఎం కొనసాగిస్తూ ఉండటం బాధాకరం అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ లేని కారణంగా ప్రతి ఏడాదీ వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం వివిధ జిల్లాలకు, యూనివర్సిటీలకు వలస పోతున్నారని చెప్పారు. ఎన్నికల హడావుడిలో జిల్లా పర్యటనలకు వచ్చే సీఎం, మంత్రులు ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారనీ, ఖమ్మం జిల్లాలో మాత్రం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. ఉన్నత విద్య వైపు ఆలోచించే అధిక శాతం మానవ వనరులు, చైతన్యవంతమైన గిరిజన ప్రాంతం, మైనింగ్ వనరులు అధికంగా గల ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ, కొత్తగూడెం కేంద్రంలో ప్రభుత్వ మైనింగ్ యూనివర్సిటీని, భద్రాచలం కేంద్రంలో ప్రభుత్వ గిరిజన యూనివర్సిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధి కోసం భారత రాష్ట్ర సమితి ఆవిర్భావం చేస్తున్నామంటూ మాటలు చెబుతున్న సీఎంకు ఖమ్మం జిల్లా ప్రజలపై ఏ మాత్రం గౌరవం, అభిమానం ఉన్నా తక్షణమే ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఏర్పాటుపై నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పర్యటనలో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి నేతలు యశ్వంత్, లాలూ ప్రసాద్, సువర్ణ, సౌజన్య, సల్మా, రాజేశ్వరి, భరత్ నాయక్, వినయ్, విజయ్, ప్రణయ్ పాల్గొన్నారు.



రాంనగర్ మాజీ కార్పోరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టక్కర్ శ్రీను ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేత శ్రీను, పున్నం ప్రవీణ్ కుమార్, సిద్దిక్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అడిక్ మెట్

'కంటి వెలుగు'కు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 19వ తేదీ విక్రమ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న 'కంటి వెలుగు' కార్యక్రమం ప్రారంభోత్సవానికి అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణిలను ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి తెలంగాణ కంటి వెలుగు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

నవతెలంగాణ
కుత్బుల్లాపూర్
బుధవారం 18 జనవరి 2023

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ 130 డివిజన్‌లో సీసీ రోడ్డు కోసం పార్క్ కబ్జాలను తీసివేసి చుట్టూ కాంపౌండ్ వాల్స్ కట్టించాలని, ప్లాంటేషన్ పనులు చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను 130వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

ప్రజల సామాజిక, ఆర్థిక ప్రమాణాల నిర్ధారణకు సర్వే

నవతెలంగాణ-మేడ్చల్


ప్రజల సామాజిక, ఆర్థిక ప్రమాణాలను నిర్ధారణ చేసేందుకు సామాజిక ఆర్థిక గణాంకాల సర్వే నిర్వహిస్తున్నట్లు జాతీయ గణాంకాల అధికారి వి.ఎల్. విజయ తెలిపారు. మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో సీనియర్ స్టాటిస్టికల్ అధికారి విజయ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గణాంక పథకాలు అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా సర్వే చేసేందుకు జిల్లాలోని శ్రీరంగవరం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామంలో కుటుంబాల నుంచి సమగ్ర వార్షిక మ్యాడ్యులర్ సర్వే ఆయుష్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో సేకరించిన అంశాలన్నిటిని కేంద్ర ప్రభుత్వాలకు నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజ విజయానందా రెడ్డి, సర్పంచ్ విజయా నందా రెడ్డి, జూనియర్ గణాంకాల అధికారి సురేష్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ నరేష్, ఏ.ఎస్ ఓ.మాధవి, ఉపసర్పంచ్ డి.నరసింహ, వార్డు సభ్యుడు యాదవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు పేదలకు వరం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్‌నగర్ సాయిబాబా కల్యాణ మండపం, గాజుల రామారం డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో గల కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగును బుధవారం లాంఛనంగా ప్రారంభించిన అనంతరం 19న శిబిరాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుందని, ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ వి.ప్రశాంతి, ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీపీఓ హరిప్రియ, డీఈఈ రూపాదేవి, డీఈ రఘుపతిరెడ్డి, డాక్టర్ నవనీత, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, కృష్ణగౌడ్, వేణుయాదవ్, హజరత్ అలీ, ఇందిరాగౌడ్, బాబుగౌడ్, వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, మురళి, మనోజ్, హనుమంత్, సయ్యద్ సాజిద్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకులకు చేరువయ్యేందుకు ఆర్టీసీ వినూత్న ప్రచారం

నవతెలంగాణ-హైదరాబాద్



టీఎస్‌ఆర్టీసీ రోడ్డు రవాణా సంస్థ మంగళవారం దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రచార రథాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రయాణీకులకు అందిస్తున్న వివిధ రకాల పథకాలు గురించి దిల్‌సుఖ్ నగర్ డిపో డిఎం హరినాయక్, సీఐ వేదవతి తెలియజేశారు. విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం, ట్రావెల్ యాజ్ యులైక్ డే పాస్‌ల రాయితీలు, సంక్రాంతి పండుగకు ప్రయాణీకుల సౌకర్యార్థం కల్పించిన ప్రత్యేక బస్సులు, పెళ్లిళ్ల, పండుగలకు వారి ఇండ్ల వద్దకే బస్సు సౌకర్యం కల్పించడం, టీఎస్‌ఆర్టీసీలో వైద్యసేవలు, చికిత్స మరియు ఔషధ విక్రయాలు, లాజిస్టిక్ సర్వీసెస్, ప్రయాణీకులకు చేరువయ్యేందుకు తీసుకుంటున్న చర్యలు గురించి కళా బృందాలతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) కె.ఎస్.నారాయణ, ఆర్టీసీ కళా బృందాలు, ప్రయాణీకులు పాల్గొన్నాయి.

మంచినీటి, డ్రయినేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీలో మంచినీటి భూగర్భ డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం మంచినీటి, డ్రైనేజీ సమస్యలపై జలమండలి డైరెక్టర్ (పర్సనల్) స్వామి, జలమండలి జీ.ఎం. శ్రీధర్ రెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా కాలనీలో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. పార్టీలకతీతంగా ఆయా ప్రాంతాల ప్రజల సహకారంతో సమస్యలేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. సదరు సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని జలమండలి అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదగాని మల్లేష్‌గౌడ్, రేగురి ప్రవీణ్ గుప్తా. వెంకటేశ్వర్లు, దామోదర్‌రావు, అప్పల శ్రీను, అరుణ్, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, వెంకటేష్, లక్ష్మణరావు, అరవింద్, నరసింహచారి, మాణిక్చంద్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, శివస్వాములు మరియు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలి

టీఎస్‌యుఈఈయు డిమాండ్

నవతెలంగాణ-బాలానగర్



సీఐటీయూ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం తెలంగాణా స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులకు వెంటనే వేతన సవరణ ప్రకటన చేయాలని కోరుతూ బోయినపల్లి కంటోన్మెంట్ మరియు ప్యారడైజ్ డివిజన్లకు చెందిన కార్మికులు డైమండ్ పాయింట్ వద్ద ఉన్న సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు 2022 ఏప్రిల్ నెలలోనే వేతన సవరణ జరగవలసి ఉన్నప్పటికీ నేటికీ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం విద్యుత్ ఉద్యోగులకు వెంటనే స్పందించి వేతన సవరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, మోహన్, సంగమేశ్వర్, ప్రభాకర్, బిక్షపతి, భీమేష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

రెండో విడుత కంటి వెలుగును విజయవంతం చేయండి

కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ డివిజన్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం ఫతే నగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ పార్క్ లో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఫతేనగర్ డివిజన్‌లో మరోసారి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

డివిజన్ బీఆర్ఎస్ పార్టీశ్రేణులు, సీనియర్ నాయకులు, మహిళామణులు, కార్యకర్తలు, అభిమానులు, కమిటీ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో కంటి పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి ఎ.ఇ.పవన్ కుమార్‌కు కార్పొరేటర్ సూచించారు.

వీరాంజనేయ కమిటీ హాల్లో కంటి వెలుగు

కూకట్‌పల్లి డీసీ రవీందర్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ పాపిరెడ్డి నగర్‌లోని వీరాంజనేయ శివాలయం కమిటీ హాల్లో గురువారం నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్ అన్నారు. మంగళవారం బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డితో కలిసి కమిటీ హాల్లో ఏర్పాట్లను డీసీ రవీందర్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి సమస్యలున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తీర్థసి తదితరులు పాల్గొన్నారు.

సొంతగడ్డపై భారత్ గర్జించే పులి. ఇది టెస్టు క్రికెట్‌కు మాత్రమే పరిమితం కాదు. వన్డే ఫార్మాట్‌లోనూ టీమ్ ఇండియా అదే దూకుడు చూపిస్తుంది. 2010 ఆరంభం నుంచి భారత్ స్వదేశంలో 25 ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడగా, ఏకంగా 22 సిరీస్‌లు సొంతం చేసుకుంది. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో ఈ రికార్డుకు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. మిషన్ వరల్డ్‌కప్ దిశగా సాగుతున్న టీమ్ ఇండియా కొత్త ఏడాదిని 3-0 క్లీన్‌స్వీప్‌తో మొదలెట్టింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద విజయంతో ఊపుమీదున్న రోహిత్‌సేన.. నేడు న్యూజిలాండ్ సవాల్‌కు సిద్ధం కానుంది. హైదరాబాద్ వేదికగా భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే నేడు.



ఇక కివీస్ సవాల్

- సొంతగడ్డపై భారత్‌కు మరో పరీక్ష
- హైదరాబాద్‌లో తొలి వన్డే నేడు

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-హైదరాబాద్

ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో భారత్ మరో పరీక్ష ఎదుర్కొనుంది. శ్రీలంకను చిత్తుగా ఓడించి సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్‌కు హైదరాబాద్ కాస్త కఠిన సవాల్ ఎదురు కానుంది. స్వదేశంలో ఎదురులేని రికార్డులున్న భారత్‌పై 2016, 2017 వన్డే సిరీస్‌లను నిర్ణయాత్మక మ్యాచ్ వరకూ తీసుకెళ్లిన న్యూజిలాండ్.. ఇటీవల పాకిస్థాన్‌పై 2-1 వన్డే సిరీస్ విజయంతో భారత్‌లో అడుగుపెట్టింది. ఇటు భారత్, అటు న్యూజిలాండ్ తాజా విజయాల జోరు మీదున్నాయి. ఐసీసీ వరల్డ్ నం.1 వన్డే జట్టు న్యూజిలాండ్‌ను ఎదుర్కొనేందుకు ఐసీసీ వరల్డ్ నం.2 వన్డే జట్టు భారత్ రంగం సిద్ధం చేసుకుంది. సొంతగడ్డపై భారత్ విసిరే పంజాను న్యూజిలాండ్ తట్టుకోగలదా? చూడాలి.

మెరిసేందుకు ఓ అవకాశం! :

భారత్ ఇటీవల రెండు భారీ విజయాలు సాధించింది. శ్రీలంకపై తొలుత బ్యాటింగ్ చేసిన రెండు మ్యాచుల్లోనూ వరుసగా 373, 390 పరుగుల భారీ స్కోర్లు నమోదు చేసింది. ఈ రెండు సందర్భాల్లోనూ సూపర్‌స్టార్ విరాట్ కోహ్లి శతక మోత మోగించాడు. వ్యక్తిగత కారణాల రీత్యా కెఎల్ రాహుల్, అక్షర్ పటేల్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరంగా ఉన్నారు. దీంతో ఈ ఇద్దరి స్థానంలో తుది జట్టులోకి రానున్న క్రికెటర్లు అవకాశం సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నారు. 2023 వరల్డ్‌కప్‌కు రోహిత్ శర్మకు తోడుగా శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేస్తాడని జట్టు మేనేజ్‌మెంట్ ఓ స్పష్టతతో ఉంది. దీంతో ఆడిన చివరి వన్డేల్లో ద్వి శతకం సాధించిన ఇషాన్ కిషన్ బెంచ్‌పై కూర్చున్నాడు. కెఎల్ రాహుల్ స్థానంలో కిషన్ నేడు తుది జట్టులోకి రానున్నాడు. వికెట్ కీపింగ్‌తో పాటు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ అవకాశం దక్కించుకోనున్నాడు. వన్డే తుది జట్టులో చోటు కోసం మెగా ట్రయల్‌తో పాటు ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ప్రథమ ప్రాధాన్య వికెట్ కీపర్‌గా నిలిచేందుకు కిషన్ ఆట సాగనుంది. అక్షర్ పటేల్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తుది జట్టులోకి రానున్నాడు. బెంచ్‌కు పరిమితమైన వాషింగ్టన్ సుందర్ కివీస్‌పై సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నాడు. ఇక శ్రేయస్ అయ్యర్‌కు గాయం కావటంతో అనూహ్యంగా వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో టీ20 మొనగాడు సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులోకి రావటం లాంఛనమే. 50 ఓవర్ల ఫార్మాట్‌లో తనదైన శైలి చూపించేందుకు సూర్యకుమార్ సిద్ధంగానే ఉన్నాడు. టాప్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ ఫామ్‌లోకి రాగా.. కెప్టెన్ రోహిత్ శర్మ తనదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. కివీస్‌పై వన్డేల్లో నాయకుడు ఫామ్‌లోకి వస్తే భారత్‌కు ఇక పరుగుల పండగే. బౌలింగ్ విభాగంలో భారత్ ముగ్గురు పేసర్లకు తోడు హార్దిక్ పాండ్యను బరిలోకి దింపనుంది. స్పిన్ పిచ్‌పై వాషింగ్టన్ సుందర్‌కు తోడు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లలో ఒకరు లేదా ఇద్దరూ బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమిలతో కలిసి యువ స్పీడ్‌గన్ ఉమ్రాన్ మాలిక్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. లోకల్ హీరో మహ్మద్ సిరాజ్‌పై తొలి వన్డేలో ప్రత్యేక ఫోకస్ ఉండనుంది.

కివీస్ నిలిచేనా?! : వైట్‌బాల్ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ ఎప్పుడూ బలమైన జట్టే. కానీ కెప్టెన్ కేన్ విలియమ్సన్, స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్, టిమ్ సౌథీలు లేకుండానే ఆ జట్టు భారత్‌లో అడుగుపెట్టింది. గాయంతో ఇశ్ సోధి తొలి వన్డేకు దూరమయ్యాడు. గ్లెన్ ఫిలిప్స్ తీవ్ర జ్వరం నుంచి కోలుకోవటం పర్యాటక జట్టు శిబిరంలో కాస్త ఊరట. బ్యాటింగ్ విభాగంలో కేన్ విలియమ్సన్, బౌలింగ్ విభాగంలో బౌల్ట్, సౌథీ స్థానాలు భర్తీ చేయటమే కివీస్‌కు అసలు సమస్య. భారత్‌ను సొంతగడ్డపై ఇరకాటంలో పడేయటం కివీస్‌కు బాగా తెలుసు. ఉపఖండ పరిస్థితుల్లోనూ భారత్‌పై విజయం సాధించవచ్చని ఇటీవల బంగ్లాదేశ్ నిరూపించింది. ఎటాకింగ్ స్పిన్ దళంతో భారత్‌పై పైచేయి సాధించవచ్చని న్యూజిలాండ్‌కు తెలుసు. కానీ హైదరాబాద్ వన్డేలో ఆ జట్టు ముగ్గురు స్పిన్నర్లను బరిలోకి దింపలేని స్థితి. ఇశ్ సోధి మోకాలి గాయానికి గురవటంతో ఇద్దరు స్పిన్నర్లతోనే ఆడనుంది.

ఇక కెప్టెన్ టామ్ లేథమ్ న్యూజిలాండ్‌కు అతిపెద్ద బలం. భారత్‌పై టామ్ లేథమ్‌కు మంచి రికార్డుంది. భారత్‌పై 17 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 65.07 సగటుతో, 98.93 స్ట్రయికరేట్‌తో లేథమ్ పరుగులు పిండుకున్నాడు. భారత్‌పై చివరగా ఆడిన వన్డేలోనూ 104 బంతుల్లో అజేయంగా 145 పరుగులు సాధించాడు. ఆ ఫామ్‌ను కొనసాగించాలని లేథమ్ భావిస్తున్నాడు. విలియమ్సన్ లేని వేళ లేథమ్ బ్యాటింగ్ విభాగంలో మరింత బాధ్యత తీసుకోవాల్సి ఉంది. ఇతర బ్యాటర్లకు భారత్‌లో ఆడిన అనుభవం లేదు. ఇది ఆ జట్టుకు ప్రతికూలం. కానీ ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, మార్క్ చాప్‌మన్, డార్లీ మిచెల్ ప్రతిభావంతులు. గ్లెన్ ఫిలిప్స్ ప్రమాదకర ఆటగాడు. పాకిస్థాన్‌పై ఆడిన అనుభవంతో భారత్‌లోనూ మెరిసేందుకు ఎదురుచూస్తున్నారు. బౌలింగ్ విభాగంలో లాకీ ఫెర్గుసన్ కివీస్‌ను నడిపించనున్నాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట భారత్‌తో సిరీస్‌లో ఫలితంతో సంబంధం లేకుండా విలువైన అనుభవం గడించటంపైనే న్యూజిలాండ్ ఎక్కువగా దృష్టి సారించినట్టు కనిపిస్తోంది!.

పిచ్, వాతావరణం : రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు ఆరు వన్డేలు జరిగాయి. గణాంకాల ప్రకారం ఆ ఆరు వన్డేల్లోనూ స్పిన్నర్లు చక్రం తిప్పారు. చివరగా 2019లో ఆస్ట్రేలియాతో వన్డేలోనూ భారత స్పిన్నర్లు కుల్దీప్, జడేజా, కేదార్‌లు మెరవటంతో కంగారూలు స్వల్ప స్కోరుకే పరిమితం అయ్యారు. ఇక్కడ స్పిన్నర్ల సగటు 38.70, ఎకానమీ 4.96. పేసర్ల సగటు 40.84 కాగా ఎకానమీ 5.74గా ఉంది. నేడు భారత్, న్యూజిలాండ్ వన్డేలోనూ స్పిన్ కీలక పాత్ర పోషించనుంది. తొలి వన్డేకు వాతావరణం అనుకూలంగా ఉంది. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 31 డిగ్రీల సెల్సియస్ ఉండనుంగా.. రెండో ఇన్నింగ్స్ సమయానికి ఆహ్లాదకరంగా ఉండనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గుచూపవచ్చు.



తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్/ యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్.

న్యూజిలాండ్ : ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే, మార్క్ చాప్‌మాన్/హెన్రీ నికోల్స్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (కెప్టెన్, వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్, హెన్రీ సిప్లే, జాకబ్ డఫ్ఫీ, లాకీ ఫెర్గుసన్.

వన్డేల్లో వేగంగా వెయ్యి పరుగులు సాధించిన భారత బ్యాటర్లుగా కోహ్లి, ధావన్ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. 1000 పరుగులకు ఆ ఇద్దరు 24 ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆ రికార్డును తిరగరాసేందుకు శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఉంది. 18 ఇన్నింగ్స్‌ల్లో గిల్ 894 పరుగులు చేశాడు. మరో 106 పరుగులు సాధిస్తే గిల్ ఈ ఘనత దక్కించుకోనున్నాడు.

2022 ఆరంభం నుంచి ఐసీసీ శాశ్వత సభ్య దేశాల బౌలర్లలో అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్‌గా హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కొనసాగుతున్నాడు. ఈ సమయంలో సిరాజ్ 19.87 సగటుతో 33 వికెట్లు పడగొట్టాడు. నేడు సొంతగడ్డపై సిరాజ్ మరో మెరుపు ప్రదర్శనపై కన్నేశాడు.

అయ్యర్ అవుట్



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరమయ్యాడు. తిరువనంతపురంలో శ్రీలంకతో మూడో వన్డేలో శ్రేయస్ అయ్యర్ వెన్నుపూస గాయానికి గురయ్యాడు. నొప్పి ఉందంటూ శ్రేయస్ జట్టు ఫిజియోకు ఫిర్యాదు చేయగా.. తదుపరి పరీక్షలు, చికిత్స, రిహాబిలిటేషన్ నిమిత్తం శ్రేయస్ అయ్యర్‌ను బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కు పంపించారు. శ్రేయస్ అయ్యర్ స్థానంలో ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో రాణించిన రజత్ పటీదార్‌ను బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది.

సింధు పరాజయం

- ఇండియా ఓపెన్ సిరీస్



న్యూఢిల్లీ : భారత స్టార్ షట్లర్ పి.వి సింధు ఇండియా ఓపెన్ నుంచి నిష్క్రమించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో 14-21, 20-22తో థాయ్‌లాండ్ షట్లర్ సువనిద చేతిలో పరాజయం పాలైంది. వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ 21-17, 12-21, 21-19తో డెన్మార్క్ అమ్మాయి బ్లిచ్‌ఫెడ్‌పై గెలుపొం దింది. మెన్స్ సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్ 21-14, 21-15తో వరుస గేముల్లో సహచర షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్‌పై గెలు పొందాడు. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ 21-13, 21-15తో స్కాట్లాండ్ జోడీపై వరుస గేముల్లో విజయం సాధించారు. మహిళల డబుల్స్‌లో శృతి మిశ్రా, సిక్కి రెడ్డి జంట 17-21, 19-21తో తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది.

జకోవిచ్ శుభారంభం



- ఆస్ట్రేలియన్ ఓపెన్ 2023

మెల్‌బోర్న్ : తొమ్మిదిసార్లు చాంపియన్ నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో శుభారంభం చేశాడు. గత ఏడాది హైడ్రామా అనంతరం ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలిసారి ఆడుతున్న జకోవిచ్ మెన్స్ సింగిల్స్‌లో తొలి రౌండ్లో స్పెయిన్ ఆటగాడిపై వరుస సెట్లలో అలవోక విజయం నమోదు చేశాడు. 6-3, 6-4, 6-0తో రాబర్లో కార్బెల్లాస్ బేనా (స్పెయిన్)ను చిత్తుగా ఓడించాడు. తొలి రెండు సెట్లలో ప్రత్యర్థికి గేములు కోల్పోయినా.. చివరి సెట్‌లో ఏకపక్ష విజయం నమోదు చేశాడు. బ్రిటన్ స్టార్ ఆండీ ముర్రే ఓటమి నుంచి గట్టెక్కాడు. ఇటలీ ఆటగాడు బెరాటినిపై తొలి రెండు సెట్లను 6-3, 6-3తో నెగ్గిన ముర్రే.. తర్వాతి రెండు సెట్లను 4-6, 6-7(7-9)తో చేజార్చు కున్నాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌ను 7-6(10-6)తో టైబ్రేకర్‌లో గెలుపొందిన ముర్రే తర్వాతి రౌండ్‌కు చేరుకున్నాడు. మెల్‌బోర్న్‌లో వేడి గాలుల కారణంగా మంగళవారం జరగాల్సిన చాలా మ్యాచులు మధ్యలో నిలిచిపోగా, మరికొన్ని మ్యాచులను రీ షెడ్యూల్ చేశారు.

హైదరాబాద్ తడబాటు

- మహారాష్ట్రతో రంజీ మ్యాచ్



పుణె : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ చెత్త ప్రదర్శన కొనసాగుతోంది. మహారాష్ట్రతో రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ వెనుకంజలో కొనసాగుతోంది. తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. నౌషద్ షేక్ (145 నాటౌట్) అజేయ శతకంతో మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి 353/5 పరుగుల వద్ద నిలిచింది. ఆశయ్ పాల్కర్ (61 నాటౌట్) అజేయంగా ఆడుతు న్నాడు. హైదరాబాద్ బౌలర్లలో కార్తికేయ మూడు, రవితేజ రెండు వికెట్లు పడగొట్టారు.

భారీ కోల్‌కతా సెట్‌లో భోళాశంకర్



చిరంజీవి

చిరంజీవి కథానాయకుడిగా, మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోలా శంకర్' షూటింగ్ మంగళవారం హైదరాబాద్‌లో పునఃప్రారంభమైంది. రామబ్రహ్మం సుంకర భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్‌ను భారీ కోల్‌కతా సెట్‌లో మేకర్స్ ఆరంభించారు.

'వాల్తేరు వీరయ్య'తో చిరంజీవి భారీ బ్లాక్ బస్టర్ సాధించడంతో 'భోళా శంకర్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవిని స్టైలిష్, మాస్ క్యారెక్టర్‌లో దర్శకుడు మెహర్ రమేష్ ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తుండగా, తమన్నా కథానాయికగా కనిపించనుంది.

రఘుబాబు, రావు రమేష్, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, ప్రగతి, శ్రీ ముఖి, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మెహర్ రమేష్, నిర్మాత: రామబ్రహ్మం సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి, సంగీతం: మహతి స్వర సాగర్, డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ, కొరియోగ్రఫీ: శేఖర్ మాస్టర్, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, శ్రీమణి, సిరాశ్రీ.

ఆడ ఉంది నీవే.. ఈడ ఉంది నీవే



ధనుష్

నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కోలీవుడ్ అగ్ర నటుడు ధనుష్‌తో జతకడుతూ 'సార్' చిత్రాన్ని శ్రీమతి సాయి సౌజన్య (ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ ఈ చిత్రానికి సమర్పకునిగా వ్యవహరిస్తోంది. ఇందులో ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీ కడుతున్నారు.

వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషా చిత్రం 'సార్'(తెలుగు) 'వాతి' (తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన 'బంజారా' అనే పాటను మేకర్స్ మంగళవారం విడుదల చేశారు. 'ఆడ ఉంది నీవే ఈడ ఉంది నీవే, నీది కానీ చోటే లేనేలేదు బంజారా..' అంటూ సుద్దాల అశోక్‌తేజ అందించిన అద్భుతమైన సాహిత్యానికి అంతే అద్భుతమైన జీవి ప్రకాష్ సంగీతం, అనురాగ్ కులకర్ణి స్వరం తోడై పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. అలాగే సంగీతానికి తగ్గట్లుగా నృత్య దర్శకుడు విజయ్ బిన్ని అందించిన స్టెప్పులు అందర్నీ అలరిస్తున్నాయి.

'జీవితం వెనుక ఉన్న వేదాంతాన్ని, జనన మరణాల మధ్య ఉన్న బతుకు బాట, దాని పరమార్థాన్ని చిత్ర కథానుసారం చెప్పే ప్రయత్నం చేశాం. భగవంతుడు మనకు ఏమీ చేయట్లేదని అనుకోవద్దు. నీకోసం ఒక స్థానం పెట్టాడు. అక్కడికి చేరుకోవటం నీ బాధ్యత అని చెప్పే పాట ఇది. బతుకు ప్రయాణం గురించి పాట కావాలని, చిత్ర కథ, సందర్భం దర్శకుడు చెప్పిన తీరు నచ్చింది. ఆది శంకర తత్వాన్ని, భగవద్గీత సారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గీతానికి సాహిత్యం అందించటం జరిగింది' అని గీత రచయిత సుద్దాల అశోక్ తేజ తెలిపారు.

విద్యావ్యవస్థ తీరుపై కథానాయకుడు చేసే పోరాటం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో

నవచిత్రం

అందరూ మహానుభావులు కాలేరు



కె.వి.రమణ , బాలకృష్ణ, వకులా భరణం కృష్ణమోహన్‌రావు

'భూమ్మీద ఎందరో పుడతారు, గిడతారు కానీ అందరూ మహానుభావులు కాలేరు. తమ స్వశక్తితో అత్యున్నస్థితికి వెళ్లాలంటే అకుంఠిత దీక్ష కావాలి నిరంతర ప్రయత్నం జరగాలి. అలాంటి వారిలో శిఖర సమానులు ఎల్వీ ప్రసాద్ గారు' అని హీరో బాలకృష్ణ అన్నారు.

మంగళవారం ప్రసాద్ లాబ్స్‌లో ఆకృతి ఆధ్వర్యంలో ఎల్‌వి ప్రసాద్116వ జయంతి, ఆకృతి- ఎల్‌వి ప్రసాద్ పురస్కార ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా పురస్కారం స్వీకరించిన బాలకృష్ణ భావోద్వేగంతో ప్రసంగించారు. 'నాన్న గారితో ప్రసాద్ గారి అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది. ఆయనలోని ప్రతిభను మొదట గుర్తించింది ఎల్‌వి ప్రసాద్ గారు. అందుకే 'మనదేశం'లో వేషం ఇచ్చి 'పల్లెటూరి పిల్ల'లో హీరోని చేశారు. అంతే ఇక నాన్న వెనుదిరిగి చూసుకోలేదు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా. కె. వి. రమణ పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బి. సి. కమిషన్ చైర్మన్ డా. వకులా భరణం కృష్ణ మోహన్ రావు ప్రసంగిస్తూ మూడు భాషల తెలుగు టాకీలో నటించిన ప్రసాద్ గారు చిరస్మరణీయులు అన్నారు. సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు సభకు అధ్యక్షత వహించగా, ఆకృతి సుధాకర్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.

మల్లిక.. ఓ మల్లిక



సమంత

సమంత ప్రధాన పాత్రధారిగా గుణశేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'శాకుంతలం'. దిల్‌రాజు సమర్పణలో నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అభిజ్ఞాన శాకుంతలం' ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి నేడు (బుధవారం) 'మల్లిక..ఓ మల్లిక..' అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 17న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

హాలీవుడ్ రేంజ్‌లో ఏ మాస్టర్ పీస్




'ఏ మాస్టర్ పీస్' హీరో ఫస్ట్‌లుక్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న సుకు పూర్వాజ్ తాజాగా తన మూడో సినిమా 'ఏ మాస్టర్ పీస్'కు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. సూపర్ హీరో బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు.

మంగళవారం ఈ సినిమా హీరో సూపర్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసారి దర్శకుడు ఈ సినిమా ను హాలీవుడ్ రేంజ్‌లో సరికొత్త కంటెంట్, ప్రెజంటేషన్‌తో రూపొందించనున్నట్టు పోస్టర్ చూస్తే తెలుస్తోంది.

తమ సూపర్ హీరో ఎలా ఉండబోతున్నాడో, తను ఈ సినిమాని ఎలా చూపించబోతున్నాడో ఒక్క పోస్టర్‌తో చెప్పాడు దర్శకుడు. పిల్లలకు ఎంతో ఇష్టమైన సూపర్ హీరోను మన తెలుగు ప్రేక్షకులకు కూడ పరిచయం చేస్తూ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రీకరించబోతున్నాం అంటూ దర్శకుడు తెలిపారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఈ నెల26 నుండి ఫిబ్రవరి 10 వరకు అరకులో మొదటి షెడ్యూల్, ఫిబ్రవరి 18 నుండి మార్చి 30 వరకు రెండవ షెడ్యూల్, చివరగా కులుమనాలి లో ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 10వ తేదీతో షూటింగ్ పూర్తి చేయనున్నట్లు నిర్మాత చెప్పారు. అరవింద్ కృష్ణ, బిగ్ బాస్ ఫేమ్ ఆషురెడ్డి, స్నేహా గుప్త తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



అగ్ని ఒక చిహ్నం.. ప్రయోజనకారి ఈ నేపథ్యంలోనే 'అవతార్ 3' ఉంటుంది.
దీంతోపాటు మరో రెండు సంస్కృతులు కూడా మీకు పరిచయం అవుతాయి.
ఒమక్టయా, మెట్కైనా తెగలను మీరు కలుస్తారు. పాండోరాలోనే ఇదొక విభిన్నమైన ప్రదేశం.
2024 డిసెంబర్‌లో ఈ సినిమా మీ ముందుకు వస్తుంది.
- దర్శకుడు జేమ్స్ కామెరూన్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.